




www.voodayam.com

Estd :1999

# వుదయం








బుధవారం, నవంబర్ 26 , 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 276 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal


# అయోధ్యలో అద్భుత ఘట్టం


## గర్భగుడిపై కాషాయ వర్ణంలోని ధర్మ ధ్వజాన్ని ఎగురవేసిన ప్రధాని మోడీ

- వైభవంగా అయోధ్య ధ్వజారోహణం
- ఈ అపూర్వ ఘట్టాన్ని కనులారా వీంచిన 7వేల మంది
- గర్భగుడిలో బాలరాముడికి హారతి
- పాల్గొన్న ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్, యూపీ గవర్నర్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్



**వుదయం, అయోధ్య**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. బాలరాముడు కొలువైన ఈ ఆలయంలో మంగళవారం అంగరంగ వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. గర్భగుడిపై కాషాయ వర్ణంలోని ధర్మ ధ్వజాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్, యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రధాని మోడీ గర్భగుడిలో బాలరాముడికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం పూర్తయ్యిందనే దానికి సంకేతంగా ఈ ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అపూర్వ ఘట్టాన్ని దాదాపు 7వేల మంది ప్రత్యక్షంగా తిలకించారు. గతేడాది జనవరి 22న ఈ ఆలయంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ చేసిన సంగతి తెలిసిందే. ఆలయ



శిఖరంపై 42అడుగుల ఎత్తులో మోదీ ఈ ధ్వజాన్ని ఎగురవేశారు. ఈ జెండా కాషాయవర్ణంలో 22 అడుగుల పొడవు, 11 అడుగుల వెడల్పులో లంబకోణ త్రిభుజాకృతిలో ఉంది. దీనిపై రాముడి తేజస్సును, శౌర్యాన్ని సూచించేలా సూర్యుడు, కోవిదార చెట్టు, ఓం చిహ్నాలను బంగారు దారంతో చేతితో ఎంబ్రాయిడరీ చేశారు.

ఐక్యత, సాంస్కృతిక పరంపర, రామరాజ్య ఆదర్శాలను ఈ జెండా ప్రతిబింబిస్తుంది. వాల్మీకి రామాయణం ప్రకారం.. కశ్యప మహాముని మందార, పారిజాత మొక్కలను కలపడంతో ఈ కోవిదార చెట్టు ఆవిర్భవించినట్లు చెబుతారు. ప్రాచీన కాలం నుంచే మొక్కలు అంటుకట్టే విధానం ఉందనే దాన్ని ఇది సూచిస్తుంది. ధ్వజారోహణ జరిగిన నేటి తేదీకి ప్రత్యేకత ఉంది. నేడు వివాహ పంచమి. ఇదేరోజున సీతారాముల కల్యాణం జరిగింది. ఇక, అభిజిత్ లగ్నంలో శ్రీరాముడు జన్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ విశిష్టమైన రోజున అదే అభిజిత్ లగ్న ముహూర్తంలో ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు.

# ఏపీలో కొత్తగా మూడు జిల్లాలు

- ఏర్పాటుకు సీఎం చంద్రబాబునాయుడు ఆమోదం
- మరోవైపు కొత్తగా 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు అంగీకారం
- ఏపీ లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్
- భారీ పెట్టుబడులు వచ్చేలా చేయాలని మంత్రులు, అధికారులకు దిశానిర్దేశం




**వుదయం, అమరావతి :**

ఏపీలో కొత్తగా మూడు జిల్లాలను ఏర్పాటు చేసేందుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. నూతనంగా మార్కాపురం, మదనపల్లె, రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై వరుసగా రెండో రోజు సమీక్షించిన సీఎం.. కొన్ని మార్పుచేర్పులకు ఆమోదం తెలిపారు. మరోవైపు కొత్తగా 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సీఎం అంగీకారం తెలిపారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి రెవెన్యూ డివిజన్, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లె జిల్లాలో పీలేరు రెవెన్యూ డివిజన్, నంద్యాల జిల్లాలో బనగానపల్లె రెవెన్యూ డివిజన్, సత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అంతేకాకుండా కర్నూలు జిల్లాలోని ఆదోని మండలాన్ని విభజించి పెద్దహరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేసేందుకు సీఎం అంగీకరించారు. మూడు కొత్త జిల్లాల ఏర్పాటులో ఏపీలో జిల్లాల సంఖ్య 29కి చేరనుంది. మరోవైపు.. ఏపీ లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఏపీ లింక్ ద్వారా లాజిస్టిక్స్‌లో భారీ పెట్టుబడులు వచ్చేలా చేయాలని మంత్రులు, అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**జిల్లాల పునర్విభజనపై మంత్రులతో సీఎం చంద్రబాబు సమీక్ష..**

జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పుచేర్పులపై మంత్రులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమీక్షకు మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు తదితరులు హాజరయ్యారు. జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు ఇటీవల మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. అధ్యయనం చేసిన మంత్రుల కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. దానిపై సీఎం చంద్రబాబు రెండు రోజులుగా కసరత్తు చేస్తున్నారు. ఇదే అంశంపై సోమవారం కూడా చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలోనే మార్కాపురం, మదనపల్లె కేంద్రాలుగా రెండు కొత్త జిల్లాలతోపాటు పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంతో రంపచోడవరం కేంద్రంగా మరో జిల్లా ఏర్పాటు అంశం తెర మీదకు వచ్చింది. రంపచోడవరం, చింతూరు డివిజన్లు కలిపితే తూర్పుగోదావరి జిల్లా మరింత పెద్దదిగా తయారవుతుందని భావిస్తున్న నేపథ్యంలో ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. జిల్లాల సరిహద్దుల మార్పు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు కొన్ని సూచనలు చేశారు. మార్కాపురం (ప్రస్తుతం ప్రకాశం జిల్లా), మదనపల్లె (ప్రస్తుతం అన్నమయ్య జిల్లా), రంపచోడవరం కేంద్రాలుగా కొత్త జిల్లాల ఏర్పాటుకు సీఎం పచ్చజెండా ఊపారు. అవసరం మేరకు, పరిమిత స్థాయిలోనే మార్పులు, చేర్పులు ఉండాలన్నారు. తాజా సమీక్షలో దీనిపై ఓ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# భారత సరిహద్దులో చైనా డ్రోన్ పరీక్షా కేంద్రం


తూర్పు లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ వెంబడి శాంతిభద్రతలు కాపాడుకోవడమే లక్ష్యంగా భారత్‌- చైనా మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇరుదేశాల సరిహద్దుల్లో ప్రశాంతత నెలకొన్నప్పటికీ.. చైనా టిబెట్‌లోని భారత సరిహద్దు సమీపంలో తన సైనిక మౌలికసదుపాయాలను విస్తరిస్తోంది) ఉంది. వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి తమ స్థానాన్ని బలోపేతం చేయడానికి పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సైనిక వసతుల నిర్మాణ సౌకర్యాలు, లాజిస్టిక్స్ హబ్‌లను నిర్మిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా చైనా టిబెట్‌లో మానవ రహిత విమానాల, డ్రోన్లపరీక్షా కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు అమెరికా వైమానికదళంలో భాగమైన చైనా ఏరోస్పేస్ స్టడీస్ ఇన్‌స్టిట్యూట్ తన నివేదికలో వెల్లడించింది.



# మూడు రోజుల పాటు ‘ఉద్భవ్-2025’

**వుదయం, అమరావతి:**

‘ఉద్భవ్-2025’ పేరుతో డిసెంబర్‌లో ఏపీలో జాతీయ స్థాయి ఉత్సవాలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్, లోగోను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో తొలిసారి జాతీయ స్థాయి ఉద్భవ్-2025 పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. "డిసెంబర్ 3, 4, 5 తేదీల్లో పోటీలు వైభవంగా నిర్వహిస్తున్నాం. 22 రాష్ట్రాల నుంచి 1800 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొంటున్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నాం. కేఎల్ యూనివర్సిటీలో 12 వేదికలు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తాం" అని సంధ్యారాణి తెలిపారు.



# విచారణకు రావాలి

- పరకామణి చోరీ కేసులో భూమనకు నోటీసులు
- టీటీడీ విజిలెన్స్ విభాగం విచారణ



**వుదయం, తిరుపతి**

తిరుమల పరకామణి చోరీ కేసులో వైకాపా నేత, తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డికి సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. తిరుమల శ్రీవారి పరకామణిలో 920 అమెరికన్ డాలర్లను చోరీ చేస్తూ పట్టుబడిన పకరామణి ఉద్యోగి రవిపై 2023 ఏప్రిల్ 7న కేసు నమోదైంది. అప్పట్లో తితిదే ఏవీఎస్‌వోగా పనిచేసిన సతీశ్ కుమార్ ఫిర్యాదు మేరకు తిరుమల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇవాళ సాయంత్రం 4గంటలకు తిరుపతి పద్మావతి అతిథిగృహంలోని కార్యాలయంలో.. భూమన విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్నారు. సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ స్వయంగా ఈ కేసు విచారణ చేపట్టారు. హైకోర్టు ఆదేశాల మేరకు పరకామణిలో కేసు దర్యాప్తు చేపట్టిన సీఐడీ బృందం డిసెంబరు 2వ తేదీలోగా నివేదిక ఇచ్చేందుకు విచారణ చేపట్టింది. అదే సమయంలో విచారణ నిమిత్తం వస్తున్న ఏవీఎస్‌వో సతీష్‌కుమార్ మృతి చెందారు. దీంతో దర్యాప్తులో కొంత జాప్యం చోటుచేసుకుంది. సోమవారం తిరుపతి పద్మావతి అతిథిగృహంలో అప్పటి తితిదే వీజీవో గిరిధర్‌ను విచారించారు. పరకామణి అధికారులు మొదట మీకు సమాచారమిచ్చారా అని ఆరా తీశారు. చోరీపై తితిదే విజిలెన్స్ విభాగం ఎలాంటి విచారణ చేపట్టింది, సంబంధిత దస్త్రాలు, ఇతర వివరాలు ఎవరికి సమర్పించారని అడిగినట్లు సమాచారం. తాము సేకరించిన విషయాలు అప్పటి సీవీఎస్‌వో నరసింహకిశోర్‌కు తెలియజేసినట్లు గిరిధర్ చెప్పినట్లు తెలిసింది. అలాగే కేసు రాజీలో సతీష్‌కుమార్‌కు ఏమైనా సలహాలు ఇచ్చారా? ఆయనపై ఎవరిదైనా ఒత్తిడి ఉన్నట్లు గుర్తించారా? అని ప్రశ్నించినట్లు సమాచారం. దానికి.. సరిగ్గా గుర్తించలేదని గిరిధర్ చెప్పినట్లు తెలిసింది. ఆ తర్వాత అప్పటి ఏవీఎస్‌వో పద్మనాభంను ప్రశ్నించారు. కేసు గురించి ఏమి తెలుసని ఆరా తీశారు.

# భారత్‌లో తాలిబన్ మంత్రి

## అఫ్గాన్ గగనతలంపై పాక్ దాడులు

- మళ్లీ భగ్గుమన్న పాక్-అఫ్గాన్ ఘర్షణలు
- అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్
- ముత్తాఖీ భారత పర్యటనలో ఉన్న సమయంలో కాబుల్‌లో భారీ పేలుళ్ల కలకలం



అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తాఖీ భారత పర్యటనలో ఉన్న సమయంలో కాబుల్‌లో భారీ పేలుళ్లు కలకలం సృష్టించాయి. తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ చీఫ్ నూర్‌వలీ మెహ్సూద్ స్థావరం లక్ష్యంగా పాక్ ఫైటర్ జెట్లు దాడి చేసినట్లు అప్పట్లో షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వ వర్గాలు సమర్థించుకున్నాయి. పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే.

**వుదయం, ఢిల్లీ**

వుదయ అఫ్గానిస్థాన్-పాకిస్థాన్ ఘర్షణలు మరోసారి భగ్గుమన్నాయి. సోమవారం అర్ధరాత్రి అఫ్గాన్‌పై పాక్ గగనతల దాడులకు పాల్పడింది. డ్రోన్లను ప్రయోగించడంతో ఖోస్ట్ ప్రావిన్స్‌లోని పలు నివాసాలు ధ్వంసమయ్యాయి. పది మంది ప్రాణాలు కోల్పోగా.. అందులో తొమ్మిది మంది చిన్నారులే ఉన్నారని తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది. ఇతర ప్రావిన్స్‌ల్లోనూ ఈ దాడుల ప్రభావం కనిపించిందని పేర్కొంది. అఫ్గాన్ వాణిజ్య మంత్రి అల్హాజ్ నూరుద్దీన్ అజీజ్ భారత్ పర్యటన వేళ పాక్ ఈ దాడులకు పాల్పడటం గమనార్హం. గతంలోనూ దాయాది ఇదేతరహా దుశ్చర్యలకు పాల్పడిన సంగతి తెలిసిందే. అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తాఖీ భారత పర్యటనలో ఉన్న సమయంలో కాబుల్‌లో భారీ పేలుళ్లు కలకలం సృష్టించాయి. తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ చీఫ్ నూర్‌వలీ మెహ్సూద్ స్థావరం లక్ష్యంగా పాక్ ఫైటర్ జెట్లు దాడి చేసినట్లు అప్పట్లో షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వ వర్గాలు సమర్థించుకున్నాయి. పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. పెషావర్‌లోని ఫ్రంటియర్ కోర్ ప్రధాన కార్యాలయంపై ఉగ్రవాదులు దాడులు చేయడంతో పారామిలిటరీ కార్యాలయం కాంపౌండ్ లోపల వరుస పేలుళ్లు సంభవించినట్లు పాక్ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో తాజా ఘటన చోటుచేసుకుంది. తెహ్రీక్-ఈ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులకు అఫ్గానిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోందని షరీఫ్ ప్రభుత్వం ఆరోపిస్తూ ఈ దాడులు చేస్తోంది. దాంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరాయి. ఖతార్, తుర్కియే మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణకు సంబంధించిన చర్చలు జరిగాయి.

# బంగాళాఖాతంలో రెండు అల్పపీడనాలు

## మలక్కా జలసంధి సమీపంలో ప్రస్తుతం తీవ్ర అల్పపీడనం

## భారత వాతావరణ విభాగం అంచనా

**వుదయం, విశాఖపట్నం**

బంగాళాఖాతంలో నెలకొంటున్న పరిస్థితులు వాతావరణ నిపుణులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఒక అల్పపీడనం కొనసాగుతుండగానే..మరోటి ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ రెండు అల్పపీడనాలూ మనుగడ కోసం పోటీ పడనున్నాయి. రాబోయే రోజుల్లో రెండూ కలిసిపోయే అవకాశముంది. మలక్కా జలసంధి సమీపంలో ప్రస్తుతం తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం నాటికి వాయుగుండంగా, గురువారం లోగా తుపానుగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. ఇది తుపానుగా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. తదుపరి కదలికలపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. గత గణాంకాల ప్రకారం.. నవంబరులో ఏర్పడే తుపాన్లు చాలావరకు పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ వైపు వెళుతుంటాయి. కొన్ని మాత్రం ఏపీ, తమిళనాడు తీరాలను తాకాయి. సాధారణంగా అల్పపీడనం ఏర్పడాక దాని గమనంపై దాదాపు స్పష్టత వస్తుంది. ఇప్పటివరకు దీనిపై సరైన స్పష్టత లేదని, తుపానుగా బలపడిన తర్వాతే దీని దిశ, గమనం, తీరాన్ని తాకే కేంద్రంపై అంచనాకు రాగలమని నిపుణులు తెలిపారు.

**29 తర్వాత భారీ వర్షాలు**

కొమొరిన్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో మంగళవారం నైరుతి బంగాళాఖాతంలో కొమొరిన్, శ్రీలంక పరిసరాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని ఐఎండీ తెలిపింది. తర్వాత ఇది మరింత బలపడుతుందని అంచనా వేస్తోంది. వీటి ప్రభావంతో మంగళ, బుధవారాల్లో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవొచ్చని ఐఎండీ తెలిపింది. 29న రాయలసీమ, దక్షిణకోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు, 30న బాపట్ల, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. సముద్రం అలజడిగా మారనున్న నేపథ్యంలో గురు, శుక్రవారాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించింది. ఇప్పటికే వెళ్లిన మత్స్యకారులు గురువారం లోగా ఒడ్డుకు చేరుకోవాలని విజ్ఞప్తి చేసింది. మలక్కా జలసంధి సమీపంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం.. వాయుగుండంగా బలపడుతుందని, ఈ నెల 30 నాటికి బలహీనపడుతుందని పలు వాతావరణ నమూనాలు అంచనా వేస్తున్నాయి. కొమొరిన్ ప్రాంతంలో ఏర్పడనున్న అల్పపీడనం తర్వాత బలపడుతుందని, డిసెంబరు 1 నాటికి తమిళనాడు, దక్షిణ కోస్తా మధ్యలో తీరం దాటుతుందని సూచిస్తున్నాయి.



# మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి

- 96,000 మందికి పైగా అవగాహన మరియు 25,000 శక్తి యాప్ రిజిస్ట్రేషన్లు
- మహిళా భద్రత కు ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ నెంబర్ల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్




వై.ఎస్.ఆర్ జిల్లాలో ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): మహిళల భద్రత మరియు రక్షణే ధ్యేయంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం జిల్లా లో మహిళలు, ప్రజలకు అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లతో కూడిన పోస్టర్లను జిల్లా ఎస్పీ స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 'శక్తి' బృందాలు, ఉమెన్ హెల్ప్ డెస్కులు మరియు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా 2025 సంవత్సరంలో మేము అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. శక్తి' బృందాల ద్వారా విస్తృత అవగాహన మహిళలు మరియు విద్యార్థినులకు చట్టాలు మరియు ఆత్మరక్షణపై అవగాహన కల్పించడానికి 'శక్తి' బృందాలు మార్చి 22, 2025 నుండి నవంబర్ 24, 2025 వరకు విస్తృతంగా పనిచేశాయి అన్నారు. అవగాహన కార్యక్రమాలుజిల్లా వ్యాప్తంగా మొత్తం 2,110 అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అంతేకాకుండా 96,852 మంది పాల్గొన్నారు. ఆత్మరక్షణ శిక్షణ విద్యార్థినులలో మనోధైర్యాన్ని నింపడానికి 157 సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాలను నిర్వహించారు. దీని ద్వారా 13,306 మంది విద్యార్థినులు లబ్ది పొందారు అని అన్నారు. కౌన్సెలింగ్ మరియు సమస్యల పరిష్కారం కుటుంబ సమస్యలను సామరస్యంగా పరిష్కరించడానికి కడప మహిళా పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఫిర్యాదుల పరిష్కారం 2025లో (నవంబర్ 25 వరకు) 686 జనరల్ పిటిషన్లు రాగా, కౌన్సెలింగ్ ద్వారా 518 కేసులను రాజీ కుదిర్చాము అని అన్నారు. కౌన్సెలింగ్ సెషన్లు ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 935 కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహించబడ్డాయి అని అన్నారు. ఉమెన్ హెల్ప్ డెస్క్ ఏప్రిల్ నుండి అక్టోబర్ 2025 మధ్యకాలంలో, జిల్లాలోని ఉమెన్ హెల్ప్ డెస్క్‌లకు 2,083 ఫిర్యాదులు వచ్చాయి అని అన్నారు. ప్రేమ వివాహ సంబంధిత సమస్యలు మేజర్ల నుండి ప్రేమ మరియు వివాహ సమస్యలకు సంబంధించి 124 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి అని అన్నారు. సాంకేతిక భద్రత – శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ ప్రతి మహిళ తమ ఫోన్‌లో 'శక్తి' ఎస్ ఓ ఎస్ యాప్‌ను కలిగి ఉండటం అత్యవసరం అని అన్నారు. రిజిస్ట్రేషన్లు ఇప్పటివరకు జిల్లాలో 25,494 మంది యాప్‌లో రిజిస్టర్ అయ్యారు అని అన్నారు. స్పందన 2025లో కంట్రోల్ రూమ్ ద్వారా 6,623 అలర్ట్స్/కాల్స్ (టెస్ట్ కాల్స్‌తో కలిపి)పర్యవేక్షించబడ్డాయి అని అన్నారు. అంతేకాకుండా166 అత్యవసర కాల్స్‌కు తక్షణ సహాయం అందించాము అని అన్నారు. మహిళలకు పోలీసుల భద్రతా సూచనలు శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ ప్రతి మహిళ మరియు విద్యార్థిని తప్పనిసరిగా శక్తి ఎస్ ఓ ఎస్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి అని అన్నారు. ఆపద సమయంలో ఇది మీ లొకేషన్‌ను నేరుగా పోలీసులకు పంపుతుంది అని అన్నారు. సైబర్ జాగ్రత్తలు సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత ఫోటోలు లేదా సమాచారాన్ని పంచుకోవద్దు అని అన్నారు. ఎవరైనా బ్లాక్‌మెయిల్ చేస్తే భయపడకుండా ఫిర్యాదు చేయండి. ప్రయాణ భద్రత రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించేటప్పుడు, మీ లైవ్ లొకేషన్‌ను కుటుంబ సభ్యులతో షేర్ చేయండి అని అన్నారు. నిర్భయంగా ఫిర్యాదు చేయండి ఈవ్ టీజింగ్, వేధింపులు లేదా గృహ హింస ఎదురైతే, వెంటనే దగ్గర్లోని ఉమెన్ హెల్ప్ డెస్క్ లేదా శక్తి బృందాన్ని సంప్రదించండి. అత్యవసర నంబర్లు డయల్ 100 / 112 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 మహిళా భద్రత మా బాధ్యత అని అన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని అని అన్నారు.

# మోపిదేవి దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

- షష్టి కల్యాణ మహోత్సవం ప్రారంభించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్- విజయలక్ష్మి దంపతులు



మోపిదేవి నవంబర్25 (వుదయం ప్రతినిధి):మోపిదేవి దేవస్థానం మరింత అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా భాసిల్లుతూ భక్తులచే విశేష పూజలు అందుకుంటున్న మోపిదేవి శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం షష్టి కళ్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ –విజయలక్ష్మి దంపతులు విచ్చేశారు. వారికి దేవస్థానం వేద పండితులు ఘన స్వాగతం పలికారు. బ్రహ్మశ్రీ కొమ్మూరి ఫణి కుమార్ శర్మ, ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ, ఘనాపాటి నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ, ముఖ్య అర్చక బుద్దు సతీష్ శర్మ, పలువురు పండితుల వేద మంత్రాల నడుమ బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు, దానరి శ్రీరామ వరప్రసాదరావులు స్వామి వారి పుట్టలో పాలు పోసి, పట్టు వస్త్రాలను స్వామి, అమ్మవార్లకు సమర్పించారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివారిని పెండ్లి కుమారునిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. షష్టి కల్యాణ మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో నిత్యం నిర్వహించే ఆర్జిత సేవలను మూడు రోజులపాటు తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల - 2026 క్యాలెండరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దిన దిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతున్న మోపిదేవి పుణ్యక్షేత్రమునకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. దేవస్థానం ఎదుట నిర్మిస్తున్న వసతి గదులు, షాపింగ్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. భక్తుల కోసం నూతనంగా కేశ ఖండనశాల, టాయిలెట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ అచ్యుత మధుసూధనరావు, దేవస్థానం అధికారులు కేశవ, కిషోర్, పయ్యావుల నాగరాజు, సీఐ కే.ఈశ్వరరావు, ఎస్ఐ పీ.గౌతమ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# భారీగా సెల్‌ఫోన్ల పట్టివేత

- సుమారు రూ 1కోటి 86లక్షల విలువైన 702 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత
- జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్



కడప, నవంబర్ 25, (వుదయం ప్రతినిధి):దొంగతనానికి గురైన సెల్ఫోన్లను రికవరీ చేసేందుకు కడప జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నెట్‌వర్క్ నిఘా, డేటా విశ్లేషణా పద్ధతులు ఉపయోగించి భారీ స్థాయిలో మొబైల్ ఫోన్లు రికవరీ చేశారని జిల్లా ఎస్పీ నచ్చితే విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రికవరీ అయిన మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరిదైనా మొబైల్ చోరీకి గురైనప్పుడు సెంట్రల్ ఈక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఇప్పటివరకు పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా, మొత్తం 702 మొబైల్ ఫోన్లు రికవరీ చేయబడింది, వీటి విలువ సుమారు రూ. 1,86,00,000 వేల రూపాయలు అన్నారు. ఇప్పటి వరకు ఏడు విడతల్లో మొత్తం రూ. 11,06,00,000 రూపాయల విలువైన 5372 మొబైల్ ఫోన్లు రికవరీ చేయబడ్డాయి తెలిపారు. ఆపరేషన్ మొబైల్ ఫీల్డ్ ద్వారా విజయవంతమైన ఆపరేషన్‌కు అధునాతన డిజిటల్ ఫోరెన్సిక్స్, జిపిఎస్ ట్రాకింగ్, ఐ ఎం ఈ ఐ ట్రేసింగ్, సైబర్ నిఘా టూల్స్ కారణమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. మొబైల్ దొంగతనం జరిగినప్పుడు తక్షణం పాటించండి:బ్యాంకు ఖాతాలను తక్షణమే బ్లాక్ చేయించాలి. సిమ్ కార్డ్ నెంబర్‌ను ఆలస్యం చేయకుండా డిసేబుల్ చేయించుకోవాలి. గూగుల్ పే,ఫోన్ పే వంటి ఆర్థిక యాప్‌లకు, అప్లికేషన్ లను 2-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ లేదా బయోమెట్రిక్ సెక్యూరిటీ వినియోగించాలి. మొబైల్ పోయిన తక్షణమే గూగుల్ / ఆపిల్ ఐడి బ్యాంకింగ్ యాప్స్, వాట్సాప్, మెయిల్, సోషల్ మీడియా వంటి వాటి యొక్క పాస్వర్డ్ మార్చుకొనవలెను. ఆండ్రాయిడ్ ఫోన్లకు: ఫైండ్ మై డివైస్, ఐఫోన్‌లకు: ఫైండ్ మై ఐఫోన్ ఫోన్‌ను ట్రాక్ చేయడం,హారింగ్ చేయడం, లాక్ చేయడం, లేదా డేటా డిలీట్ చేయడం చేయొచ్చు. మీ మొబైల్ పోయిన / దొంగతనం అయితే వెంటనే వాట్సాప్ నెంబర్ 9392941541 కు కాల్ చేసి వివరాలు తెలుపవచ్చు. సైబర్ క్రైమ్ మోసాలకు గురి అయిన వెంటనే 1930 కు కాల్ చేసి తెలపాలని వివరించారు. సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనేటప్పుడు సెల్ఫోన్ బాక్స్, అమ్మే వ్యక్తి గురించి పూర్తిగా జాగ్రత్తలు తీసుకోవాలని లేని పక్షంలో సైబర్ క్రైమ్ కు గురవుతారని జిల్లా ఎస్పీ తెలిపారు. సైబర్ క్రైమ్ బృందాన్ని అభినందిస్తూ, ఈ రికవరీ ఆపరేషన్‌లో ముఖ్యంగా పనిచేసిన ఇన్స్పెక్టర్ ఎ. మధు మల్లేశ్వర రెడ్డి, మరియు టీ.ఖాదర్ బాష , అమర్నాథ్ రెడ్డి, కే. శ్రీనివాసులు లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కే ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.


# పులిగడ్డ సర్కిల్ వద్ద కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి



అవనిగడ్డ నవంబర్25 (వుదయం ప్రతినిధి): అవనిగడ్డ మండలం, పులిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని పులిగడ్డ సర్కిల్ వద్ద వైస్సార్సీపీ నిర్వహించిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు పాల్గొని కూరగాయలు షాపులు, ఫ్రూట్ షాపులు, ఆటో స్టాండ్, బస్ స్టాండ్ వద్ద ప్రతి ఒక్కరి దగ్గరకి వెళ్లి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ప్రతి ఒక్కరికి వైద్య, విద్య అందాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చి త్వరితగతిన కొన్ని కాలేజీలను పూర్తిచేసి ప్రారంభించారని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పీపీపీ విధానాన్ని అమలు చేస్తుందని ఈ విధానం అమలు ద్వారా వైద్యవిద్య పేదలకు దూరం అవుతుందని ప్రజలకు వివరించారు.. ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, వైఎస్ఆర్సీపీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మండలం వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్, వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కరరావు(బాలు), నాగాయలంక మండలం వైఎస్ఆర్సీపీ ప్రచార విభాగం అధ్యక్షులు గుంటూరు సురేష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు మద్దాలి వీరాస్వామి, పార్టీ నాయకులు కొల్లాల మధుసూదనరావు, గరికపాటి కృష్ణారావు, బొర్రా రామకృష్ణ, చెన్ను వెంకటేశ్వరరావు, నాగిడి శ్రీను, తోట సాయిబాబు, చిట్ట బాల పాపారావు, యాసం శ్రీను, గరికపాటి ఆంజనేయులు, దాసినేని శ్రీను, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక గ్రామస్థులు తదితరులు స్వచ్ఛందంగా కోటి సంతకాల సేకరణలో పాల్గొని మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారు.

# వల్లూరు ఏపీ మోడల్ స్కూల్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌లో "పోలీస్ కళా-జాగృతి బృందం" నాటక ప్రదర్శన

వల్లూరు, నవంబర్ 25,(వుదయం ప్రతినిధి): నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, మంగళవారం సాయంత్రం వల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌లో "పోలీస్ కళా-జాగృతి" బృందం 'ఓ యువతా%ొ% మేలుకో' పేరుతో అవగాహన నాటక ప్రదర్శన చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ జి. నరసరామ్ మరియు వారి టీమ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్నా మాట్లాడుతూ, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. నేటి సమాజంలో యువత డ్రగ్స్‌కి దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే మత్తు పదార్థాల వినియోగం, విక్రయం, ఆశ్రయం కల్పించడం వంటివాటికి సంబంధించిన శిక్షలు, చట్టపరమైన అంశాలను విద్యార్థులకు వివరించారు. మత్తు పదార్థాలపై సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కి కాల్ చేసి తెలియజేయాలని కోరారు. మదర్ తెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్, కాలేజ్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, సమాజం ఎదుర్కొనే సామాజిక సమస్యలు, వాటి ప్రభావం గురించి వివరించారు. నార్కోటిక్స్ ఏఎస్ఐ మల్లయ్య, ఈగిల్ టీమ్ గురుశేఖర్ కలిసి విద్యార్థులతో యువతా మేలుకో – మత్తు నుండి తేరుకో డ్రగ్స్ వద్దు – జీవితం ముద్దు మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి – భవిష్యత్తును కాపాడుకోండి అనే నినాదాలు చేయించి అవగాహన కల్పించారు. పోలీస్ కళా-జాగృతి బృందం ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది. అలాగే విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు సుశీల, మేషాక్ బాబు, ఉదయ్ కుమార్, శ్రీరామ్ కుమార్, మధుసూదన్, కరుణాకర్, ఈగల్ టీమ్ సభ్యులు, పెంచల్ రెడ్డి,ఏపీ మోడల్ స్కూల్ మరియు గంగాయపల్లి హైస్కూల్‌ల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతు కోసం ప్రభుత్వపు నిబద్ధత

- ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కొత్త ప్రమాణాలు
- మంత్రి నాదెండ్ల మనోహర్



అనపర్తి నవంబర్ 25 వుదయం ప్రతినిధి): అనపర్తి నియోజకవర్గ పరిధిలోని బిక్కవోలు మండలం బలభద్రపురం, అనపర్తి మండలం పోలమూరు, రైతు సేవా కేంద్రాలను మంగళవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తదితరులు సందర్శించారు. సందర్శనలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాయిశ్చర్ శాతం, తేమ ప్రమాణాలు, కొనుగోలు విధానాన్ని మంత్రి ప్రత్యక్షంగా రైతుల సమక్షంలో పరిశీలించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ మంత్రి నాదెండ్ల మనోహర్, ఈ ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యక్షంగా గమనించి, కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అందుకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, రైతులకు ఎలాంటి అవమానం లేకుండా ధాన్యం సేకరణ చేస్తున్నామని వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలరెడ్డి నాలుగు పర్యాయాలు చేసిన సేవలను గుర్తుచేసిన మంత్రి, ఆయన కుమారుడు రామకృష్ణ రెడ్డి కూడా రైతుల కోసం క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో కొందరు మిల్లర్లు చూపిన నిర్లక్ష్యం రైతులకు ఇబ్బందికరమైందని, అందువల్ల ఈసారి ధాన్యం రవాణా నుంచి మిల్లింగ్ వరకు ప్రతి దశలో కఠిన నియమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో రైతులకు బకాయి పడ్డ 1640 కోట్లు, మిల్లర్లకు చెల్లించాల్సిన 470 కోట్లలో పెద్దభాగం ఈ ప్రభుత్వం పరిష్కరించినట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, మంత్రి నాదెండ్ల మార్గదర్శకత్వంలో జిల్లా వ్యాప్తంగా ధాన్యం సేకరణను క్రమబద్ధంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రెండు నుండి నాలుగు గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధానాన్ని బెన్చ్‌మార్క్‌గా రూపొందించినట్లు తెలిపారు. ధాన్యం, గన్ని సంచులు, తేమ శాతం, రవాణా వంటి సమస్యల కోసం జిల్లా టోల్ ఫ్రీ నంబర్ 8309487151 కి కాల్ చేయాలని రైతులను కోరారు. జిల్లా ధాన్యం సేకరణను ఒక "పండగ వాతావరణంలో" నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి భారీ సబ్సిడీలు అందిస్తున్నాయని చెప్పారు. యూరియా, డి.ఏ.పీ. వంటి ఎరువులకు ప్రభుత్వం భారీగా సబ్సిడీ భరిస్తోందని తెలిపారు. రైతులు ఆరోగ్యానికి మేలు చేసే ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో ఆరు రోజుల పాటు "రైతన్న మీ కోసం" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఆర్డీవో ఆర్. కృష్ణనాయక్, డి.ఎస్వో వి.ఎం. పార్వతి, డి.ఎం.సి.ఎస్. బి. గణేష్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషన్ చైర్మన్ తోట సుధీర్, డి సి సి బి, చైర్మన్ తుమ్మల బాబు స్థానిక ప్రజా ప్రతినిధులు వై శ్రీనివాస్, శివ దత్, అనపర్తి ఏఎంసీ చైర్మన్ సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

# రైతు భద్రత కోసం నమ్మకం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

## కొనుగోలు చేసిన నాలుగు గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ మంత్రి హామీ

## పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



రాజమహేంద్రవరం నవంబర్ 25 వుదయం (ప్రతినిధి): రైతుల పట్ల ప్రభుత్వం పూర్తి నమ్మకం నింపి అండగా నిలుస్తూ, పరిపాలనలో మార్పులు నేపథ్యంలో రైతు గుండెల్లో నమ్మకం నింపే విధంగా కూటమి ప్రభుత్వం రైతు ప్రజా సంక్షేమ పరిపాలన అందిస్తోందనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారుమంగళవారం రాజానగరం మండలం సంపత్ నగరం లోని రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తదితరులతో కలిసి సందర్శించారు. మని మన అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం హయాంలో రైతులకు చెల్లించ వలసిన బకాయిలు రూ.1674 కోట్లు, రైస్ మిల్లర్లకు బకాయి పెట్టిన రూ.1100 కోట్లలో. రూ.470 కోట్లు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈసారి 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధమై ఉందని, రాజానగరం నియోజకవర్గంలో 1.24 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి నమోదు అయినట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 89 వేల మంది రైతుల నుండి 1.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రూ.430 కోట్లు రైతుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు వెల్లడించారు. తేమ శాతం, గోనె సంచులు, రవాణా వంటి అంశాల్లో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని, రైతు సేవా కేంద్రాల సిబ్బందికి మూడు నెలలుగా పర్యాయ పరిశీలనతో శిక్షణ ఇస్తున్నామని, తద్వారా రైతుల్లో అవగాహన కల్పించడం జరిగిందనీ తెలిపారు. డిసెంబర్ 31 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తవుతుంది అని మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, రుడా చైర్పర్సన్ బొడ్డు వెంకటరమణ, ఆర్డీవో ఆర్. కృష్ణనాయక్, డి.ఎస్వో వి. పార్వతి, డి.ఎం.సి.ఎస్. బి. గణేష్‌కుమార్, డి.సి.వో ఎం. వెంకటరమణ, డి.సి.సి.బి చైర్మన్ తుమ్మల బాబీ, సివిల్ సప్లైస్ చైర్మన్ తోట సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

# జండర్ వివక్షతకు వ్యతిరేక ప్రచారం

## హాజరైన ఎమ్మెల్యే మద్దులూరి



చీరాల నవంబర్ 25 ( వుదయం ప్రతినిధి): నియోజకవర్గ స్థాయిలో నయి చేతన్ 4.0 మార్పు కోసం ముందడుగు కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం స్థానికంగా నియోజకవర్గస్థాయిలో జెండర్ వివక్షతకు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, ఏఎంసి చైర్మన్ కౌత్రపు జనార్ధన్, హాజరై చీరాల మరియు వేటపాలెం మండల సమైక్య సభ్యులకు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రతి ఒక్క మహిళలకు నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు జెండర్ వివక్షతకు వ్యతిరేకంగా ప్రచారం చేసి అందరికీ అవగాహన కల్పించాలని చెప్పటం జరిగింది. సమాజంలో స్త్రీ మరియు పురుషులు సమానత్వానికి జండర్ ఈక్వాలిటీ పాటించాలని తెలియజేసినారు. పురుషులతో పాటు స్త్రీలు కూడా అన్ని రంగాలలో ముందు ఉండటం జరిగింది చట్టసభలో కూడా మహిళలకు రిజర్వేషన్ కల్పించడం జరిగింది అదేవిధంగా శాస్త్ర సాంకేతిక రంగంలో కూడా స్త్రీలు ముందు ఉండడం జరిగిందని తెలియజేశారు. ఈనాటి కార్యక్రమానికి జి స్నేహ, బార్ అడ్వకేట్, చీరాల మండలం కడెం మధుసూదన్ రావు ఏపీఎం , వేటపాలెం మండలం కే అంజిబాబు ఏపీఎం మరియు సిసి బుజ్జి, కవిత, వేణు మరియు వివోఏలు ఈ కార్యక్రమానికి హాజరైనారు

# బ్రిటన్‌కు వీడ్కోలు పలికిన ఉక్కు దిగ్గజం లక్ష్మీ మిట్టల్



భారత సంతతికి చెందిన ఉక్కు దిగ్గజం, బిలియనీర్ లక్ష్మీ నివాస్ మిట్టల్ దాదాపు మూడు దశాబ్దాల తర్వాత బ్రిటన్‌కు వీడ్కోలు పలికారు. 1995 నుంచి లండన్‌లో నివసిస్తున్న ఆయన తన నివాసాన్ని స్విట్జర్లాండ్‌కు మార్చారు. యూకే ప్రభుత్వం వారసత్వ పన్ను విధానంలో తీసుకురానున్న మార్పులే ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.'సండే టైమ్స్ రిచ్ లిస్ట్' 2025 ప్రకారం లక్ష్మీ మిట్టల్ సంపద విలువ 15.4 బిలియన్ పౌండ్లు. ఈ సంపదతో ఆయన యూకేలో 8వ అత్యంత ధనవంతుడిగా నిలిచారు. ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లో నివసిస్తున్న ఆయన భవిష్యత్తులో దుబాయ్‌లో స్థిరపడే అవకాశాలున్నాయని సమాచారం. ఆయనకు ఇప్పటికే దుబాయ్‌తో పాటు ఐరోపా, అమెరికాలో కూడా ఆస్తులున్నాయి.రాజస్థాన్‌లో జన్మించిన లక్ష్మీ మిట్టల్, ఉక్కు పరిశ్రమలో ప్రపంచవ్యాప్తంగా తనదైన ముద్ర వేశారు. ఆయన స్థాపించిన 'ఆర్సెలర్ మిట్టల్' సంస్థ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఉక్కు ఉత్పత్తిదారుగా కొనసాగుతోంది. కంపెనీలో మిట్టల్ కుటుంబానికి సుమారు 40 శాతం వాటా ఉంది. 2021లో లక్ష్మీ మిట్టల్ సీఈఓ పదవి నుంచి వైదొలగగా ఆయన కుమారుడు ఆదిత్య మిట్టల్ ఆ బాధ్యతలను స్వీకరించారు.సుమారు 30 ఏళ్ల పాటు బ్రిటన్‌లో ఉన్నప్పటికీ అక్కడి పన్నుల విధానంలో మార్పుల కారణంగా ఆయన దేశం విడిచి వెళ్లడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది

# నైజీరియాలో కిడ్నాప్ నుంచి తప్పించుకున్న 50 మంది విద్యార్థులు

నైజీరియాలోని నైగర్ రాష్ట్రంలో ఒక కేథలిక్ పాఠశాల నుంచి సాయుధ దుండగులు అపహరించిన 300 మందికి పైగా విద్యార్థుల్లో 50 మంది తమ కిడ్నాపర్ల చెర నుంచి తప్పించుకున్నారని క్రైస్తవ సంఘం ఆదివారం వెల్లడించింది. అయితే నైజీరియా అధ్యక్షుడు బోలా టినుబు సైతం.. తాజాగా జరిగిన మరో దాడిలో అపహరణకు గురైన 38 మంది భక్తులను రక్షించినట్లు ప్రకటించారు. నైగర్ రాష్ట్రంలోని సెయింట్ మేరీస్ కో-ఎడ్యుకేషన్ స్కూల్‌పై గత శుక్రవారం సాయుధులు దాడి చేసి, 303 మంది విద్యార్థులను, 12 మంది ఉపాధ్యాయులను కిడ్నాప్ చేశారు. నైజీరియా చరిత్రలోనే ఇది అతిపెద్ద సామూహిక అపహరణల్లో ఒకటిగా నిలిచింది. కిడ్నాపర్‌ల చెర నుంచి తప్పించుకున్న 50 మంది విద్యార్థులు తమ కుటుంబాలను కలుసుకున్నారని క్రిస్టియన్ అసోసియేషన్ ఆఫ్ నైజీరియా ఒక ప్రకటనలో తెలిపింది. ఈ విద్యార్థుల వయసు 8 నుంచి 18 సంవత్సరాల మధ్య ఉన్నట్లు పేర్కొంది. అయితే పాఠశాల మొత్తం 600 మందికి పైగా విద్యార్థులు ఉండగా.. వారిలో దాదాపు సగం మంది కిడ్నాప్‌కు గురయ్యారు. మరోవైపు 51 మంది విద్యార్థులను రక్షించినట్లు అధ్యక్షుడు టినుబు ఎక్స్ వేదికగా ప్రకటించారు. అంతేకాకుండా "గత కొద్ది రోజులుగా మా భద్రతా దళాల కృషితో క్వారా రాష్ట్రంలోని ఎరుకులో అపహరణకు గురైన 38 మంది భక్తులందరూ రక్షించబడ్డారు" అని ఆయన పేర్కొన్నారు. తాను అస్సలే వెనకడుగు వేయనని.. నైజీరియా అధ్యక్షుడు టినుబు స్పష్టం చేశారు. ప్రతి రాష్ట్రంలోనూ ప్రతి నైజీరియా పౌరుడికి భద్రతకు హక్కు ఉందని పేర్కొన్నారు. తన పర్యవేక్షణలో, తాము ఈ దేశాన్ని సురక్షితం చేసి, తమ ప్రజలను రక్షిస్తామని పునరుద్ఘాటించారు. గత వారంలో మొత్తంగా రెండు సార్లు కిడ్నాప్ జరిగింది. తొలిరోజు 25 మంది విద్యార్థులను అపహరించిన దుండగులు.. రెండోసారి 303 మంది విద్యార్థులు సహా 12 మంది ఉపాధ్యాయులను కిడ్నాప్ చేశారు. అయితే దీనిపై స్పందించిన పోప్ లియో %×*%.. బంధీలను తక్షణమే విడుదల చేయాలని సాయుధులకు విజ్ఞప్తి చేశారు. ఏంజెలస్ ప్రార్థనల ముగింపులో ఆయన.. అపహరణకు గురైన అనేక మంది యువ బాలబాలికల పట్ల, వారి కుటుంబాల వేదన పట్ల తన ప్రగాఢ దుఃఖాన్ని వ్యక్తం చేశారు. నైజీరియాలో పెరుగుతున్న భద్రతాపరమైన ఆందోళనలు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పాఠశాలలను మూసివేయడానికి దారితీశాయి. దశాబ్దం క్రితం చిబోక్ పట్టణంలో ఇస్లామిస్ట్ ఉగ్రవాదులు దాదాపు 300 మంది పాఠశాల బాలికలను కిడ్నాప్ చేసినప్పటి నుంచి నైజీరియాలో ఇలాంటి సామూహిక అపహరణల పరంపర కొనసాగుతోంది. ఈ దాడులకు ప్రధానంగా క్రిమినల్ ముఠాలే పాల్పడుతున్నాయి. వారు తరచుగా డబ్బు కోసం, భద్రత లేని మారుమూల బోర్డింగ్ పాఠశాలలను లక్ష్యంగా చేసుకుంటారు. బాధితులు సాధారణంగా చర్చల తర్వాత విడుదలవుతారు.

# బీజేపీ నేతపై మహిళ సంచలన వీడియో.. నన్ను శారీరకంగా వాడుకున్నాడని తీవ్ర ఆరోపణలు



ఉత్తరాఖండ్: బీజేపీ లీడర్, మాజీ ఎమ్మెల్యేపై సెక్సువల్ హరాజ్మెంట్, మానసికంగా, శారీరకంగా వాడుకున్నాడనే ఆరోపణలు సంచలనం సృష్టిస్తున్నాయి. రెండో భార్యగా ప్రకటించిన మహిళ నుంచి ఇలాంటి అలిగేషన్స్ రావడం మరింత అటెన్షన్ క్యాచ్ చేశాయి. ఉత్తరాఖండ్ హరిద్వార్‌కు చెందిన జ్వాలాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సురేశ్ రాథోడ్‌కు భార్య రవీంద్రా కౌర్, కొడుకు లక్కీ రాథోడ్ ఉన్నాడు. అయితే ఈయన మరో మహిళ ఊర్మిళ సనావర్‌తో దీర్ఘకాలికంగా వివాహేతర సంబంధంలో ఉన్నాడు. ఈ ఏడాది జూన్‌లో స్టేట్‌లో బహుభార్యత్వాన్ని నిషేధించిన సమయంలో సురేష్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి.. ఊర్మిళను రెండో భార్యగా ప్రకటించాడు. ఆమె ప్రేమ గెలిచిందని తెలిపాడు. ఈ టైమ్‌లోనే ఆమె జుట్టును సెట్ చేసే వీడియో వైరల్ అయింది. అయితే బీజేపీ నాయకత్వం దీన్ని అవమానకరంగా భావించి.. షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఆరేళ్ల పాటు పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. దీన్ని ఖండించిన సురేశ్.. దీన్ని సినిమా సీన్‌గా చెప్పి తప్పించుకున్నాడు. కానీ ఊర్మిళ మాత్రం తన సోషల్ మీడియా ప్రొఫైల్‌ను ఊర్మిళ సురేశ్ రాఠౌర్‌గా మార్చుకుంది. ఇక ఈ వివాహం తర్వాత సుమారు 5 నెలలకు ఇప్పుడు వివాదాలు మళ్లీ ఎక్కువయ్యాయి. దీంతో ఊర్మిళ ఏడుస్తూ ఓ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. సురేశ్.. తనను నాలుగేళ్లుగా వాడుకుంటున్నాడని.. మానసికంగా, శారీరకంగా తన కోరికలు తీర్చుకున్నాడని చెప్పింది. సురేశ్‌కు తాను చట్టపరమైన భార్య అని.. కానీ అతని ఫస్ట్ వైఫ, కొడుకుతనను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని తెలిపింది. హరిద్వార్ ఎస్పీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. ప్రధాని నరేంద్ర మోడీ, యూపీ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యానాథ్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ దామి తనకు న్యాయం చేయాలని కోరింది. సురేశ్ చాలా మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేశాడని ఆరోపించింది. రెండేళ్లుగా న్యాయం కోరుతున్నానని.. పార్టీలో పని చేసే మహిళగా ఉన్నా సాయం చేయలేదని బాధపడింది. నాలుగు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే బీజేపీ రాష్ట్ర కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించింది.

# రూ.2 వేల వరకూ నగదు విరాళాలు వద్దు



న్యూఢిల్లీ : రాజకీయ పార్టీలకు రూ.2వేల వరకు నగదు విరాళాలను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు సోమవారం అంగీకరించింది. ఎంత మొత్తం విరాళంగా ఇస్తున్నారన్న దానితో నిమిత్తం లేకుండా పారదర్శకత కోసం ప్రతి రాజకీయ విరాళాన్ని ఆదాయపన్ను పరిధి కిందకు తీసుకురావాలని పిటిషన్ కోరుతోంది. రూ.2వేల నగదు విరాళాలైనా సరే రాజకీయ పార్టీలు వెల్లడించాల్సిందేనని, ఎన్నికల కమిషన్ ఈ విషయంలో ఏ పార్టీని మినహాయించరాదని పిటిషన్ కోరుతోంది. తమ దాతల వివరాలను పూర్తిగా ఆ పార్టీలు వెల్లడించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంటోంది. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన బెంచ్ నోటీసులు జారీ చేసింది. తమకు చెల్లించే మొత్తం ఎంతైనా సరే దానితో సంబంధం లేకుండా ఆ వ్యక్తి పేరు, ఇతర వివరాలను రాజకీయ పార్టీలు తప్పనిసరిగా వెల్లడించాలి. రాజకీయ విరాళాల విషయంలో పారదర్శకత పాటించడం కోసం నగదుగా ఎంత మొత్తమైనా సరే స్వీకరించరాదని పిటిషన్ కోరింది. భారత ఎన్నికల కమిషన్‌తోపాటూ కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు, బీజేపీ, కాంగ్రెస్, డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ సహా మొత్తంగా 14 రాజకీయ పార్టీలను ప్రతివాదులుగా పిటిషన్ చేర్చింది. ఖెమ్ సింగ్ భాటి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఆయన తరపున సీనియర్ న్యాయవాది విజయ హన్సారియా వాదనలు వినిపిస్తారు. ఆదాయపన్ను చట్టం, 1961లోని సెక్షన్ 13ఎ క్లాజు (డి) చెల్లుబాటును ఈ పిటిషన్ సవాలు చేసింది. రాజకీయ పార్టీలకు ఆదాయపన్ను మినహాయింపును అనుమతించే ప్రత్యేక నిబంధన సెక్షన్ 13ఎ. రూ.2వేలు వరకు నగదు రూపంలో విరాళాలను స్వీకరించేందుకు పార్టీలను క్లాజు (డి) అనుమతిస్తోంది. సెక్షన్ 13ఎ (డి)లో ఒక లొసుగు వుందని పిటిషనర్ వాదించారు. ఈ లొసుగును ఉపయోగించుకుని అజ్ఞాత దాత రూ.2వేలు వరకు నగదు మొత్తాల చొప్పున ఒక రాజకీయ పార్టీకి ఎన్నిసార్లైనా డిజిటల్ చెల్లింపుల ద్వారా పెద్ద మొత్తాన్ని అందచేయవచ్చని ఆ పిటిషన్ పేర్కొంటోంది.

## పాక్ పారామిలిటరీ ప్రధాన కార్యాలయంపై ఆత్మాహుతి దాడి

పాకిస్థాన్‌లో దుండగులు రెచ్చిపోయారు. పెషావర్‌లోని పాక్ పారామిలిటరీ ప్రధాన కార్యాలయంపై దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు కమాండోలు మరణించగా.. పలువురు గాయపడ్డారు. సోమవారం తెల్లవారుజామున పెషావర్‌లోని ఫ్రంటియర్ కోర్ ప్రధాన కార్యాలయంపై ఇద్దరు ఆత్మాహుతి బాంబర్లు దాడి చేసినట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. ఆ కార్యాలయాన్ని ముట్టడించిన ముష్కరులు వరుస దాడులు చేశారు. దీంతో అప్రమత్తమైన పారామిలిటరీ సిబ్బంది వారిపై కాల్పులు జరిపారు. ఈ ఎదురు కాల్పుల్లో ముగ్గురు కమాండోలు మరణించారు. పలువురు గాయపడ్డారు. ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది. ప్రధాన కార్యాలయంలో పల కొంతమంది ఉగ్రవాదులు ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. దీంతో భద్రతా బలగాలు, స్క్వాడ్ బృందాలు ఆ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకొని తనిఖీలు చేపట్టాయి.

## ప్రధాని మోడీ చేతుల మీదుగా అయోధ్యలో చారిత్రక ధ్వజారోహణం

అయోధ్య: ఈ రోజు అయోధ్యలోని శ్రీరామ్ లల్లా ఆలయంలో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కానుంది. భారత ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ఆలయంపై పవిత్ర ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఆలయ నిర్మాణం కీలక దశలను పూర్తి చేసుకున్న తర్వాత జరుగుతున్న ఈ వేడుక దేశవ్యాప్తంగా రామ భక్తులకు ఒక గొప్ప సందర్భంగా నిలుస్తుంది. ఈ మహోన్నతమైన కార్యక్రమం కోసం రామ మందిరం, పరిసరాలు అపురూపంగా, సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ప్రధానమంత్రి మోడీ పర్యటన వివరాల ప్రకారం, ఆయన ఉదయం 10 గంటలకు ధ్వజారోహణ కార్యక్రమానికి హాజరు కానున్నారు. అత్యంత ముఖ్యమైన ఘట్టం మధ్యాహ్నం 12 గంటలకు జరుగుతుంది. ఈ శుభ సమయంలో, మోడీ శ్రీరామ్ లల్లా ఆలయ పైభాగంలో, అంటే ప్రధాన శిఖరంపై, కాషాయ ధర్మ జెండాను లాంఛనంగా ఎగుర వేయనున్నారు. బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ అనంతరం, ఆలయ నిర్మాణం పూర్తికి ఇది ఒక బలమైన చిహ్నంగా నిలవనుంది. అయోధ్య రామ మందిరం మొత్తం పండుగ శోభను సంతరించుకుంది. వేలాది మంది భక్తులు, ఆహ్వానితులు ఈ చారిత్రక ఘట్టాన్ని తిలకించేందుకు అయోధ్యకు చేరుకుంటున్నారు. ధ్వజారోహణ కార్యక్రమం ద్వారా రానున్న రోజుల్లో రామయ్య దర్శనానికి భక్తులకు మరింత అందుబాటులోకి వచ్చేందుకు మార్గం సుగమం కానుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా జరుగుతున్న ఈ ధ్వజారోహణ, రామ మందిర చరిత్రలో చిరస్మరణీయమైన ఘట్టంగా నిలవనుంది.

**సర్ ఒత్తిడి తట్టుకోలేకపోతున్నాం**

## కోల్‌కతాలో సీఈఓ కార్యాలయాన్ని ముట్టడించిన బీఎల్‌ఓలు



కోల్‌కతా: తీవ్రంగా వున్న పని ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నామంటూ పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న సర్‌ప్రక్రియలో పాల్గొంటున్న బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓ) సోమవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సీఈఓ కార్యాలయంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించారు. కార్యాలయాన్ని ముట్టడిస్తున్న వారిని అడ్డుకునే క్రమంలో పోలీసులతో అక్కడ ఘర్షణ జరిగింది. బీఎల్‌ఓ అధికార్ రక్షా కమిటీ సభ్యులు ఉత్తర కోల్‌కతాలోని కాలేజీ స్క్వేర్ నుండి ప్రదర్శన చేపట్టారు. ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వున్న కార్యాలయానికి తాళాలు వేస్తామంటూ సింబాలిక్‌గా వారు తాళాలు, సంకెళ్ళు పట్టుకుని ప్రదర్శన నిర్వహించారు. సెంట్రల్ కోల్‌కతాలో గల సీఈఓ కార్యాలయంలోకి వెళ్ళేందుకు పోలీసులు పెట్టిన బ్యారికేడ్లను తొలగించడానికి వారు ప్రయత్నించారు. సర్ సందర్భంగా తీవ్ర స్థాయిలో, అమానవీయమైన పని ఒత్తిడి వుంటున్నదని ఫిర్యాదులు చేసినా ఎన్నికల అధికారి పట్టించుకోవడం లేదని ఆందోళనకారులు విమర్శించారు. అందుకే తాము ప్రదర్శన చేపట్టాల్సి వచ్చిందని బీఎల్‌ఓలు చెప్పారు. రెండు మూడేండ్లకు పైగా పట్టే పనిని కేవలం ఇంత తక్కువ వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించడం సరికాదన్నారు. ఒత్తిడి తట్టుకోలేక చాలామంది అనారోగ్యం బారిన పడుతున్నారని, ఇద్దరైతే ఆత్మహత్య కూడా చేసుకున్నారని కమిటీ విమర్శించింది. నవంబరు 4న రాష్ట్రంలో ప్రారంభమైన సర్ పక్రియ డిసెంబరు 4తో ముగియనుంది. డిసెంబరు 9న ముసాయిదా జాబితా ప్రచురించాల్సి వుంది.

# లేబర్ కోడ్ ల రద్దు

## మూడు వ్యవసాయ నల్ల చట్టాల రద్దుకి సిపిఐ సంపూర్ణ మద్దతు

### - దేశవ్యాప్తంగా 26 న జరుగుతున్న కలెక్టర్ కార్యాలయాల ధర్నా విజయవంతం చేయండి సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలి




తిరుపతి, నవంబర్ 25 (వుదయం ప్రతినిధి). కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని అలాగే మూడు వ్యవసాయ నల్ల చట్టాలు పూర్తిగా రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు మరియు కిషాన్ సంయుక్త మోర్చా జాతీయ పిలుపులో భాగంగా ఈనెల 26వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరుగుతున్న ధర్నా కార్యక్రమానికి సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020 పార్లమెంటులో ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్ ల ను అమలు పరచకుండా దేశంలో ఎన్నికలు ఉన్నాయని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని భయపడిన బిజెపి ఎన్నికల అయ్యేంతవరకు ఓపిక పట్టి బీహార్ ఎన్నికల తరువాత 2025 నవంబర్ 21వ తేదీన నేటి నుండి లేబర్ కోడ్ లు అమలులోకి వస్తాయని ఆర్డినెన్స్ విడుదల చేయడం చాలా దుర్మార్గమని అలాగే మూడు వ్యవసాయ నల్ల చట్టాల రద్దు కోసం ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం సాగించిన పోరాటానికి తలొగ్గి రైతాంగానికి క్షమాపణ చెప్పి మూడు వ్యవసాయ నల్ల చట్టాలను ఉపసంహరించుకుంటామని నరేంద్ర మోడీ చేసిన వాగ్దానాన్ని విస్మరించి నల్ల చట్టాలను దొంగ దారిన అమలు చేస్తూ రైతాంగాన్ని మోసం చేస్తున్న నరేంద్ర మోడీ అధికార అహంకారాన్ని దించేందుకు సాగిస్తున్న పోరాటానికి సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని. 26వ తేదీన కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి సిపిఐ శ్రేణులు కార్మిక వర్గాన్ని రైతాంగాన్ని సమీకరించి విజయవంతం చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడం జరిగిందని ఈ లేబర్ కోడ్ లు అమలు వల్ల కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారుతారని పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం తీసుకువచ్చిన చట్టాలు ఇవి అని ఆయన అన్నారు. అలాగే రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అసెంబ్లీలో ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటలు పైగా పని చేయించుకోవచ్చని అలాగే మహిళలు రాత్రిపూట పని చేయాలని చేసిన తీర్మానం కార్మిక వర్గానికి తీవ్రమైన ద్రోహం చేస్తుందని కార్మికుల పని గంటలు పెంచాలని ఆలోచన చంద్రబాబుకు రావడం జరిగిందని అయితే 10 గంటల పెంపుతో పాటు కనీస వేతనాలు పెంచాలని వారి సౌకర్యాలు పెంచాలని వారి ఉద్యోగ భద్రత పెంచాలని వారిపై రాజకీయ వేధింపులు ఆపాలని వారికి రక్షణ కల్పించే చట్టాలు చేయాలి అని చంద్రబాబుకు గుర్తు రాకపోవడం కార్మిక వర్గానికి చేస్తున్న తీరని ద్రోహం అని ఆయన అన్నారు. కార్మిక వర్గం కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని లాభసాటిగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేశికరణ ఆపాలని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం తిరిగి పునరుద్ధరించాలని పోరాటాలు చేస్తుంటే వాటిని పెడచెవిన పెట్టి లేబర్ కోడ్ లు తీసుకువచ్చి ఎనిమిది గంటల పని విధానాన్ని తొలగించి కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును తొలగించి పెట్టుబడిదారులకు ఊడిగం చేసే విధంగా నరేంద్ర మోడీ ప్రయత్నాలు సాగిస్తున్నారని దీనికి వ్యతిరేకంగా యావత్తు దేశ కార్మిక వర్గం ప్రజానీకం రైతాంగం పెద్ద ఎత్తున పోరాటాలకు పూనుకోవాలని అందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ప్రత్యక్ష పోరాటాలలో పాల్గొంటుంది అని ఆయన అన్నారు.

# సెక్యూరిటీ గార్డులకు బకాయిపడిన జీతాలు చెల్లించాలి.



కర్నూలు నవంబర్ 25 వుదయం న్యూస్ ప్రతినిధి :కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఒప్పంద పద్ధతిన పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ గార్డ్స్ కు బకాయిపడిన 2 నెలల జీతాలు చెల్లించాలని నేడు ఈగల్ హంటర్ సెక్యూరిటీ కార్యాలయంలోమేనేజర్ కేజే. రెడ్డి కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి. ప్రణీత్ అధ్యక్షులు తిక్కన్న, భాస్కరు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. మునెప్ప మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఈగల్ హంటర్ కాంట్రాక్టర్ సెక్యూరిటీ గార్డులకు జీతాలు చెల్లించకపోవడం వల్ల వారి కుటుంబ పోషణకు,పిల్లల చదువులకు, ఇంటి అద్దెలకు ఇతర కుటుంబ అవసరాలకు అనేకమైనటువంటి ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల 10వ తేదీలోపు జీతాలు చెల్లిస్తామని చెప్పినటువంటి ఏజెన్సీ కాంట్రాక్టర్లు జీతాలు చెల్లించేందుకు ప్రభుత్వము నుండి మాకు రావలసిన బడ్జెట్ రాకపోవడం వల్ల జీతాలు చెల్లించలేకపోతున్నామని చెప్పేసి చెప్పడం ఎంతవరకు సమంజసం అని వారన్నారు తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి కార్మికుల జీతాలు చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల ఎఐటియుసి ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కారం కొరకు నిరసనలు ఆందోళనలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు.

# రైతన్న నీ కోసం - ఇంటి ఇంటి ప్రచారం



చింతూరు, నవంబర్ 25 వుదయం న్యూస్ : మండల పరిధిలోని ఎర్రంపేట గ్రామంలో మంగళవారం అన్నదాత - పీఎం కిసాన్ రెండో విడత రైతు ఖాతాలో రాష్ట్ర వాటా క్రింద 5000/- కేంద్ర ప్రభుత్వం వాటా క్రింద 2000/- మొత్తం నగదు 7000/- జమ చేసిన సందర్బంగా రైతన్న నీ కోసం కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశ లేఖ ఇంటి ఇంటికి తిరిగి రైతులకు పంపిణీ చేస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్టీ సెల్ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు ఇల్లా చిన్న రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి ఓబిళ్ళనేని నర్సింహారావు, సీనియర్ నాయకుడు సయ్యద్ ఆసిఫ్, తెలుగు యువత మండల అధ్యక్షుడు గేడ్డం సురేష్ చౌదరి, ఎస్.కె మస్తాన్ జానీ గ్రామ పెద్దలు కారం కొండయ్య, మాజీ ఎంపీటీసీ పండ్రుమ్ పొదయ్య, పండ్రమ్ సుబ్బారావు సచివాలయం సిబ్బంది బోర్ర శివకృష్ణ తదితరులు పాల్గున్నారు.

# నియామక పత్రాలు అందించిన మంత్రి సుభాష్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కో నసీమ జిల్లా వుదయం ప్రతినిదిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్ల రామంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలంలో నిర్వహిస్తున్న నాలుగు మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి సెంటర్ లుగా అప్ గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అప్గ్రేడ్ అయిన అంగన్వాడి వర్కర్లకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందజేశారు. మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయడంతో కొత్త కొంపలు, నీలగిరి పేట, కొనరేవు పాడు, నల్లచెరువు గట్టు అంగన్వాడి కేంద్రాలు ఇకనుంచి పూర్తిస్థాయిలో సేవలు అందించనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రభుత్వ%శీ% అంగన్వాడి సెంటర్ల ద్వారా విద్యతో పాటు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో కృషి చేస్తుందన్నారు. అంగన్వాడి సెంటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి తగిన నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ వివి వరహాలక్ష్మి, సూపర్వైజర్లు పార్వతి, మాణిక్యంబ, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# వందేమాతరంపై మళ్లీ రాజకీయ వివాదం

దేశ చరిత్ర, సంస్కృతి, స్వాతంత్ర్య పోరాటాన్ని కలుపుతూ నిలిచే ప్రతీకల్లో 'జన గణ మన', 'వందేమాతరం' అగ్రస్థానంలో ఉంటాయి. ఈ సంవత్సరం వందేమాతరం గీతం ప్రచురితమై 150 ఏళ్లు పూర్తవుతుండగా, దేశవ్యాప్తంగా సంబరాలు ప్రారంభమయ్యాయి. అయితే ఈ వేడుకల నడుమ, దేశాన్ని కలుపుకోవాల్సిన ఈ గీతం మళ్లీ రాజకీయ వివాదాల కేంద్రంగా మారింది. దీంతో వందేమాతరం చరిత్ర, దాని సంక్షిప్తీకరణ, స్వాతంత్ర్య సమరయోధుల నిర్ణయాలు.. ఇవి మరోసారి ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. నవంబర్ 7న దేశ రాజధాని ఢిల్లీలో వందేమాతర సంబరాలని అధికారికంగా ప్రధాని మోడీ ప్రారంభించారు. అయితే దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన వందేమాతర సంస్కృతి సందర్భాన్ని సైతం నరేంద్ర మోడీ అనవసర వివాదాలకు, విభజన రాజకీయాలకూ వేదికగా వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు అందులో భాగంగా.. '90 యేళ్ల క్రితం..1937లో నెహ్రూ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా వందేమాతరం పాటను ముక్కలు చేసింది, పాటలోని కొన్ని చరణాలను తొలగించింది, దాని కారణంగా పాట ఆత్మ వేరు చేయబడింది, ఈ చర్య దేశ విభజనకు బీజం లాంటిది' అంటూ మోడీ అన వసర వివాదానికి తెర లేపారు. పైగా వందేమాతర గీతానికి జరిగిన అన్యాయం గురించి నేటి యువతరం తెలుసుకో వాలని, కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలని మోడీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. అయితే గతంలోని పాలకులు అధికారాన్ని అనుభవిస్తూ, ఏమైనా తప్పులు చేసి ఉంటే.. ప్రశ్నించడంలో అర్థం ఉంది కానీ, దేశం బ్రిటిష్ వాడి దాస్య శృంఖలాల్లో నలిగిపోతున్న వేళ.. స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుంచి నడిపించి, దేశ ప్రజలకు మార్గ నిర్దేశనం చేస్తున్న సమయంలో.. ఆ స్వాతంత్ర్య సమర యోధులు చేసిన పనులలో తప్పులు వెదకడమంటే.. దుస్సాహసమే అవుతుంది! 1937లో మన స్వాతంత్ర్య సమర యోధులు చేసింది వందేమాతరం పాటను ముక్కలు చేయడం కాదు.. దేశవ్యాప్త స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా సామాన్య ప్రజలు పాడడానికి అనుకూలంగా ఉన్న చరణాలను మాత్రమే స్వీకరించి, బాణీ కట్టి సంగీతాన్ని జోడించి ప్రచారం చేసారు..బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతర గీతాన్ని మొదట 1875లో నాటి ప్రముఖ బెంగాలీ పత్రిక 'బంగ్లా దర్శన్' అనే పత్రికలో అచ్చు వేసారు. బంగ్లా దర్శన్‌లో దర్శనమిచ్చిన వందేమాతర గీతంలో కేవలం రెండు చరణాలు మాత్రమే ఉన్నవి. 1883లో బంకించంద్ర రచించిన 'ఆనంద మఠ్' నవలలో ఈ పాటను జతపరిచారు. నవలలో జతపరిచే నాటికి.. మరో నాలుగు చరణాలు జోడించబడి, పాట నిడివి ఆరు చరణాలకు పెరిగింది. ఇది నాటి అవిభక్త బెంగాల్ ప్రాంతాన్ని మాతగా వర్ణిస్తూ సాగిన పాట అది. నేటి ఒడిశా, బీహారులతో పాటు ప్రత్యేక దేశంగా మారిన బంగ్లాదేశ్ ప్రాంతం కూడా నాటి అవిభక్త బెంగాల్‌లో భాగంగా ఉండేవి. అప్పుడు ఆ ఉమ్మడి రాష్ట్రం జనాభా ఏడు కోట్లు.. అందుకే వందేమాతర గీతం మూడవ చరణం మొదటి పంక్తిలో 'సప్తకోటి కంఠ కలకల నినాద కరలే' అని ఉంటుంది. ఆరు చరణాల పాటను సామాన్య ప్రజల్లో ప్రచారం చేయడం కష్టం. ఉద్యమ అవసరాల కోసం.. ఉత్తేజపరిచే ఆ గీతాన్ని ప్రజలకి మరింత చేరువ చేయాలనే సదుద్దేశంతోనే.. వందేమాతర గీతపు మొదటి రెండు చరణాలకు బాణీ కట్టించి.. స్వాతంత్ర ఉద్యమ సభలలో వినిపించడం మొదలు పెట్టారు. నాడు మన జాతీయ నాయకులు చేసిన ఆ చర్యను 'ముక్కలు చేయడం' అని బుద్ధి ఉన్నవాడెవడూ అనలేదు. దానికి సంక్షిప్తీకరణ (అబ్రిడ్జిమెంట్) అనే గౌరవనీయమైన పేరు ఉన్నది. ప్రజా శ్రేణులను కదిలించడానికి.. ఉద్యమ గీతాల సంక్షిప్తీకరణ అంతటా జరుగుతున్నదే. అది తప్పెలా అవుతుంది? ఈ సంక్షిప్తీకరణ నిర్ణయాన్ని తీసుకున్న నాటి కాంగ్రెస్ సబ్ కమిటీలో జవహర్‌లాల్ నెహ్రూతో పాటు సుభాష్ చంద్రబోస్, ఆచార్య నరేంద్ర దేవ్, గురుదేవ్ రవీంద్రనాద్ ఠాగూర్, అబుల్ కలాం ఆజాదులూ ఉన్నారు. వారందరి సమిష్టి నిర్ణయం అది. జనగణమన గీతపు సంక్షిప్తీకరణను నేటికీ మన కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో వాడుతున్నాం. అందులో ఎలాంటి తప్పును ఎవ్వరూ వెతకడం లేదు. వందేమాతర గీత సంక్షిప్తీకరణ నిర్ణయాలు మన దేశ చరిత్రలో రెండుమార్లు జరిగాయి. మోడీ ఉటంకించిన 1937తో పాటు..1950లోను జరిగింది. ఈ మారు ఆ పని చేసింది భారతదేశపు రాజ్యాంగ సభ. దేశ స్వాతంత్ర్య సిద్ధి తర్వాత.. ప్రజలెన్నుకున్న రాజ్యాంగసభ కొలువు తీరినప్పుడు.. స్వతంత్ర్య భారత జాతీయ గానంగా జనగణమనకు, జాతీయ గీతంగా వందేమాతరంకు అధికారికంగా గుర్తింపు ఇవ్వడం జరిగింది.వందేమాతర గీతానికి అధికారిక గుర్తింపు ఇచ్చే సమయంలోనూ బంకింగ్‌చంద్ర చట్టర్జీ రచించిన మొత్తం 6 చరణాలలో మొదటి రెండు చరణాలను మాత్రమే స్వీకరించారు. మోడీ భాషలో చెప్పా లంటే 1937లో ఆ గీతానికి గాయ మైతే.. 1952లోనూ గాయమ యినట్టే! రాజ్యాంగ సభలో వందేమాతర సంక్షిప్తీకరణ నిర్ణయాన్ని ప్రతిపాదించింది బాబూ రాజేంద్రప్రసాద్ కాగా.. వారందరి సమిష్టి నిర్ణయం అది. జనగణమన గీతపు సంక్షిప్తీకరణను నేటికీ మన కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో వాడుతున్నాం. అందులో ఎలాంటి తప్పును ఎవ్వరూ వెతకడం లేదు. వందేమాతర గీత సంక్షిప్తీకరణ నిర్ణయాలు మన దేశ చరిత్రలో రెండుమార్లు జరిగాయి.గీతంగా వందేమాతరంకు అధికారికంగా గుర్తింపు ఇవ్వడం జరిగింది.వందేమాతర గీతానికి అధికారిక గుర్తింపు ఇచ్చే సమయంలోనూ బంకింగ్‌చంద్ర చట్టర్జీ రచించిన మొత్తం 6 చరణాలలో మొదటి రెండు చరణాలను మాత్రమే స్వీకరించారు. మోడీ భాషలో చెప్పా లంటే 1937లో ఆ గీతానికి గాయ మైతే.. 1952లోనూ గాయమ యినట్టే! రాజ్యాంగ సభలో వందేమాతర సంక్షిప్తీకరణ నిర్ణయాన్ని ప్రతిపాదించింది బాబూ రాజేంద్రప్రసాద్ కాగా.. సమర్థించింది బీజేపీ పార్టీకి పూర్వరూపమైన భారతీయ జన సంఘ్ నాయకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ! మోడీ ఆవేదన నిజంగా వందేమాతర గీతం గురించే అయి ఉంటే.. మొదటి నిర్ణయం తీసుకున్న నాయకులతో పాటు రెండో నిర్ణయం తీసుకున్న నాయకులను కూడా ఆయన విమర్శించి ఉండేవారు.. కానీ ఆయన అలా చేయలేదు. సమర్థించింది బీజేపీ పార్టీకి పూర్వరూపమైన భారతీయ జన సంఘ్ నాయకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ! మోడీ ఆవేదన నిజంగా వందేమాతర గీతం గురించే అయి ఉంటే.. మొదటి నిర్ణయం తీసుకున్న నాయకులతో పాటు రెండో నిర్ణయం తీసుకున్న నాయకులను కూడా ఆయన విమర్శించి ఉండేవారు.. కానీ ఆయన అలా చేయలేదు. దీంతో ఆయన మనసులో ఉన్నది వేరే అని చెప్పకనే చెప్పారు! నేడు ప్రజల్ని రెచ్చగొట్టడం కోసం.. నాలుగు ఓట్ల కోసం.. మోడీ నెహ్రూని తిట్టగలరు కాని.. బాబూ రాజేంద్ర ప్రసాద్‌ను, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని ఏమీ అనలేరు పాపం! అదీ ఆయనకున్న సంకట స్థితి. అందుకే 1937 నిర్ణయం గురించి బాధతో మాట్లాడిన మోడీ.. 1950 నిర్ణయం గురించి వ్యూహాత్మకంగా మౌనం పాటించారని మనం అనుకోవాలి. ఏదేమైనా భారతదేశపు జాతీయ ఉద్యమ నాయకులు.. స్వాతంత్ర్య పోరాట సమయంలో చేసిన పనులలో తప్పులు వెతకడాన్ని, సమున్నత హిమాలయ శిఖరాలను చిన్నవిగా చూపించేందుకు ప్రయత్నించడాన్ని.. దేశ ప్రజలు క్షమించరు!

# రాజ్యాంగ ప్రతి రూపకర్త బి.ఎన్.రావు

బెనెగల్ నరసింహా రావు భారత దేశంలో దాదాపు తెర మరుగైన వ్యక్తి, కనుమరుగైన పేరు. బి.ఎన్.రావుగా నాడు సుపరిచితులయిన ఆయన భారత రాజ్యాంగం రూపొందించిన అసలు వ్యక్తి అని తెలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షులుగా బాబా సాహెబ్ ఎన్నుకోబడిన సందర్భంలో ఆయన అన్న మాటలు... "షెడ్యూల్డ్ కులాల ప్రయోజ నాలను కాపాడు కోవడం అనే ఒకే ఒక్క తలంపుతో వచ్చిన నాకు రాజ్యాంగ అసెంబ్లీలో ఇటువంటి మరింత బాధ్యతా యుతమ్మైన అధికారం చేపట్టమని నాకు అప్పగించా రు. రాజ్యాంగ అసెంబ్లీ నన్ను డ్రాఫ్టింగ్ కమిటీకి సభ్యుడిగా నన్ను ఎన్నుకున్నప్పుడు నేను చాలా ఆశ్చర్య పోయాను. అలాగే అంతకు మించి నేను ముసాయిదా కమిటీకి ఛైర్మన్ గా ఎన్నుకో బడినప్పుడు మరింత ఆశ్చర్య పడ్డాను. ఎందుకంటే అప్పటికే డ్రాఫ్టింగ్ కమిటీలో నాకన్నా మెరుగ్గైన, మరింత సమర్థవంతుల్కైన వారుండటం. అలాగే... "నాకు ఇచ్చిన క్రెడిట్ నిజంగా నాకు చెందినది కాదు. ఇది కొంతవరకు రాజ్యాంగ అసెంబ్లీకి రాజ్యాంగ సలహాదారు సర్ బిఎన్ రావుకు చెందినది, వారు ముసాయిదా కమిటీ పరిశీలన కోసం రాజ్యాంగం యొక్క కఠినమైన ముసాయిదాను సిద్ధం చేశారు" అని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 25 నవంబర్ 1949 న రాజ్యాంగ అసెంబ్లీలో తన ముగింపు ప్రసంగంలో పేర్కొనడాన్ని బట్టి నరసింహారావు ప్రతిభ, గొప్పతనం స్పష్టం అవుతున్నది. రాజ్యాంగ అసెంబ్లీ అధ్యక్షుడు డా. బాబు రాజేంద్ర ప్రసాద్ కూడా రాజ్యాంగ సంతకం రోజున....భారత రాజ్యాంగానికి "ప్రణాళికను దృశ్యమానం చేసి, పునాది వేసిన వ్యక్తి" అని బి.ఎన్.రావు కృషిని కీర్తిస్తూ చేసిన ప్రస్తావన రావు ప్రతిభను తేటతెల్లం చేస్తున్నది. 1887 ఫిబ్రవరి 26న సంప్రదా య బ్రాహ్మణ మేధావుల కుటుంబంలో మంగళూరులో జన్మించి, సివిల్ సర్వీసెస్, న్యాయ శాస్త్ర పారంగ తునిగా పేరెన్నిక గని, బ్రిటిష్ ఇండియా లో న్యాయ మూర్తిగా పనిచేసి, అపార అనుభవం గడించి, 1947లో బర్మా, 1950లో భారతదేశం రాజ్యాంగాలను రూపొందిం చడంలో ప్రధాన పాత్ర పోషించారు. నరసింహా రావు (26 ఫిబ్రవరి 1887 – 30 నవంబర్ 1953) 1950 నుండి 1952 వరకు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికి అధ్యక్షునిగా ఉన్నారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (1950%–52) లో భారత ప్రతినిధిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. కొంతకాలం (1944–45) జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. ఫిబ్రవరి 1952 నుండి మరణించే వరకు, హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థాన న్యాయ మూర్తిగా పనిచేశారు. తూర్పు బెంగాల్ లోని అనేక జిల్లాల్లో న్యాయమూర్తిగా పనిచేశారు. 1925 లో, అస్సాం ప్రభుత్వం ప్రావిన్షియల్ కౌన్సిల్ కార్యదర్శిగా సుమారు ఎనిమిది సంవత్సరాలు ఈ పదవిలో పనిచేశారు. ఈ విధులతో పాటు, సైమన్ కమిషన్‌కు ఆర్థిక సహాయం కోసం మెమోరాండంను రూపొందించడం విషయంలో అస్సాం ప్రభుత్వానికి సహకరించారు. వాటర్స్ కమిషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. కలకత్తా హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేశారు. జమ్మూ కాశ్మీర్ రాచరిక ప్రధాన మంత్రిగా ఉంటూ,1945 లో అప్పటి కాశ్మీర్ మహారాజాతో విభేదాలను అనుసరించి ఆయన ఈ పదవికి రాజీనామా చేశారు. సంస్కరణల కార్యాలయంలో ఉ ఒడటానికి మరియు రాజ్యాంగ మరియు సమాఖ్య సమస్యలపై పనిచేయడానికి ఇష్టపడగా, గవర్నర్ జనరల్ కార్యాలయంలో కార్యదర్శిగా నియమించబడ్డారు. రాజ్యాంగ సంస్కరణలపై పనిచేశారు. రావు 1946 లో రాజ్యాంగ అసెంబ్లీకి రాజ్యాంగ సలహాదారుగా నియుక్తులు అయినారు. రాజ్యాంగ ముసాయిదా రాజ్యాంగంపై చర్చలో నిమ గ్నమై ఉండగా, హైదరాబాద్ నిజాం, భారత ప్రభుత్వాల మధ్య జరిగిన వివాదంలో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి జోక్యం చేసుకో గలదా అనే ప్రశ్నపై సంక్షిప్త సమాచారం సిద్ధం చేయడానికి రావు పనిచేశారు.1946 లో భారత రాజ్యాంగాన్ని రూపొందిం చడంలో రాజ్యాంగ సభకు రాజ్యాంగ సలహా దారుగా బిఎన్ రావు నియ మించ బడ్డారు. ఫిబ్రవరి 1948 లో దాని ప్రారంభ ముసాయి దాను సిద్ధం చేశారు. ఇట్టి ముసాయిదాను 26 నవంబర్ 1949 న భారత రాజ్యాంగ సభ చర్చించింది, సవరించింది మరియు చివరకు స్వీకరించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో తన పరిశోధనలో భాగంగా, 1946 లో, ఆయన యుఎస్, కెనడా, ఐర్లాండ్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్‌లలో పర్యటించారు, అక్కడ రాజ్యాంగ చట్టంపై న్యాయ మూర్తులు, పండితులు, అధికారులతో వ్యక్తిగత సంప్రదింపులు జరిపారు. ఇతరులలో, అమెరికన్ సుప్రీంకోర్టు జస్టిస్ ఫెలిక్స్ ఫ్రాంక్‌ఫర్టర్‌ను కలిశారు. రాజ్యాంగ సలహాదారుగా అయన తయారు చేసిన ముసాయిదా అక్టోబర్ 1947లో సమర్పించ బడింది. ఇతర దేశాల రాజ్యాంగాలప్కై తనకు గల విస్తృత పరిజ్ఞానంతో, అలాగే మన దేశంలోని పరిస్థితులప్కై తనకు గల అపార అధికార నైపుణ్యం తో పాటు తన స్వంత పరిపాలనా అనుభవము రంగరించి తన బాధ్యతను సక్రమంగా నెర వేర్చారు రావు. ఈ ముసాయి దాతో పాటు, రాజ్యాంగ అసెంబ్లీ ఏర్పాటు చేసిన వివిధ ఇతర కమిటీలు ప్రతిపాదించి నవి పరిగణనలోకి తీసుకోబడ్డాయి. బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 1947 ఆగస్టు 29 న ముసాయిదా కమిటీని ఏర్పాటు చేసిన రాజ్యాంగ అసెంబ్లీ తీర్మానం, "రాజ్యాంగ సలహాదారుగా రావు తయారు చేసిన రాజ్యాంగం ముసాయిదాను పరిశీలించడానికి, అప్పటికే అసెంబ్లీలో తీసుకున్న నిర్ణయాలను అమలులోకి తెచ్చేందుకు, దానికి సంబంధించిన అన్ని విషయాలను చేర్చడానికి లేదా మార్చుటకు చర్యలు చేపట్టడం జరిగింది. ముసాయిదా కమిటీ మొదటి ముసాయిదాను 1948 ఫిబ్రవరిలో ప్రచురించింది. ముసాయిదాపై చర్చించడానికి, సవరణలను ప్రతిపాదించ డానికి భారత ప్రజలకు ఎనిమిది నెలల సమయం ఇవ్వ బడింది. ప్రజల వ్యాఖ్యలు, విమర్శలు మరియు సలహాల వెలుగులో, బిఆర్ అంబేద్కర్ 4 నవంబర్ 1948 న (మొదటి పఠనం) తర్వాత రెండవ పఠనం నిబంధన పరిశీలనకు ఒక సంవత్సరం పట్టింది. మూడు చిత్తుప్రతులు మరియు మూడు రీడింగుల తరువాత, రాజ్యాంగం 26 నవంబర్ 1949 న ఆమోదించినట్లు ప్రకటించ బడింది. ఇక బి.ఎన్. రావే స్వయంగా రాజ్యాంగపు మొదటి విడతగా 243 ఆర్టికల్స్ (వర్గాలు) వ్రాసి రాజ్యాంగ రచనా కమిటీకి అందజేశారు. ఆ కమిటీ సభ్యులు కలసి రావు ప్రాథమికంగా రూపొందించిన 243 ఆర్టికల్స్ ను 315 గా రూపొందించారు.

చివరకు 2473 సవరణల తరువాత ప్రస్తుత రాజ్యాంగం యొక్క చివరి రూపం మొత్తం 395 నిబంధనలతో సంతరించుకుని తుది రూపు దాల్చింది. రాజ్యాంగ సలహాదారుగా బి.ఎన్.రావు తయారు చేసిన అసలు ప్రతి (ఒరిజినల్ డ్రాఫ్టింగ్) ఆధారం గానే రాజ్యాంగ రచనా కమిటీ రాజ్యాంగాన్ని తయారు చేసిందని, మార్పులు, చేర్పులు, సవరణలతో రెండవ పఠన దశలో అసెంబ్లీచే ఆమోదింప బడిందని స్పష్టం అవుతున్నది.

# రాజ్యాంగ నిర్దేశంలో నడుస్తున్నామా!



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

భారత రాజ్యాంగాన్ని 26 నవంబర్ 1949న సభలో ఆమోదించిన శుభ సందర్భానికి గుర్తుగా ప్రతి ఏట 26 నవంబర్ రోజు 76వ "భారత రాజ్యాంగ దినోత్సవం" లేదా "సంవిధాన్ దివస్" ఘనంగా, సగర్వంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. దేశ చట్టపరమైన పునాదులు వేసిన రోజుగా ఈ రోజును జాతీయ ప్రతిబింబ దినంగా అత్యంత దేశ భక్తితో జరుపుకోవడం పరిపాటిగా, ప్రతి పౌరుడి కనీస కర్తవ్యంగా మారింది. రాజ్యాంగంలో పొందుపరిచిన మానవ మౌళిక హక్కులు, పౌరుల కనీస బాధ్యతలు, సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ సూత్రాలు భారతీయ హృదయానికి ఊపిరిగా నిలుస్తున్నది. 2015లో భారత ప్రభుత్వం సంవిధాన్ దివస్ పాటించడం ప్రారంభమై వార్షిక ఉత్సవంగా మారింది. ఇదే రోజు "జాతీయ న్యాయ దినోత్సవం" లేదా "నేషనల్ లా డే" పాటించడం కూడా జరుగుతోంది. భారత రాజ్యాంగం ద్వారా రాజ్యాంగ అక్షరాస్యత, పౌరుల బాధ్యతలు, ప్రజాస్వామ్య విలువలు, యువతరాలను అనుసంధానం చేయడం కూడా ప్రధానంగా జరుగుతోంది. భారత్‌కు స్వాతంత్ర్యం రావడం 1945 నాటికే ఖరారు కావడంతో డిసెంబర్ 1946లో 389 మంది ఉద్ధండులుతో రాజ్యాంగ పరిషత్ (అసెంబ్లీ) ఏర్పాటు అయ్యింది. దేశ విభజన అనంతరం రాజ్యాంగ పరిషత్ సభ్యుల సంఖ్యను 299కి కుదించారు. రాజ్యాంగ ముసాయిదాను 21 ఫిబ్రవరి 1948 నాటికే పూర్తి చేశారు.


డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 04 నవంబర్ 1948 రోజున రాజ్యాంగ సభలో అధికారికంగా రాజ్యాంగ ముసాయిదాను ప్రవేశపెట్టిన కీలక ఘట్టం తర్వాత రాజ్యాంగ ముసాయిదాపై తొలి పఠనం ప్రారంభమైనది. ఈ రోజున రాజ్యాంగ ముసాయిదాపై లోతైన చర్చలు, సవరణలు ప్రతిపాదించడం జరిగింది. నాటి రాజ్యాంగ సభ(కాన్స్టిట్యుయెంట్ అసెంబ్లీ)లో ప్రతి సభ్యుడికి రాజ్యాంగ ముసాయిదా కాపీని అందించారు. తదుపరి 04 నవంబర్ నుంచి 09 నవంబర్ 1948 వరకు మొదటి పఠనం జరిగింది. ముసాయిదాపై దాదాపు 10 రోజున పాటు చర్చలు జరిగిన పిమ్మట 17 నవంబర్ 1948 వరకు కొనసాగాయి. రాజ్యాంగ సభలోని నాటి సభ్యులు రాజ్యాంగ ముసాయిదాలోని పలు అంశాలపై చర్చలు జరిపి సూచనలు, సవరణలు తెలియజేశారు. తదుపరి వివిధ అధికారిక వాటాదారుల సూచనల ఆధారంగా కొన్ని సవరణలు కూడా జరిగాయి. భారత రాజ్యాంగాన్ని 2 ఏండ్ల 11 నెలల, 18 రోజుల్లో తయారు చేయడం జరిగింది. రాజ్యాంగ సభ 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశం అయ్యింది. ఇందులో 114 రోజులు రాజ్యాంగ రాతప్రతిపై చర్చకు వెచ్చించారు. రాతప్రతిలో 7,635 సవరణలు ప్రతిపాదించగా, అందులో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది. భారత రాజ్యాంగాన్ని 26 నవంబర్ 1949న సభలో ఆమోదించారు. 24 జనవరి 1950న 284 మంది రాజ్యాంగ సభ్యులు చిరు జల్లు పడుతున్న శుభవేళ సంతకాలు చేసారు. 26 జనవరి 1950 రోజున భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన వేళ మనం గణతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఏట ఒక పరమ పవిత్ర పర్వదినంగా, ఘనంగా నిర్వహించుకుంటున్నాం. ఆ రోజున భారత రాజ్యాంగ సభ రద్దయి, తాత్కాలిక పార్లమెంట్‌గా మారింది. 1952లో జరిగిన తొలి సాధారణ ఎన్నికల్లో కొత్త పార్లమెంట్ ఏర్పడింది. స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని తయారు చేయడానికి ఒక రాజ్యాంగ సభ లేక రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. ఈ సభలో రాష్ట్ర శాసనసభల ద్వారా ఎన్నికైన సభ్యులు 292, భారత్ సంస్థానాల నుండి ఎన్నికైన సభ్యులు 93 మంది, ఛీఫ్ కమీషనర్ ప్రావిన్సుల ప్రతినిధులు నలుగురు కలిపి మొత్తం 389 మంది ఉన్నారు. రాజ్యాంగ సభ తొలి సమావేశం పార్లమెంట్ భవనంలో 09 డిసెంబర్ 1946న జరిగింది. జవహర్ లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య కృపలానీ, డా రాజేంద్రా ప్రసాద్?, సరోజినీ నాయుడు, బి ఆర్ అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామరాజు మొదలైన సభ్యులు ఉన్నారు. రాజ్యాంగ రాతప్రతిని తయారు చేయడానికి బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన డాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేసారు. భారత రాజ్యాంగంలో అవతారిక, ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలు, కార్యనిర్వాహక వ్యవస్థ (ప్రభుత్వం, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రి మండలి), శాసన వ్యవస్థ (పార్లమెంట్, ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు, జిల్లా కోర్టు), రాష్ట్రాలు (శాసన సభ, శాసన మండలి, గవర్నర్, ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం), ఎన్నికల వ్యవస్థ (రాజకీయ పార్టీలు, లోకసభ, రాజ్యసభ, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, రాష్ట్ర పార్టీలు, రాష్ట్ర శాసన సభ, రాష్ట్ర శాసన మండలి, స్థానిక సంస్థల ఎన్నికలు) లాంటివి పొందుపరుచబడ్డాయి. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగం సగర్వంగా నిలుస్తున్నది. ఇందులో అవతారిక, 448 అధికరణాలు, 12 షెడ్యూళ్ళతో కూడిన మహా గ్రంథం మన రాజ్యాంగం. మొదట్లో అవతారికలా భారత దేశాన్ని సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా పేర్కొన్నారు. తదుపరి జరిగిన 42వ రాజ్యాంగ సమరణ ద్వారా సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా మార్చారు. నేటికి భారత రాజ్యాంగంలో మొత్తం 106 సవరణలు జరిగాయి. మొదటి రాజ్యాంగ సవరణ 1951లో జరుగగా, 106వ రాజ్యాంగ సవరణగా "నారీ శక్తి వందన్ చట్టం(చట్ట సభల్లో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లు)" 2023లో జరిగింది. ఈ రోజు వేదికగా ప్రవేశిక పఠనం, విద్యా కార్యక్రమాలు, డాక్టర్ అంబెద్కర్‌కు నివాళులు, అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు జరగడం పరిపాటిగా మారింది. జాతీయ గుర్తింపును బలోపేతం చేయడం, చట్టపరమైన చైతన్యం, చట్ట పాలన, చారిత్రక వారసత్వం, పౌరుల భాగస్వామ్యం కోరడం, రాజ్యాంగ రూపకర్తల్ని గుర్తు చేసుకోవడం లాంటి కారణాలతో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. భారత రాజ్యాంగం దేశ ప్రజలకు శాంతి, సమైక్యత, సంపద, సౌభాగ్యాలను అందించే మహా గ్రంథంగా మనకు మార్గనిర్దేశనం చేస్తున్నది. సమయానుకూలంగా, ప్రాధాన్యతాక్రమంలో భారత రాజ్యాంగంలో సవరణలు చేస్తున్నాం. రాజ్యాంగం గురించి తెలుసుకోవడం మాత్రమే ముఖ్యం కాదని, దానిని తూచా తప్పకుండా పాటించాలనా మరిచిపోరాదు. రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తే భరతమాత పౌరులుగా జీవించే హక్కును కోల్పోతారు. భారతీయులకు పరమ పవిత్ర జీవన గ్రంథంగా భారత రాజ్యాంగం సదా పూజించబడాలి, ఆచరణ మార్గం చూపాలి.

# చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య



సనాతన సాంప్రదాయాలకు, ప్రాచీన సంస్కృతికి అనాదిగా ఆలవాలమైన భారత దేశంతో చేనేత విడదీయలేని బంధం అనుబంధం, సంబంధం కలిగి ఉంది. భారతీయత సాంస్కృతిక కళలలో ముఖ్యమైనదై, వారసత్వానికి ప్రతీక అయిన చేనేత కళ దేశానికి గర్వకారణం. భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేతనే ఊపిరిగా జీవించి, చేనేత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడి, వ్యవసాయ రంగం తర్వాత చేనేతకు గుర్తింపు తెచ్చిన చిత్తశుద్ధి గల జాతీయ నేత ప్రగడ కోటయ్య. ఆయన భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఉత్తమ పార్లమెంటే రియన్. చేనేత ఉద్యమానికి నాయకుడు. జాతీయ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తునే, చేనేత పరిశ్రమ రక్షణ కోసం పోరాడిన యోధుడు ప్రగడ కోటయ్య. ఎన్.జి.రంగా అడుగు "జాడలలో నడిచి మహాత్మా గాంధీ ఆశీస్సులతో జాతీయ చేనేత కాంగ్రెస్ స్థాపించి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. చేనేత కార్మికులకు ప్రయోజనం కలిగించేందుకు సహకార సంఘాలు ఒక మార్గంగా సూచించారు. మగ్గంతో బట్టలు నేసే కుటుంబంలో పుట్టి పెరిగిన కోటయ్య దేశవ్యాప్త చేనేత కార్మికుల ప్రయోజనాలే లక్ష్యంగా కొన ఊపిరి వరకు నిరంతరం శ్రమించారు. చేనేతరంగంతో పాటు రైతులు, జిన్నింగ్, స్పిన్నింగ్, కాంపోజిట్ మిల్లులపై ఆమూలాగ్రం అధ్యయనం చేసిన పరిశోధనా విద్యార్థి కోటయ్య. గుంటూరు జిల్లా నిడుబ్రోలులో ప్రగడ వీర భద్రుడు, కోటమ్మ దంపతులకు 1915 జూలై 26న కోటయ్య జన్మించారు. 1931లో ఎస్ఎస్ఎల్సీ స్కూలు ఫైనల్ ఉత్తీర్ణత సాధించి, కొంత కాలం బాపట్ల తాలూకా బోర్డులో ఉపాధ్యాయుడుగా పని చేశారు. మద్రాస్ టెక్స్టైల్స్ ఇన్స్టిట్యూట్ లో చదివి అక్కడ సూప ర్వైజర్గా పనిచేసారు. 1935లో ఏర్పడిన మద్రాసు రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘంలో ప్రొడక్షన్ ఇన్చార్జిగా ఉద్యోగంలో చేరి సర్కారు జిల్లాల్లో ప్రాథమిక చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసేందుకు విశేషంగా కృషి చేసారు. 1939లో జరిగిన మద్రాసు రాష్ట్ర కేంద్ర చేనేత సహకార సంఘం ఎన్నికల్లో డైరెక్టర్లుగా చేనేత నాయకులు ఎన్నికయ్యేలా కోటయ్య పథకం రచించి కృతకృత్యులయ్యారు. 1941లో బ్రిటిష్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేనేతరంగం స్థితిగతులను అధ్యయనం చేసేందుకు థామస్ కమిటీని నియమించగా, కమిటీని కోటయ్య గుంటూరు జిల్లాకు ఆహ్వానించారు. వంద పేజీల మెమొరాండాన్ని ఆ కమిటీకి అందజేశారు. 1942లో చెన్న రాష్ట్ర చేనేత పారిశ్రామిక సంఘాన్ని చైతన్య వంతంగా చేసేందుకు దావెర్ల రమాకాంతరావు అధ్యక్షులుగా, కోటయ్య ప్రధాన కార్యదర్శిగా కృషి చేశారు. నూలు కొరతను అధిగమిం చేందుకు నూలు ధరల స్థిరీకరణ కోసం చేనేత రక్షణ యాత్రలు నడిపారు. చేనేత పారిశ్రామికులకు చాలినంత నూలు సరఫరా చేయాలని, నూలు ధరలు అదుపులో పెట్టాలని, నూలు ఎగుమతులు ఆపాలని నినదిస్తూ కోటయ్య ఆందోళనలు చేపట్టారు. అన్ని జిల్లాల్లో ఆకలియాత్రలు, సత్యాగ్రహాలు పెద్దఎత్తున చేపట్టారు. మద్రాసు నగరంలో 1950 ఏప్రిల్ 16 నుంచి జూన్ 30 వరకు 75 రోజుల పాటు కోటయ్య సత్యాగ్రహం నడిపారు. దాదాపు పది వేల మంది చేనేత కార్మికులు ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నారు. 75 రోజుల అనంతరం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి హరేకృష్ణ మెహతాబ్ మద్రాసు వచ్చారు. చేనేత కాంగ్రెస్ నాయకులతో చర్చలు జరిపారు. మంత్రి ఇచ్చిన హామీలతో సత్యాగ్రహాన్ని విరమించారు.1952 మద్రాసు శాసనసభ ఎన్నికల్లో కిసాన్ మద్దూర్ ప్రజాపార్టీ అభ్యర్థిగా కోటయ్య చీరాల నియోజ చేనేత వర్గాల ప్రయోజనాలకోసం రేపల్లెలో సత్యాగ్రహం చేపట్టారు. ఫలితంగా కోటయ్య జైలు శిక్ష అనుభవించాల్సివచ్చింది. రెండున్నర దశాబ్దాలు చట్టసభల్లో సభ్యుడిగా ఉన్న కోటయ్య చేనేతే తన శ్వాస ధ్యాస అన్నట్లుగా జీవించారు. చట్టసభల్లో, బయట వేదికలపై చేనేత వస్త్ర రంగం గురించి ప్రపసంగిస్తుంటే ప్రతి ఒక్కరూ ఆసక్తిగా వినేవారు. కోటయ్య డిమాండ్లు, ప్రతి పాదనలకు భారతదేశ వ్యాప్తంగా ఉన్న చేనేత పారిశ్రామిక వర్గానికి చెందినది అయినందున ప్రతి సభ్యుడూ మద్దతు పలుకుతూ వచ్చారు. చేనేత కార్మికవర్గ ప్రయోజనాల కోసం నిరంతరం అప్రమత్తతతో ఉంటూ వచ్చారు. చేనేతకు సంబంధించి ప్రభుత్వం ఏ నిర్ణయం చేయాలన్నా కోటయ్యను సంప్రదించే చేసేది. 1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ప్రకాశం పంతులు స్థాపించిన కృషీకార్ లోక్ పార్టీ ద్వారా శాసన సభ్యునిగా అఖండ విజయం సాధించి, సాధారణ ఎన్నికలలో చీరాల నుంచి శాసన సభ్యునిగా, 1957 నుంచి 1972 వరకు ఎమ్మెల్యేగా, 1974 నుంచి 1980 వరకు ఎమ్మెల్సీగా ఉన్నారు. అనంతరం 1990 నుంచి 1995లో మరణించేంత వరకు రాజ్యసభ సభ్యునిగా ఉన్నారు. 1974 నుంచి 1978 వరకు పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పని చేసారు. 1945లో ఏర్పడిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ వీవర్స్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. నిరంతరం ప్రజాజీవితం గడిపిన కోటయ్య అనారోగ్యం కారణంగా 1995 నవంబర్ 26న మరణించారు. 70వ జన్మదినం సందర్భంగా చీరాలలో జరిగిన సభలో ఆనాటి ఉత్తరప్రదేశ్ గవర్నర్ బెజవాడ గోపాలరెడ్డి, కోటయ్య గారికి 'ప్రజాబందు' బిరుదు నిచ్చి సత్కరించారు.

కోటయ్య మరణాంతరం రాష్ట్ర ప్రభుత్వం వెంకటగిరిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థకు ప్రగడ కోటయ్య పేరు పెట్టడం జరిగింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు సమర్పించండి



పెద్దపల్లి, నవంబర్ 25(వుదయం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులను డిసెంబర్ 31 లోపు పూర్తిచేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో ఎస్సీ విద్యార్థుల ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో 5 నుంచి 10వ తరగతి చదివే ఎస్సీ విద్యార్థులకు, అలాగే ప్రైవేట్ పాఠశాలలో 9, 10వ తరగతి చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఈ స్కాలర్‌షిప్‌ను అందిస్తుందని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఎస్సీ విద్యార్థికి ఈ ప్రయోజనం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల హెడ్మాస్టర్లతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్కాలర్‌షిప్ వివరాలను తెలియజేస్తూ, 5 నుంచి 8వ తరగతి ఎస్సీ బాలికలకు సంవత్సరానికి రూ. 1500, బాలురకు రూ. 1000, 9, 10వ తరగతి బాలబాలికలకు రూ. 3500 చొప్పున స్కాలర్‌షిప్ లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.
అందుబాటులో ఉన్న బృందాలుగా విడిపోయి, వెంటనే దరఖాస్తులు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. స్కాలర్‌షిప్ దరఖాస్తు చేసుకోని ఎస్సీ విద్యార్థులకు తక్షణమే సమాచారం అందించి https://telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల దరఖాస్తు హార్డ్ కాపీలను వారి బయోమెట్రిక్ అథెంటికేషన్ పూర్తిచేసి, ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. సకాలంలో దరఖాస్తు చేసుకోకపోతే విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుందనే విషయాన్ని పరిగణలోకి తీసుకుని, ఈ పనిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో డిసెంబర్ 31 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, హెచ్.డబ్ల్యూ.ఓలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎన్.జి.వో.ల సంఘం ఆధ్వర్యంలో గర్భాశయ క్యాన్సర్ అవగాహన సదస్సు!

**ఉద్యోగుల సంక్షేమానికి ఎన్.జి.వో.ల సంఘం కట్టుబడి ఉంది: శ్రీ మారెం జగదీశ్వర్, డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్)**



హైదరాబాద్ ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు శ్రీ విక్రమ్ కుమార్ మరియు కార్యదర్శి శ్రీ కుర్రాడి శ్రీనివాస్ నాయకత్వంలో ఈ రోజు హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల కోసం క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో గర్భాశయ క్యాన్సర్ అవగాహన మరియు స్క్రీనింగ్ శిబిరంను విజయవంతంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని కేడర్లకు చెందిన వందలాది మంది మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనేక మంది ఉద్యోగులకు ప్రాథమిక పరీక్షలు మరియు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ ఆసుపత్రి నుండి డా. సూర్యశ్రీ (ఆసుపత్రి తనిఖీలు మరియు సేవలు, (ప్రోగ్రామింగ్ ఆఫీసర్), డా. సౌజన్య, డా. స్వాతి, డా. సంకల్ప ఉద్యోగులకు క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను గుర్తించడంపై వివరంగా అవగాహన కల్పించారు. ప్రముఖుల ప్రసంగాలుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మారెం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. ఎం. హుస్సేని (ముజీబ్), అసోసియేట్ అధ్యక్షులు శ్రీ కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి శ్రీ ఎం. సత్యనారాయణ గౌడ్, డా. సూర్యశ్రీ మరియు డిప్యూటీ డైరెక్టర్, ట్రెజరీస్ డిపార్ట్‌మెంట్ శ్రీమతి వసుంధర పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు శ్రీ విక్రమ్ కుమార్ మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా యూనియన్ క్యాన్సర్ అవగాహన శిబిరాలను నిర్వహిస్తోందని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఇంటి పనులు పూర్తి చేసుకుని కార్యాలయానికి వచ్చి, ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో పనిచేయడం వలన వైద్య పరీక్షలకు తగిన సమయాన్ని కేటాయించలేకపోతున్నారని, అందుకే యూనియన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. శిబిరం నిర్వహణకు అనుమతినిచ్చి, పూర్తి సహాయ సహకారాలు అందించిన శ్రీ జగదీశ్వర్ మరియు డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) గారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డా. ఎస్. ఎం. హుస్సేని (ముజీబ్) మాట్లాడుతూ, మహిళా ఉద్యోగులలో క్యాన్సర్ కేసులు ఆందోళనకరమైన స్థాయిలో పెరుగుతున్నాయని, ఈ విషయంలో ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగుల సంక్షేమానికి టీఎన్జీఓస్ యూనియన్ కట్టుబడి ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన శిబిరాల నిర్వహణకు సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్యాన్సర్ చికిత్సలో ప్రారంభ దశలో గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రతి మహిళా ఉద్యోగి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ముందుగానే నివారించవచ్చని పిలుపునిచ్చారు. మహిళా ఉద్యోగుల ఆరోగ్యం పట్ల



సంఘం యొక్క చిత్తశుద్ధిని ఆయన పునరుద్ఘాటించారు. శ్రీ మారెం జగదీశ్వర్ గారు ఈ అవగాహన శిబిరాన్ని నిర్వహించిన జిల్లా యూనియన్‌ను అభినందించారు. మహిళా ఉద్యోగులు కుటుంబ బాధ్యతలను, కార్యాలయ పనిని సమర్థవంతంగా నిర్వహిస్తున్నందున వారి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ఈ శిబిరాలు ఉద్యోగుల శ్రేయస్సు కోసమేనని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మహిళల్లో అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. నివారణ, చికిత్స కంటే ఉత్తమమని ఆయన ఉద్ఘాటించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా మనం ఆరోగ్యంగా ఉంటేనే, ప్రజలకు సమర్థవంతంగా సేవ చేయగలమని చెప్పారు. అందుకే, ప్రతి ఉద్యోగి తమ ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా యూనియన్ ఈ దిశగా చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీ కె.ఆర్. రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీమతి గీత, శ్రీ ఖాలేద్ అహ్మద్, శంకర్, వైదిక్ శేస్త్ర, శ్రీధర్, ముఖీం ఖురేషి, యూనియన్ (సిటీ) అధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి హరికృష్ణ, సెంట్రల్ యూనియన్ ప్రతినిధులు శ్రీమతి శైలజ, శ్రీమతి గీత, నాగిరెడ్డి, యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు శ్రీ రాజు, శ్రీ నరేందర్,
శ్రీమతి శ్రీదేవి, కుమారి సాహితి, కాంత కుమారి, శ్రీ మొహమ్మద్ వహీద్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 25(వుదయం జిల్లా ప్రతినిధి):జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు జిల్లా ప్రజల ఆకాంక్ష అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మంగళవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో రూ.3.40 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అధునాతన సిటీ స్కాన్ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన జిల్లాతో పాటు పొరుగున ఉన్న సిరొంచ ప్రాంతం నుండి కూడా ప్రజలు వైద్య సేవల కోసం ఇక్కడికి వస్తున్నారని, ఏదేని ప్రమాదం జరిగితే ప్రజలు వైద్య సేవలకు సుదూర ప్రాంతాలకు సిటీ స్కాన్ సేవలకు వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. ఇప్పటి వరకు సిటీ స్కాన్ పరీక్షల కోసం ప్రజలు వరంగల్, హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ అవసరం పూర్తిగా తీరిందన్నారు. జిల్లా ఆసుపత్రిలోనే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. ఆసుపత్రిలో ఇప్పటికే వెంటిలేటర్లు, సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు చేశామని, త్వరలో ఎంఆర్ఐ యంత్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రికి 203 పోస్టులు మంజూరు చేయించామని, అవసరమైన వైద్య సిబ్బంది నియామకానికి కూడా కృషి చేస్తున్నామన్నారు. గతంలో నెలకు 50 నుండి 100 వరకు మాత్రమే ప్రసవాలు జరిగేవని, నేడు అవి 800 వరకు పెరిగాయని తెలిపారు. అన్ని విభాగాల్లో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని, ఇంకా అవసరమైన వైద్యుల నియామకానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఈసీఐఎల్ సీఎస్ఆర్ నిధులతో సీమెన్స్ సంస్థ ద్వారా అత్యాధునిక సిటీ స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై ప్రజలు స్కానింగ్ సేవల కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లా ఆసుపత్రిలోనే నాణ్యమైన సేవలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి, సూపరిటెండెంట్ డా రాజేంద్ర ప్రసాద్,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# నూతన రోడ్ల నిర్మాణం కొరకు ఆకారపు అరుణ్ పటేల్ కృషి

హబ్సిగూడ ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): హబ్సిగూడ 8వ డివిజన్ మధురానగర్ గణేష్ నగర్ వాసవి నగర్ వెంకట్ రెడ్డి నగర్ కాలనీ లో గత కొంత కాలంగా పురాతన రోడ్ల మరియు గుంతలతో ప్రజలు ఇబంది పడుతున్న సందర్భంగా ఆ సమస్యను పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో నూతన రోడ్లు నిర్మించాలని స్థానిక ఎ ఈ సాయి కిరణ్, సూపర్వైజర్ రమేష్ రాథోడ్ తో మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పర్యటించి,సీసీ రోడ్డు పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం లో బస్తి వాసులు మధురానగర్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నరసింహ యాదవ్, ప్రధాన కార్యదర్శి జగదీష్ అశోక్ రెడ్డి,వెంక రెడ్డి నగర్ యా కాంత్ రవీందర్, వేణు, శోభన్,శారద,ఆకుల సురేష్ రఘు, పటేల్



వాసవి నగర్ స్థానికులు కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, కిషోర్,సింగజోగి ప్రకాష్, సింగజోగి కుమార్, రాజేష్, ఫైమతుల్లా,నారాయణరెడ్డి, సిద్ధులు, గణేష్, సంతోష్, శిరీష,వెంకటేష్,రామ్ రెడ్డి, నగర్ వాసులు ప్రధాన కార్యదర్శి రాకేష్ భాను, రాములు, నవీన్,వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు కృత్రిమ గర్భధారణ



నిజాంసాగర్, నవంబర్ 25(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో మంగళవారం గోపాలమిత్ర కె.సిద్ధు పశువులకు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఎదకు వచ్చినప్పుడు పాడి రైతులు తమను సంప్రదిస్తే వాటికి కృత్రిమ గర్భాధారణ ఇంజక్షన్ వేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న తమతో వెట్టి చాకిరి చేయించుకుంటూ తమకు నెలసరి వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని, ఫలితంగా తాము ఇతరుల వద్ద అప్పులు చేయవలసిన పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి తమకు నెలసరి వేతనాలు సక్రమంగా అందించి తమను ఆదుకోవాలని ఆయన కోరారు.

# మహిళలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికే వడ్డీ లేని రుణాలు

**గజ్వేల్ లో 6 మండలాలకు 3718 స్వయం సహాయక సంఘాలకు 3 కోట్ల 99 లక్షలు వడ్డీలేని రుణాల పంపిణీ**

**భవిష్యత్తు లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ హైమావతి**



సిద్దిపేట ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి భాగంగా మంగళవారం గజ్వేల్ నియోజకవర్గం ఐఓసి లో గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో 6 మండలాలకు 3718 స్వయం సహాయక సంఘాలకు 3 కోట్ల 99 లక్షలు వడ్డీలేని రుణాల పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ చీరలు ధరించి వచ్చిన మహిళలను చూస్తూ ఆనందం వ్యక్తం చేశారు. నేను కలెక్టర్ గా విధుల్లో చేరిన తర్వాత మహిళలతో చాలా సార్లు సమావేశం కావడం జరిగిందనీ ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ, రేషన్ కార్డు పంపిణీ, ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీలేని రుణాల పంపిణీ ఇతర కార్యక్రమాల్లో మహిళాలుందరిని కలుసుకోవడం సంతోషంగా ఉంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు డిసెంబర్ 2023 నుండి ఆగస్టు 2024 వరకు గల 28 కోట్ల 97 లక్షలు వడ్డీలేని రుణాలు పంపిణీ సెప్టెంబర్ 2024 నుండి సెప్టెంబర్ 20 25 వరకు 15 కోట్ల 59 లక్షల వడ్డీలేని రుణాల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ 199624 చీరల పంపిణీ చేశాం అన్నారు. జిల్లాలో రేషన్ కార్డు సంబంధించి 26721 కొత్త రేషన్ కార్డులు 74386 సభ్యుల చేర్చడం జరిగిందని 446.32 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు 11201 ఇండ్లకు 9090 ఇండ్లకు 129 కోట్ల 63 లక్షలు లబ్ధిదారులకు అకౌంట్ లో జమచేసాం అని తెలిపారు. జిల్లాలో మహాలక్ష్మి 179791 గ్యాస్ కనెక్షన్ వారికి 22 కోట్ల 83 లక్షలు గ్యాస్ సబ్సిడీ అందజేశం అన్నారు. జిల్లాలో గృహ జ్యోతి పథకం లో 200 యూనిట్లు ఉచిత విద్యుత్ గాను 206125 గృహాలకు 97కోట్ల 97 లక్షలు ప్రభుత్వం అందజేసింది



అన్నారు. జిల్లాలో రైతు భరోసా లో 320379 రైతుల ఖాతాల్లో 355 కోట్ల 68 లక్షలు రైతుల అకౌంట్లో జమ చేశాం. జిల్లాలో ఉచిత బస్సు సౌకర్యం 7కోట్ల 20 లక్షల మంది మహిళలు ప్రయాణించిన వారికి గాను 240కోట్ల 87 లక్షలు ప్రభుత్వం భరించింది. ప్రభుత్వ ఇచ్చిన గ్యారెంటీలు అందరూ లబ్ది పొంది భవిష్యత్తు లో ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఒక ఎంటర్ ప్రైజెస్ కింద అభివృధి చెందాలని తెలిపారు. మహిళలు అందరూ స్వయం సహాయక సంఘాలు కలసి మెలిసి సంక్షేమ ఫలాలు పొంది అందరూ లబ్ది చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రకళ, అడిషనల్ డిఆర్డిఓ సుధీర్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు రేణుక, మండల సమాఖ్య అధ్యక్షులు, పలు మార్కెట్ కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

లక్షెట్టిపేట, నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) :రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ పథకంలో భాగంగా మంగళవారం లక్షెట్టిపేట పట్టణంలోని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, తహసిల్దార్ దిలీప్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళల అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి



అధికారులతో కలిసి చెక్కును అందజేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.
దండేపల్లి మండలంలో మహిళల నిర్వహణలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గంలోని 1 వేయి 618 స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 43 లక్షల 61 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, ఎంపీడీఓ సరోజ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షుడు పింగళి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేల రాజు, ఏఎంసీ డైరెక్టర్ రవీందర్ రావు, నాయకులు కందుల మోహన్, గుత్తికొండ శ్రీధర్, నవాబ్ ఖాన్, చిన్న రమేష్, సీసీ లచ్చన్న, మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వాహనదారులు నియమ నిబంధనల పాటించాలి

నిజాంసాగర్, నవంబర్ 25(వుదయం ప్రతినిధి): వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమ నిబంధనలు పాటించాలని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ సూచించారు. ఆయన మంగళవారం నిజాంసాగర్ ప్రధాన రహదారిపై తన పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ కార్లు నడిపేవారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. తల్లితండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని,



వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం

అనుకోని ప్రమాదం సంభవిస్తే వాహన యజమానితో పాటు పిల్లలపై సైతం కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. దృవపత్రాలు లేకుండా వాహనాలను రోడ్డుపైకి తీసుకురాకూడదని సూచించారు.

# సిద్దారంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్

సత్తుపల్లి నవంబర్ 25 (వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇందరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామంలో సత్తుపల్లి తాసిల్దార్ సత్యనారాయణ, జిపిఓ పద్మావతి, గ్రామ సెక్రెటరీ యాకూబ్ పాషా, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఈ కార్యక్రమంలో సిద్ధారం గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు మట్ట చెన్నారావు, గోళ్ళమూడి మధుబాబు,గోళ్ళమూడి కృష్ణయ్య, గుత్తు వసంతరావు, మరిడి రామారావు, సున్నం వెంకటేశ్వరరావు, ప్రసాద్, తోటకూరి లక్ష్మణరావు, మరియు స్వయం సహాయక మహిళా సంఘాల నాయకులు కృష్ణకుమారి,సమ్మక్క, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది

❖ బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్



బెల్లంపల్లి, నవంబర్ 25, (వుదయం ప్రతినిధి): మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీలో భాగంగా మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి నినాదంతో వ్యాపార రంగంలో మహిళలను ప్రోత్సహిస్తూ వ్యాపారాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా బలంగా ఉండాలని, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో మహిళ ఆర్థిక ప్రగతిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని 2 వేల 671 స్వయం సహాయక సంఘాలకు 2 కోట్ల 31 లక్షల 12 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం

- ♦ బ్యాటరీ సైకిల్, ట్రై సైకిల్, వీల్ చైర్ పంపిణీ.
- ♦ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



రాయపర్తి నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల విస్తృతస్థాయి సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై స్థానిక సంస్థ ఎన్నికలలో గ్రామాల ఇన్చార్జి సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని పార్టీ కార్యకర్తల సైనికులకు పనిచేయాలని పిలుపునిచ్చారు.సోమవారంమండలంమైలారంగ్రామంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలోమండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అభాగ్యులు అయిన 50 మంది వికలాంగులు, వృద్ధులు లకు బ్యాటరీ సైకిల్ లు, ట్రై సైకిల్ లు, వీల్ చైర్"లి లను రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ



అలంపూర్ నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలంలోని శాంతినగర్ గ్రామం భవాని ఫంక్షన్ హాల్ నందు మంగళవారం రోజు ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ నుండి విడుదలైన కుట్టుమిషన్ లను రాష్ట్రస్థాయి ముఖ్య అతిథులు తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల కొత్వాల్ రాష్ట్ర వాక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు ముస్లిం సోదరి మనులకు ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆ కుట్టు మిషన్లను ముస్లిం మహిళలకు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మహిళలల బ్యాంకు ఖాతాలో నెల నెల 2500 వేల రూపాయలను వేస్తామని ఇంతవరకు వేయలేదు, సబ్సిడీ కింద గ్యాస్ అమౌంట్ కూడా ఇంతవరకు బ్యాంకు ఖాతాలో వెయ్యలేదు, కళ్యాణి లక్ష్మి షాది ముబారక్ కు అర్హులైన ఆడపడుచులకు తులం బంగారం మొదలగు ఆరు గ్యారెంటీల పొం దుపరిచిన పథకాలను ప్రభుత్వ ఏర్పడి రెండు సంవత్సరాల అవుతున్న ఇప్పటి వ రకు మహిళలకు అందాల్సిన పథకాలను అందేటట్టు తగు చర్యలు తీసుకోవాలని పై అధికారులను రాష్ట్రస్థాయి ప్రజా ప్రతినిధు లను ఎమ్మెల్యే కోరారు అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కుట్టు మిషన్లను ముస్లిం మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, ముస్లిం మహిళలకు ఒక అన్నగా ఒక త మ్ముడిగా అండగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మీకు రావాల్సిన పథకాలైన నిధులైన మీకు అందుబాటులో లేదా అందజేయడంలో నా యొక్క బాధ్య తగా భావిస్తానని అల్లంపూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తానని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్త లు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# మండల వాసవి క్లబ్ అధ్యక్షులుగా ఆలంపల్లి కృష్ణ



వెల్దండ నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): వెల్దండ మండల వాసవి క్లబ్ నూతన అధ్యక్షులుగా మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన ఆలంపల్లి కృష్ణ. ఎన్నికయ్యారు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చురామకృష్ణ , 2026 గవర్నర్ కల్మిచర్ల రమేష్ ,చార్టెడ్ ప్రెసిడెంట్ పూరి రమేష్ సమక్షంలో ఎన్నుకున్నారు మండల వాసవి క్లబ్ అధ్యక్షులుగా ఆలంపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పూరి అనిల్, కోశాధికారిగా కాశం అరవింద్ వనిత క్లబ్ అధ్యక్షు రాలు ఆలంపల్లి అనిత, ప్రధాన కార్యదర్శి పూరి లక్ష్మి, కోశాధికారి కాసం శ్రీదేవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రచార కార్యదర్శి మిరియాల రాజయ్య, వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, మాజీ ఆర్సి సాతాపూర్ మల్లేష్, మాజీ ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఆలంపల్లి కృష్ణ మాట్లాడుతూ రాబోయే కొత్త సంవత్సరంలో వాసవి క్లబ్ ద్వారా మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు

# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో ఆడనున్న స్లేట్ పాఠశాల విద్యార్థి



జన్నారం,నవంబర్ 25(వుదయం విలేకరి) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లాలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన జోనల్ స్థాయి క్రికెట్ టోర్నీలో స్లేట్ పాఠశాలకు చెందిన విద్యార్థి పవార్ సాయి తేజ అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడని పాఠశాల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. జిల్లాస్థాయి క్రికెట్ పోటీలలో అండర్ 17 విభాగంలో బ్యాటింగ్,బౌలింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. చదువుతో పాటు క్రీడలలో కూడా అసాధారణ ప్రతిభ చూపుతున్న పవార్ సాయి తేజను స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, ప్రిన్సిపల్స్ శిరిన్, శ్రీదేవి,పిఈటీ లు బానోత్ సంతోష్, మంతెన నాగేష్, జోష్నా, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద అయ్యప్ప స్వాములు పూజలు



ఖానాపురం, నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి ప్రక్కన హనుమాన్ బస్టాండ్ సమీపంలోని హనుమాన్ విగ్రహం వద్ద అయ్యప్ప స్వాములు మంగళవారాన్ని పురస్కరించుకొని ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రి రామస్వామి, కొత్తపెల్లి వెంకటేశ్వర్లు, అయ్యప్ప స్వాములు పోనుగోటి యుగంధర్ స్వామి, తుడి కుమార్ స్వామి, తరాల నరేష్ స్వామి, కేసోజు మధుస్వామి, మహేందర్ స్వామి, రముస్వామి, రమేష్ స్వామి, రిత్విక్ స్వామి, శ్రీనుస్వామి, కేశవులుస్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఐసి నెంబర్ అన్నమనేని



ఖానాపురం, నవంబర్ 25 (వుదయం ప్రతినిధి):మండలంలోని దబీర్ పేట గ్రామంలోని సొసైటీ పరిధిలోని కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ పిఐసి నెంబర్ అన్నమనేని రవీందర్ రావు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని సొసైటీ ద్వారా ప్రభుత్వ మద్దతు ధరతోపాటు 500 రూపాయల బోనస్ తో కలిపి సన్న వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని తెలుపుతూ, ప్రభుత్వము ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2389, కామన్ గ్రేడ్ వరి ధాన్యానికి 2369 రూపాయలు నిర్ణయించిందని మండల రైతులకు పిఐసి నెంబర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో ఆంజనేయులు, స్టాఫ్ అసిస్టెంట్ మెరుగు రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు భాషబోయిన రవి, నాయకులు నీలం రాజు, అన్నమనేని దేవేందర్ రావు, సిద్ధబోయిన పాపయ్య, ఈసం నరసయ్య, తాటి పుల్లయ్య, గంధం కార్తీక్, దానసరి సురేష్, ఈసం సుమన్, పేరబోయిన కుమార్, మధుకర్, బొల్లు రాజమౌళి, ఈక సాంబయ్య, బానోత్ హస్నా, ఈక ప్రశాంత్, సంగెం అనీష్, ఈక కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలు

➢ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): మండలం ఊకల్ గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల 90 మంది విద్యార్థులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్ లను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయుల చేత విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులను పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ వలన ప్రోత్సహించాలని, ప్రభుత్వ పాఠశాలలకు తన సొంత ఆర్థిక సాయంతో విద్యార్థులకు అందించాలని దృఢ సంకల్పంతో పనిచేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శిరీష, రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మాజీ ఎంపీపీ,నాగపూరి రాంబాబు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, కృష్ణ మూర్తి అయ్యగారు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్ ,మండల పార్టీ నాయకులు బొమ్మినేని సురేందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి,చందు రామ్, దళిత రత్న పోలేపాక బిక్షపతి, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్ , విద్యార్థులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్లను సరి చేయడంలో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం

- ♦ గ్రామపంచాయతీ నుంచి వినతిపత్రం ఇచ్చిన విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే.
- ♦ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రవి.



ఖానాపురం నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): మండలంలోని దబీర్ పేట గ్రామంలోని విద్యుత్ వైర్లు త్రిఫేస్ మోటార్లకు వెళ్లే లైన్, గ్రామానికి సప్లై అయ్యే సింగిల్ ఫేస్ లైన్లు ఒకే స్తంభాలకు నుంచి కరెంటు సరఫరా చేయడంతో సింగల్ ఫేస్ లైను వైర్లు లూజూయి గాలి దుమారానికి వేలాడుతూ విద్యుత్కు పలుమార్లు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ మంగమ్మకు అక్టోబర్ 25న మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ద్వారా తీర్మానం చేసి గ్రామస్తుల సంతకాలు చేసిన లెటర్ ను అందజేసి నెల రోజులు కావస్తున్న నేటి వరకు లూజూయి లైన్లు రిపేరు చేయడంలో ఎలాంటి స్పందనలేదని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భాషబోయిన రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైర్లు లూజూయి గాలి దుమారానికి సింగల్ ఫేస్ వైర్లు, త్రీఫేస్ వైర్లు ఒకదానికి ఒకటి ఆనుకొని షార్ట్ సర్క్యూట్ అవ్వడం గ్రామంలోని పలువురి ఇండ్లలో ఉన్న టీవీలు ఫ్రిజ్లు ఫ్యాన్లు తదితర వస్తువులు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోతున్నాయని పలుమార్లు ఏఈకి తెలిపినట్లు ఆయన తెలుపుతూ, గ్రామపంచాయతీ కార్యదర్శి అంబాటి వరుణ్ కుమార్ ద్వారా ఇట్టి విషయాన్ని గ్రామపంచాయతీ లెటర్ ప్యాడ్ పై రాతపూర్వకంగా రాయించి గ్రామస్తుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ఏఈకి తమ కార్యాలయంలో అందజేసిన నేటి వరకు విద్యుత్ శాఖ అధికారులలో ఎలాంటి చలనం లేకపోవడం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలుపుతూ, విద్యుత్ అధికారులు లూజ్ వైర్లను సరి చేయకపోతే ఒకటి రెండు రోజుల్లో ధర్నా చేయడానికి గ్రామస్తులందరూ సిద్ధమవుతున్నట్లు ఆయన విద్యుత్ శాఖ అధికారులను హెచ్చరించారు.

# బాధిత కుటుంబానికి ఎంఎస్ఎస్ ఆర్థిక సహాయం



రాయపర్తి నవంబర్ 25(వుదయం ప్రతినిధి): మండలంలోని ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బండారి రాజు బండారి రామ వారికి ఇద్దరి కూతుర్లు వారి యొక్క వయసు 11 సంవత్సరాలు, ఆరు సంవత్సరాలు, ఇంత చిన్న వయసులోనే వారి తల్లి ఆలనా పాలన లేకుండా క్యాన్సర్ అనే మహమ్మారి వారి ఇంటి కుటుంబం లోని తల్లిని కబలించింది, బండారి రాజు దివ్యాంగుడు మత్స్యకార వృత్తి చేసుకుని జీవనం సాగించేవాడు,పిల్లలను చదివించాలనే ఉద్దేశంతో హైదరాబాద్ పట్టణానికి వెళ్లి అక్కడ సోడా బండి నడుపుకుంటూ ,వారి భార్య అయిన బండారి రామ ,ఇంట్లో పాచి పని చేసుకుంటూ, పిల్లలను చదివిపిస్తూ జీవనం సాగిస్తున్నారు. వారి యొక్క జీవన ప్రయాణంలో "బ్రెస్ట్ క్యాన్సర్" అనే మహమ్మారి వారి యొక్క ఇంటి మహాలక్ష్మిని కబలిచ్చింది.క్యాన్సర్ మహమ్మారి కోసం శక్తికి మించి రాజు సోడాల బండి అమ్ముకుంటూ ఐదు లక్షల వరకు ఖర్చు చేసి బసవతారకం హాస్పిటల్ కి తీసుకెళ్లి వైద్యం చేయించిన ఫలితం లేకపోయింది. తినడానికి సరైన న్యూట్రిషన్ ఫుడ్ లేక ఆ పాచి పని చేస్తుండే ఆ తల్లి ఎంత అరణ్య రోదన అనుభవించిందో ఇంత చిన్న వయసులోనే ఎన్ని కష్టాలు అనుభవించిన దివ్యాంగుడైన రాజు కుటుంబాన్ని ముదిరాజ్ సేవాసమితి ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్ ప్రోత్సాహంతో పెసర రాజు ముదిరాజ్, తాడెం వెంకటస్వామి ముదిరాజ్ (ఎమ్మార్వో పర్వతగిరి) దండు చిరంజీవులు ముదిరాజ్, పులి సదానందం ముదిరాజ్, రామకృష్ణ ముదిరాజ్, ఓరుగంటి తిరుపతి ముదిరాజ్, తాళ్ల రవీందర్ ముదిరాజ్, జట్టబోయిన రాజేందర్ ముదిరాజ్. ముద్రబోయిన సుధాకర్ ముదిరాజ్ చెవ్వ సతీష్ ముదిరాజ్, బండారి అశోక్ ముదిరాజ్ ,ముద్రబోయిన వెంకన్న ముదిరాజ్, ముదురబోయిన కొమురయ్య ముదిరాజ్, బిక్షపతి ముదిరాజ్, భాష బోయిన నరసయ్య ముదిరాజ్, చెవ్వ యాకయ్య ముదిరాజ్, సోడెపు శ్రీనివాస్ ముదిరాజ్, కుల బాంధవులందరూ పాల్గొని వారికి 33033/– రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ముద్ర బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లల చదువును కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వారికి సహాయం అందిస్తానని తెలియజేశారు.

# బ్యాంకులలో ఏటీఎం ల వద్ద లావాదేవీలు చేసే కష్టమర్లు అప్రమత్తంగా ఉండాలి

❖ నారాయణపేట సిఐ శివశంకర్



నారాయణపేట నవంబర్ 25( వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా కేంద్రంలోని వివిధ బ్యాంకుల వద్ద, ఏటీఎం ల వద్ద ఉన్న ప్రజలను, బ్యాంకు అధికారులను సి ఐ శివ శంకర్,ఎస్ ఐ వెంకటేశ్వర్లు ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. బ్యాంకుల వద్ద కస్టమర్లు లావాదేవీలు జరిపే సమయంలో డబ్బులు డ్రా చేసుకొని ఇంటికి తీసుకెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బ్యాంకులలో, ఏటీఎంలో వద్ద ప్రతిరోజు లావాదేవీలు జరపడానికి వచ్చే కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలని, అధిక మొత్తం లో డబ్బులు డ్రా చేసే సమయంలో, ఇంటికి తీసుకొని వెళ్లే సమయంలో ఏమరపాటుగా ఉండరాదని తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఏటీఎంలో డబ్బులు డ్రా చేసే సమయంలో కొత్త వ్యక్తులకు ఏటీఎం కార్డ్స్ ఇవ్వరాదని, అపరిచిత వ్యక్తులు చెప్పే మాటలను నమ్మరాదని తెలిపారు. ప్రస్తుత కాలంలో బ్యాంకుల వద్ద దొంగలు అధిక మొత్తంలో లావాదేవీలు జరిపే వారిపై మాటు వేసి ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుపోయే సమయంలో వెంట ఫాలో అయి మార్గమధ్యలో ఎక్కడైనా ఆపిన ప్రజలందరు చూస్తుండగానే రెప్పపాటు కాలంలోనే దొంగతనాలు చేసి తప్పించుకోని వెళ్లడం జరుగుతుందని కావున బ్యాంకు వచ్చే ప్రజలు కస్టమర్లు జాగ్రత్తలు పాటించాలని ఎక్కువ మొత్తంలో డబ్బులు ఉంటే ఇద్దరు ముగ్గురు ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని సీఐ తెలిపారు.

# రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి నవంబర్ 25 (వుదయం ప్రతినిధి):ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన – 2.0 (PMKSY–2.0) లోని వాటర్షెడ్ అభివృద్ధి కార్యక్రమం రైతులకు వ్యవసాయ పనులను సులభతరం చేయడానికి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతులకు పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ప్రారంభించి, స్వయంగా రైతులకు పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల భారం తగ్గించేందుకు, పంట ఉత్పత్తి పెంచేందుకు PMKSY-2.0 ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. సబ్సిడీపై అందజేస్తున్న పనిముట్లు రైతులకు ఎంతో ఉపయోగపడతాయని, నీటి సంరక్షణ, భూసారం పెంపు, పంటల పోషణ వంటి అంశాల్లో వాటర్షెడ్ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని, భవిష్యత్తులో మరింత సహాయ పథకాలను తీసుకురావడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. PMKSY-2.0 (వాటర్షెడ్) ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇ. రమేశ్ మాట్లాడుతూప్రాజెక్ట్ లక్ష్యాలు, రైతులకు అందుతున్న ప్రయోజనాలు, భూసంరక్షణ కార్యక్రమాల పురోగతిని వివరించారు. పరికరాల వాడుకతో పంట దిగుబడులు మెరుగవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వాటర్షెడ్ కమిటీ సభ్యులు, వివిధ ప్రజా ప్రతినిధులు, స్థానిక పార్టీ నాయకులు, పాల్గొన్నారు.వ్యవసాయ పరికరాలు అందించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలి
- తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య



నాగర్ కర్నూల్ నవంబర్ 25(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని జీవనభృతి 12000 చెల్లించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం నాడు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ రవాణా రంగంలో ఆటో కార్మికులు ఎంతో కీలకపాత్ర వహిస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు కిస్తీలు కట్టలేక ఫైనాన్స్ కట్టలేక ఆటోలను అమ్ముకొని రోడ్డున పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. ఎంతోమంది కార్మికులు ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం మాత్రంస్పందించకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు ముఖ్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ప్రతి ఆటో కార్మికునికి సంవత్సరానికి 12,000 జీవన భృతి వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నేడుజి ఆటో కార్మికులు కిరాయిలు లేక అడ్డా ల మీద కూర్చుని ఏ కిరాయి దొరుకుతుందా ఎవరు వస్తారు అని ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు.. అందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో కూడా రాపిడో లాంటి ప్రైవేట్ సంస్థలు వస్తున్న పరిస్థితి కనిపిస్తుందని ఆయన అన్నారు.. ఇప్పటికే కిరాయిలు లేక ఇబ్బంది పడుతున్న ఆటో కార్మికులకు రాపిడో లాంటి సంస్థలు గుది బండగ మారాయని ఆయన అన్నారు.. రవాణా కార్మికులకు ఓలా ఉబర్ లాంటి ప్రైవేట్ యాప్ రద్దుచేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టి యు యాప్ ప్రవేశపెడతానని కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పిస్తానని హామీ ఇచ్చినటువంటి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు రవాణా రంగ కార్మికుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రిగాని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కానీ స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆటో కార్మికులకు జీవన భృతి చెల్లించినప్పుడు మరి తెలంగాణ రాష్ట్రంలో జీవన భృతి ఎందుకు చెల్లించరని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. ఆటో కార్మికుల ప్రయాణం మొత్తం రోడ్డుమీదనే ఉండటంవల్ల వారి యొక్క జీవనం ప్రశ్నార్థకంగా మారిందని వారి సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఒక సమగ్ర చట్టం చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు.. రవాణా రంగ కార్మికులకు గుది బండగ మారిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు.. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ జీవన భృతి 12000 వెంటనే చెల్లించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కురుమూర్తి రుక్ముద్దీన్ మహమూద్ లింగం అసన్ శ్రీను మల్లేష్ కాసిం చందు శివ రాముడు పుల్లయ్య సత్తి రాజు రాముడు కాజా మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తప్పని తిప్పలుగా మారిన విద్యార్థుల బోధన

- గదుల కొరతతో విద్యకు ఆటంకం.
- పాఠశాలలోనే రహదారి ఏర్పాటు ఘోరం.
- వంటగది లేక ఆరుబయట చెట్లకిందనే వంట ఏర్పాటు.
- అంగన్వాడి, ప్రైమరీ స్కూల్, హై స్కూల్ ఒకే చోట.
- కాంపౌండ్ వాల్ లేక ఇక్కట్లు.
- బాత్ రూమ్ లేక ఆరుబయటకు వెళ్తున్న విద్యార్థులు
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఊరు బయటకు తరలించాలి
- సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం.
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.





గద్వాల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలో కె.టి.దొడ్డి మండలంలోని ఇర్కిచేడు గ్రామంలో విద్యార్థులు చదివే పాఠశాలలో గదుల కొరతతో విద్యార్థుల బోధనకు తీవ్ర ఆటంకాలు ఎదురవు తున్నాయని, పాఠశాల అధికారులు పాలకుల నిర్లక్ష్యంతో సమస్యలు తిష్ట వేశాయని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను సమస్యలపై ఆరా తీశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్య ముఖ్యమని, అలాంటి విద్య కోసం విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులు ఎన్నో రకా లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాఠశాలలో అనేక రకాల సమస్యలు తిష్ట వేశారని తెలిపారు పదవ తరగతి వరకు కొనసాగుతున్న పాఠశాలలో గదుల కొరత తీవ్రతరంగా ఉండడంతో విద్యార్థుల ఒకే చోట ముడిపడడం చాలా కష్టతరమైందని, గ్రామంలో అనుకూలంగా ఉన్న ప్రభుత్వ స్థలానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఊరు బయటకు తరలించాలని డిమాండ్ చేశారు. ప్రైమరీ స్కూల్, అంగన్వాడి పాఠశాలలు కూడా మూడు ఒకేచోట ముడి పడడంతో పాఠశాల ఇరుకునకు గురైందని విద్యార్థుల ప్రామాణికాన్ని బట్టి, తరగతి గదులను పెంచుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు విద్యా ర్థినీలకు బాత్రూం లేక మూత్ర విసర్జనకు బహిర్భూమికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొం దని వెంటనే బాత్రూం లను నిర్మించాలని కోరారు. పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారని పాఠశాల ఆవరాన్నే రహదారిగా ఏర్పాటు చేసుకోవడం విడ్డూరంగా ఉంద న్నారు వంట గదులు లేక చెట్ల కింద ఆరు బయట వంట వార్పు చేయడం ద్వారా వర్షాకాల సమయంలో కష్టతరమైన పనిగా మారిందన్నారు. కావున వెంటనే గదుల కొరతను తీర్చి పాఠశాలలో నెలకొన్న సమ స్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు గ్రామంలో రాజకీయ నాయకులు కక్షపూ రితంగా పాఠశాల విద్య,అభివృద్ధిపై రాజకీ యం చేస్తున్నారని, అలాంటివి అలాంటి దురాలవాటును మానుకోవాలని హెచ్చ రించారు. అంగన్వాడి ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యల పరి ష్కారం కోసం నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున పోరాటం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు, మండల నాయకులు సుభాష్, విజయ్, గొర్ల తిమ్మప్ప, రమేష్,సుదర్శన్,గ్రామ నాయకులు జయప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హలో దివ్యాంగ ఉద్యోగి చలో జోగులాంబ గద్వాల్



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 25(వుదయం జిల్లా ప్రతినిధి): హలో దివ్యాంగ ఉద్యోగి చలో జోగులాంబ గద్వాల్ అనే కార్యక్రమానికి దివ్యాంగ ఉద్యోగస్తులందరూ తరలిరావాలని డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జమీర్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు ఈ నెల 30 వ తేదీన ఉదయం 10 గంటలకు జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణం లో శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపంలో జరగబోయే రాష్ట్ర స్థాయి దివ్యాంగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. దివ్యాంగ ఉద్యోగులకు చాలా సమస్యలు ఉన్నాయని ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు ఆర్థిక పరమైన అంశాలు ఆర్థికేతర అంశాలతోపాటు ప్రభుత్వ ఉత్తర్వులు నిర్వహించడంలో జాప్యం లాంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు ప్రభుత్వ పరిశీలనలో ఉన్న మన సమస్యల పరిష్కార మార్గం కోసం అసోసియేషన్ నిరంతర కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ తో పాటు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు ఉద్యోగుల ఎన్నో జటిలమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తెలంగాణ ఉద్యోగుల జే ఏ సి చైర్మన్ వి. లచ్చి రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా శాఖ వారు రాష్ట్ర స్థాయి దివ్యాంగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు అని తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల బాధ్యులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మన ఐక్యత ద్వారా మన సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందని సమస్యలు ప్రభుత్వం దృష్టికి వెళ్తాయని తెలిపారు.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



జన్నారం, నవంబర్ 25(వుదయం విలేకరి) జన్నారం మండలం లోతొర్రే గ్రామపంచాయతీలో మంగళవారం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశానుసారం మహిళలకు ఇందిరా మహిళా శక్తి ఇందిరమ్మ చీరల పంపిణి చేశారు. మహిళలను కోటేశ్వర్లు చేయడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమన్న ధ్యేయంతో పని చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లోతొర్రే గ్రామపంచాయతీ మహిళా సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమేష్,సిసీ సునీత,ఖానాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మండాడి ననేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్సెంగా జగదీష్ కుర్సెంగా షెడ్మారావు, రాయిసిడం జ్యోతిరాం, మండాడి బహదూర్ షా, కుర్సెంగా భగవంత్ రావు,విఓ సత్యం,మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండే బీఆరెస్ పార్టీ "పల్లె పల్లెనా గులాబీ జెండా" కార్యక్రమం



కొండపాక ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న మోసపూరిత పాలనను నిరసిస్తూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాలతో గజ్వేల్ బీఆరెస్ పార్టీ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఆధ్వర్యంలో నేటి నుండి కొండపాక మండల వ్యాప్తంగా " పల్లె పల్లెనా గులాబీ జెండా" కార్యక్రమాన్ని మొదలు పెడుతున్నట్టు దుద్దెడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనెకుమార్ యాదవ్. బీఆరెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తూ రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ నాయకులను వార్డ్ మెంబర్లతో పాటు సర్పంచులుగా, ఎంపీటీసీలుగా గెలిపించుకునే ఆలోచనతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనను ప్రజలకు అర్థమయ్యేలాగా వివరిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ప్రజలకు అందే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె బాబు, మైనార్టీ నాయకులు ఎండి.మగ్దుమ్, బీసీ సెల్ నాయకులు బసవరాజు నవీన్ చంద్, విద్యార్థి విభాగం నాయకులు గాధగోని రాకేష్ గౌడ్, చిక్కుడు సాయికిరణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రెస్ క్లబ్

- 2 నూతన కార్యవర్గం ఎన్నిక



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 25(వుదయం జిల్లా ప్రతినిధి): మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ప్రెస్ క్లబ్ 2 నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా కోరుకొప్పుల సదాశివ్, ఉపాధ్యక్షులుగా తోట చంద్రశేఖర్, రెవెల్లి రాకేష్, ప్రధాన కార్యదర్శిగా మేకల మహేష్, సహాయ కార్యదర్శులుగా కోంఢ్ర తిరుపతి గౌడ్, రెవెల్లి రాజబాబు, రెవెల్లి సంతోష్ కుమార్, కోశాధికారిగా రెవెల్లి రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా కొండగొర్ల సంతోష్, తాళ్లపల్లి రాజశేఖర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నిట్టూరి నగేష్, కావేరి రామకృష్ణ, గాడిచర్ల కిషన్ లు పాల్గొన్నారు.

## లాబోరేటరీ నిర్వహణపై శిక్షణ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 25(వుదయం జిల్లా ప్రతినిధి): కాటారం సబ్ డివిజన్ లోని జిల్లా పరిషత్ స్కూల్స్,యూపీ స్కూల్స్, మోడల్ స్కూల్స్, కే జి బి వి పాఠశాలల్లో పనిచేయుచున్న జీవశాస్త్ర ఉపాధ్యాయులకు మహాదేవపూర్ స్కూల్ కాంప్లెక్స్ లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఆర్ అనిల్ కుమార్ అధ్యక్షతన మంగళవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రయోగాలు నిర్వహించడం, ప్రయోగ దీపికలు ఉపయోగించడం, రికార్డు చేయడం, న్యాస్ ఫలితాలతోపాటు బెస్ట్ ప్రాక్టీసెస్ ఇన్ స్కూల్ తదితర అంశాలపై జిల్లా రిసోర్స్ పర్సన్స్ బి ప్రభాకర్ రెడ్డి,కుర్రి శ్రీనివాస్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులనిద్దేశించి మండల విద్యాధికారి ప్రకాష్ బాబు మాట్లాడుతూ ఇక్కడ నేర్చుకున్న విషయాలు తరగతి గదిలో అమలు పరిచి విద్యార్థులలో ప్రాక్టికల్స్ యొక్క ప్రాధాన్యతను అర్థం చేసుకునేలా చేయాలని అన్నారు.

## రిటైర్ అంగన్వాడి ఆయా మృతి

- అంగన్వాడీ టీచర్లు ఆర్థిక సహాయం



ఖానాపురం, నవంబర్ 25 (వుదయం ప్రతినిది): మండలంలోని బుధరావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని బోడియతండా అంగన్వాడి ఆయా జరుకుల సాలమ్మ (65) అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని బుధరావుపేట సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్లు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతురాలి కుటుంబానికి 4500 ల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పల్లెపాటి రాణి, పొడుపుగంటి సునీత, దేవేంద్ర, వెంకటలక్ష్మి, మాధవి, మంజుల, యశోద, రాణి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## మండల బిసి జేఏసీ కమిటీ ఏకగ్రీవం





ఖానాపురం, నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): మండల బీసీ జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల బీసీ జేఏసీ గౌరవ సలహాదారులు వల్లేపు శ్రీనివాస్, కోరే సుధాకర్, లింగిడి వెంకటేశ్వర్లు, రాధారపు అశోక్ లు తెలిపారు. మండల బీసీ జెఏసీ అధ్యక్షుడు బందారపు శ్రీనివాస్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. మండల బీసీ జేఏసీ అధ్యక్షుడు బందారపు శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి వీరమల్ల రాములు,ఉపాధ్యక్షులు నోముల నరేష్,లెంకలపల్లి రవికుమార్, నాంచారి కుమార్, సహాయ కార్యదర్శులు గౌడుగు ఐలోని, ముద్ధంగుల సంపత్, కోడిమల్ల యాకస్వామి,కోశాధికారి కోడి అశోక్, కార్యవర్గ సభ్యులు చిట్టబోయిన ప్రవీణ్, కోరె రాము, మల్లం దర్గయ్య, ములుకుంట్ల యాకన్న, పోతరాజు కుమార్, రాగం సతీష్, బొమ్మెర మునేందర్, రేపాక సురేష్, బొళ్ళు మురళి, భూషబోయిన రాజు, పులిగిల్ల నాగరాజు, అనబత్తుల విజయ్, నార్లపురం పాపయ్య, తాళ్ళపెల్లి కమాలకర్, ఎల్తి భాస్కర్ తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు

## ఇంటింటికి సీనియర్ సిటిజెన్‌ల సేవ



రాయపర్తి నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని మండల పెన్షన్ దారుల సంఘం , సీనియర్ సిటిజన్ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటింటికి జీవన్ ప్రమాణ యాప్ ద్వారా లైవ్ సర్టిఫికెట్లను ఆన్లైన్లో నమోదు చేసినట్టు అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఉస్మాన్ ఖాన్ ,రావుల భాస్కర్ రావుల తెలిపారు. ప్రతి సంవత్సరం పింఛను పొందుటకు లైవ్ లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వవలసి ఉంటుంది దీనిలో భాగంగా వృద్ధులైనటువంటి వారు ఎస్ టి ఓ కు చేరుకోలేక పోయేవారు సర్టిఫికెట్ ఇవ్వడంలో జాప్యం జరిగేది పెన్షన్ లో ఇబ్బందులు వచ్చేవి దీని నివారించడం గాను సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా వివరాలు సేకరించి ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతున్నది అని తెలిపారు . ఈ సందర్భంగా కొండపల్లి సుగుణమ్మ మల్లెల శోభారాణి మరుపోదు సోమలక్ష్మి ప్రేమలీల ఆకుల నరేందర్ రావు తదితరుల ఇండ్ల వద్దకే వెళ్లి సేవలందించామని తెలిపారు.

## ఉపాధి అవకాశాల కల్పనే యాదవ ట్రస్ట్ లక్ష్యం

- ఈనెల 28న పెద్దపల్లిలో మెగా ఉద్యోగ మేళా
- వైసీటి జిల్లా అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్



పెద్దపల్లి,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో యాదవ చారిటబుల్ ట్రస్ట్ తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 28న పెద్దపల్లిలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ట్రస్ట్ సభ్యులతో కలిసి ఉద్యోగ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ సుమారు1000 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో దాదాపు18 కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటాయని వివరించారు. ఈ కార్యక్రమం పెద్దపల్లి శాంతినగర్‌లోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం భవన ఆవరణంలో ఉదయం 10 గంటల నుండి ఉద్యోగ నియామకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ జాబ్ మేళాను జిల్లాలోని అన్ని వర్గాల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ట్రస్ట్ నాయకులు బత్తిని లక్ష్మణ్ యాదవ్,మల్లెత్తుల నాగరాజు యాదవ్,తమ్మడ బోయిన ఓదెలు యాదవ్,సభ్యులు ఎలుక కొమరయ్య,తువ్వ సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్



## వడ్డీ రేట్లు మరింత తగ్గే అవకాశం ఉందన్న ఆర్బీఐ గవర్నర్




రుణ గ్రహీతలకు త్వరలో శుభవార్త అందే సూచనలు కనిపిస్తున్నాయి. వడ్డీ రేట్లను మరింత తగ్గించేందుకు బలమైన అవకాశాలు ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. ఓ ప్రముఖ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, రెపో రేటు కోతకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని కీలక సంకేతాలిచ్చారు.అక్టోబర్‌లో జరిగిన ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశంలోనే భవిష్యత్ రేట్ల కోతపై సూచనలు ఇచ్చామని, ఆ తర్వాత వెలువడిన స్థూల ఆర్థిక గణాంకాలు కూడా సానుకూలంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా, అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 0.25 శాతం వద్ద రికార్డు కనిష్టానికి చేరడం రేట్ల తగ్గింపునకు మార్గం సుగమం చేస్తోందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆహార పదార్థాల ధరలు తగ్గడం, వినియోగ వస్తువులపై పన్నుల కోత వంటివి ఇందుకు దోహదపడ్డాయి. 2025 ప్రథమార్థంలో ఎంపీసీ రెపో రేటును 100 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన విషయం తెలిసిందే. ఆగస్టు నుంచి దాన్ని స్థిరంగా కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో జరగనున్న కమిటీ సమావేశంలో రేట్ల కోతపై తుది నిర్ణయం తీసుకుంటామని గవర్నర్ వెల్లడించారు.ప్రస్తుతం రెపో రేటు 5.5 శాతంగా ఉంది. ఒకవేళ డిసెంబర్‌లో 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తే అది 5.25 శాతానికి చేరుతుంది. అదే జరిగితే గృహ, వాహన, ఇతర రుణాలపై ఈఎంఐల భారం గణనీయంగా తగ్గుతుంది. ఆర్బీఐ గవర్నర్ వ్యాఖ్యల నేపథ్యంలో సోమవారం ప్రభుత్వ పదేళ్ల బాండ్ల రాబడులు నాలుగు పాయింట్లు తగ్గి 6.48 శాతానికి చేరాయి.

## కొత్త వ్యాపారంలోకి అదానీ గ్రూప్




అదానీ గ్రూప్ కొత్త వ్యాపారంలోకి అడుగు పెట్టనుంది. ఇప్పటికే విమానయాన రంగంలో ఉన్న సంస్థ త్వరలో ఏవియేషన్–శిక్షణ వ్యాపారంలోకి ప్రవేశించనుంది. దీనికోసం అదానీ గ్రూప్ ఫ్లైట్ సిమ్యులేషన్ టెక్నిక్ సెంటర్(ఎఫ్ఎస్‌టీసీ)ను కొనుగోలు చేసేందుకు ముందస్తు చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. 2012లో ఏర్పాటైన ఎఫ్ఎస్‌టీసీ గురుగ్రామ్, హైదరాబాద్, ముంబైలలో ఉన్న నాలుగు సిమ్యులేటర్ కేంద్రాలతో పాటు హర్యానా, సూరత్, సోలాపూర్‌లలో నాలుగు విమాన శిక్షణ అకాడమీలను నిర్వహిస్తోంది. అదానీ డిఫెన్స్ సిస్టమ్స్ అండ్ టెక్నాలజీస్ (ఏడీఎస్‌టీ), ప్రైమ్ ఏరో మధ్య 50:50 జాయింట్ వెంచర్ అయిన హారిజన్ ఏరో సొల్యూషన్స్ ద్వారా ఈ కొనుగోలు ప్రణాళికను అమలు చేయాలని భావిస్తున్నారు. ఏడీఎస్‌టీ పూర్తిగా అదానీ ఎంటర్‌ప్రైజెస్ యాజమాన్యంలో ఉంది. అయితే ప్రైమ్ ఏరోను ఎన్సీపీ నేత ప్రఫుల్ పటేల్ కుమారుడు ప్రజయ్ పటేల్ ప్రమోట్ చేస్తున్నారు. ఎఫ్ఎస్‌టీసీ కంపెనీ 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ. 214.5 కోట్ల ఆదాయాన్ని, రూ. 124.2 కోట్ల నిర్వహణ లాభాలను నమోదు చేసింది.

## కూలుతున్న 'క్రిప్టో'.. భారీగా పతనం

ఇటీవలి కాలంలో ఆకాశాన్ని తాకిన క్రిప్టోకరెన్సీలు ఇప్పుడు కూలిపోతున్నాయి. ఈ నెల ప్రారంభం నుంచి అనేక ప్రముఖ క్రిప్టోలు భారీ నష్టాలను చవిచూస్తున్నాయి. ముఖ్యంగా బిట్ కాయిన్ విలువ కేవలం కొన్ని వారాల్లో 25 శాతం మేర పతనమై పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేస్తోంది. నవంబర్ మొదట్లో 1.10 లక్షల అమెరికా డాలర్లకు పైగా ఉన్న బిట్ కాయిన్ ధర ఇప్పుడు 80,553 డాలర్లకు పడిపోయింది. ఇది 2022 జూన్ తర్వాత బిట్ కాయిన్‌కు వచ్చిన అతి పెద్ద పతనంగా మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. కేవలం బిట్ కాయిన్ మాత్రమే కాదు, ఇథీరియం, సొలానా వంటి ఇతర ప్రధాన క్రిప్టోకరెన్సీల విలువలు కూడా గణనీయంగా తగ్గాయి.

## ఆర్బీఐ కొత్తగా రూ. 5000 నోట్లు తీసుకొస్తుందా?



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో కొత్తగా రూ. 5 వేల విలువైన కరెన్సీ నోట్లను జారీ చేస్తుందంటూ.. సోషల్ మీడియాలో విస్తృతంగా పోస్టులు, వార్తలు వైరల్ అవుతున్నాయి. దీంతో చాలా మంది నిజమనే నమ్ముతున్నారు. తెలిసీ తెలియక వాటిని ఇతరులకు షేర్ చేయడం.. సామాజిక మాధ్యమాల్లో రీపోస్ట్ చేయడం వంటివి చేస్తున్నారు. దీంతో జనం దీనిని నిజమని నమ్మేందుకు అవకాశం ఉంది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం ఈ ప్రచారాన్ని అధికారికంగా ఖండించింది. ఈ సమాచారం పూర్తిగా అవాస్తవం అని స్పష్టం చేసింది. భారత ప్రభుత్వానికి చెందిన పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం.. సోమవారం సాయంత్రం తన ఎక్స్ అకౌంట్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించింది. 'కొత్త రూ. 5 వేల నోట్లను తీసుకురావాలన్న నిర్ణయమేదీ ఆర్బీఐ తీసుకోలేదు. ఆ ప్రచారంలో ఎలాంటి నిజం లేదు.' అని ఆ పోస్టులో తెలిపింది. ఇటీవలి కాలంలో నకిలీ సమాచారం వ్యాప్తి, ఆన్‌లైన్ మోసాలు విస్తృతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తరచుగా ప్రజల్ని అప్రమత్తం చేస్తూనే ఉంది.

## వినియోగమే భారత వృద్ధికి అతిపెద్ద చోదక శక్తి




కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలు, ఆదాయ పన్ను కోత, వడ్డీ రేట్ల తగ్గింపు వంటి పరిణామాలు దేశ ఆర్థికవ్యవస్థ వృద్ధికి దోహదపడతాయని ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఎస్అండ్‌పీ గ్లోబల్ అభిప్రాయపడింది. దీనివల్ల ప్రస్తుత, వచ్చే ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడులతో పోలిస్తే వినియోగం కీలక చోదకంగా నిలుస్తుందని సోమవారం ప్రకటనలో ఎస్అండ్‌పీ గ్లోబల్ పేర్కొంది. తగ్గించిన జీఎస్టీ రేట్లు మధ్యతరగతి నుంచి వినియోగానికి మద్దతిస్తాయి. ఈ మార్పులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే కాకుండా వచ్చే 2026–27లోనూ వినియోగం పెరిగేందుకు, వృద్ధికి మద్దతిచ్చే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో భారత వృద్ధి అంచనాలను 2025–26లో 6.5 శాతం, 2026–27కి సంబంధించి 6.7 శాతం వృద్ధి సాధిస్తుందని ఎస్అండ్‌పీ గ్లోబల్ తెలిపింది. అధిక అమెరికా సుంకాలు, ప్రపంచ వాణిజ్య అనిశ్చితులు ఉన్నప్పటికీ, భారత్‌లో స్థానిక గిరాకీ బలంగా ఉంది. భారతీయ ఉత్పత్తులపై అమెరికా సుంకాలను తగ్గించే సంకేతాలు కనిపిస్తున్నాయని నివేదిక పేర్కొంది.

## స్పామ్ కాల్స్‌ను బ్లాక్ చేస్తే సరిపోదు




స్పామ్ కాల్స్‌కు సంబంధించి టెలికాం నియంత్రణ సంస్థ కీలక ప్రకటన చేసింది. మొబైల్‌ఫోన్‌కు వచ్చే స్పామ్ కాల్స్, మెసేజ్‌లను బ్లాక్ చేస్తే సరిపోదని, తప్పనిసరిగా డీఎన్‌డీ యాప్ నుంచి రిపోర్ట్ చేసి తీరాలని సోమవారం ప్రకటనలో స్పష్టం చేసింది. సబ్‌స్క్రైబర్లు ఇచ్చిన ఫిర్యాదుల ద్వారా ఇప్పటివరకు సుమారు 21 లక్షల మొబైల్ నంబర్లను నిషేధం విధించాం. ఈ ఫిర్యాదులన్నీ డీఎన్‌డీ యాప్ నుంచే వచ్చాయి. అప్పుడే తాము కూడా చర్యలు తీసుకుంటాం. కేవలం మొబైల్స్‌లో సదరు స్పామ్ కాల్స్, మెసేజ్‌లను బ్లాక్ చేస్తే పరిష్కారం ఉండదు. డీఎన్‌డీ ద్వారా ఫిర్యాదు చేయడంతోనే ఆయా నంబర్లను గుర్తించి శాశ్వతంగా నిషేధించడానికి వీలుంటుందని ట్రాయ్ తెలిపింది. కాబట్టి యూజర్లు డీఎన్‌డీ యాప్ నుంచి స్పామ్ కాల్స్, ఎస్సెమ్మెస్‌ల గురించి ఫిర్యాదు ఇవ్వాలని ట్రాయ్ సబ్‌స్క్రైబర్లను కోరింది. వ్యక్తిగతంగా తమ మొబైల్స్‌లో నంబర్లను బ్లాక్ చేసి ఊరుకోవద్దని అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. యూజర్లు డీఎన్‌డీ యాప్‌లో నంబర్‌ను రిజిస్టర్ చేసుకోవాలని, ఆ తర్వాత కాల్ లాగ్‌లో స్పామ్ కాల్స్, మెసేజ్‌లను ఎంచుకుని 1909కి రిపోర్ట్ చేయాలని తెలిపింది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత అక్‌నాలెడ్జ్‌మెంట్ వస్తుంది.

## ట్రాయ్ కొత్త ఆదేశాలతో జియో నుండి కొత్త ప్లాన్లు

ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో తన వినియోగదారుల కోసం కేవలం వాయిస్ కాలింగ్, ఎస్ఎంఎస్‌లను లక్ష్యంగా చేసుకుని రెండు కొత్త ప్రీపెయిడ్ ప్లాన్లను అందుబాటులోకి తెచ్చింది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాలకు అనుగుణంగా, తక్కువ ధరకే డేటాతో సంబంధం లేకుండా ఈ ప్లాన్లను అందిస్తోంది. కొత్తగా రూ.458 మరియు రూ.1958 ధరలతో ఈ ప్లాన్లు జియో వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. రూ.458 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకున్న వినియోగదారులకు 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. దీని కింద దేశంలోని ఏ నెట్‌వర్క్‌కైనా అపరిమిత వాయిస్ కాల్స్ చేసుకోవచ్చు. దీంతో పాటు 1000 ఎస్ఎంఎస్‌లు, జియో టీవీ, జియో సినిమా వంటి యాప్‌లకు ఉచిత యాక్సెస్ ఉంటుంది. ఈ ప్లాన్‌లో ఎలాంటి మొబైల్ డేటా లభించదు.అలాగే దీర్ఘకాలిక వ్యాలిడిటీ కోరుకునే వారి కోసం రూ.1958 ప్లాన్ ప్రవేశపెట్టారు. దీని వ్యాలిడిటీ ఏకంగా 365 రోజులు. ఈ ప్లాన్ ద్వారా అపరిమిత వాయిస్ కాలింగ్, 3600 ఎస్ఎంఎస్‌లు, ఉచిత నేషనల్ రోమింగ్ సౌకర్యం, జియో యాప్‌లకు కాంప్లిమెంటరీ సబ్‌స్క్రిప్షన్ కూడా పొందవచ్చు. ఈ కొత్త ప్లాన్లు ప్రవేశ పెట్టిన నేపథ్యంలో జియో తన పాత ప్లాన్ల జాబితా నుంచి రూ.479, రూ.1899 ప్లాన్లను తొలగించింది.




## గువహటిలో భారత్ చెత్త బ్యాటింగ్..



గువహటిలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా బ్యాటర్ల వైఫల్యంపై వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్ విమర్శలు గుప్పించాడు. బ్యాటింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై టీమిండియా బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టడంపై విమర్శనాస్త్రాలు సంధించాడు. తాను తుది జట్టులో ఉండి ఉంటే.. కథ వేరేలా ఉండేదంటూ.. పరోక్షంగా చెప్పాడు. ఈ మ్యాచ్ ప్రస్తావన తేకుండానే.. తన మనసులోని మాటను అందరికీ అర్థమయ్యేలా ఒక్క పోస్ట్‌తో చెప్పేశాడు. గువహటి వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 489 పరుగులు చేసింది. అనంతరం భారత్.. 201 పరుగులకే ఆలౌట్ అయింది. కేఎల్ రాహుల్ (22), సాయి సుదర్శన్ (15), ధ్రువ్ జురెల్(0), రిషభ్ పంత్ (7), నితీశ్ కుమార్ రెడ్డి (10), రవీంద్ర జడేజా (6) దారుణంగా విఫలమయ్యారు. దీంతో ఈ మ్యాచ్‌లో భారత బ్యాటింగ్ తీరుపై కరుణ్ విమర్శలు గుప్పించాడు. 'కొన్ని పరిస్థితులు మనసుకు బాగా తెలిసిన అనుభూతిని కలిగిస్తాయి. అలాంటప్పుడు మైదానంలో మనం లేకపోతే మరింత బాధ కలుగుతుంది' అని కరుణ్ నాయర్ ట్వీట్ చేశాడు. ఈ పోస్టును ఇప్పటికే ఏకంగా 15 లక్షల మంది వీక్షించారు. ఈ క్రమంలోనే పలువురు నెటిజన్లు కరుణ్ నాయర్ ట్రిబుల్ సెంచరీని గుర్తు చేస్తున్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలోనే అతడు ట్రిబుల్ సెంచరీ చేసి.. జట్టును గెలిపించాడు. ఇప్పుడు అతడు ఉండి ఉంటే కథ వేరేలా ఉండేదని పేర్కొంటున్నారు. కాగా కరుణ్ నాయర్ ఇటీవల దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టాడు. దీంతో 8 ఏళ్లు సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. అయితే ఇంగ్లాండ్ పర్యటనలో నాలుగు మ్యాచ్‌ల్లో ఆడిన కరుణ్ నాయర్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. 33 ఏళ్ల కరుణ్ నాయర్ ఇంగ్లాండ్‌తో 4 టెస్టుల్లో 25.62 సగటుతో 205 రన్స్ మాత్రమే స్కోరు చేశాడు. దీంతో అతడిని టెస్ట్ జట్టు నుంచి తప్పించారు సెలక్టర్లు. అయితే తనను టెస్ట్ జట్టు నుంచి తప్పించడంపై కరుణ్ నాయర్ విమర్శలు గుప్పించాడు. తాను మరో అవకాశం పొందేందుకు అర్హుడిని అని పేర్కొన్నాడు. కానీ వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌తో పాటు సౌతాఫ్రికాతో సిరీస్‌కు సైతం అతడిని ఎంపిక చేయలేదు.

## భారత వన్డే జట్టు ఎంపికపై అనిల్ కుంబ్లే ఫైర్



భారత సెలక్షన్ కమిటీ తీరును టీమిండియా స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే విమర్శించాడు. నవంబర్ 30 నుంచి దక్షిణాఫ్రికాతో జరగనున్న వన్డే సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో సంజూ శాంసన్‌ను ఎంపిక చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. జట్టులో ముగ్గురు వికెట్ కీపర్లకు చోటిచ్చి.. సంజూను మాత్రం ఎందుకు పక్కనపెట్టారని ప్రశ్నించాడు. టెస్టుల్లో ఆడుతున్నాడనే కారణంతో ధ్రువ్ జురెల్‌ను వన్డేలకు కూడా సెలక్ట్ చేయడం అస్సలు కరెక్ట్ కాదన్నాడు. 'సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ కోసం ఎంపిక చేసే భారత జట్టులో ఒక పేరు కచ్చితంగా ఉండాలని నేను అనుకున్నా. అతడు మరెవరో కాదు సంజూ శాంసన్. రెండేళ్ల క్రితం ఆడిన చివరి వన్డే మ్యాచ్‌లో అతడు సెంచరీ కొట్టాడు. కానీ ఆ తర్వాత కనుమరుగైపోయాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు కూడా సంజూను ఎంపిక చేయలేదు. అయినప్పటికీ సౌతాఫ్రికాతో సిరీస్‌కు ఎంపిక చేస్తారని భావించా. ఆడిన చివరి మ్యాచ్‌లో శతకం బాదిన ఆటగాడు జట్టులో చోటు కచ్చితంగా అర్హుడే' అని అనిల్ కుంబ్లే అభిప్రాయపడ్డాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు వికెట్ కీపర్ బ్యాటర్లు కెప్టెన్ కేఎల్ రాహుల్‌తో పాటు రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్‌ను బీసీసీఐ ఎంపిక చేసింది. సీనియర్ అయిన సంజూను కాదని.. ఇప్పటివరకు ఒక్క వన్డే మ్యాచ్ కూడా ఆడని జురెల్‌ను సెలక్టర్లు ఎంపిక చేయడం చర్చనీయాంశంగా మారింది. జురెల్ ఇప్పటి వరకు టీమిండియా తరఫున 9 టెస్టులు, 4 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. టెస్టుల్లో 457, టీ20లలో 12 పరుగులు చేశాడు. మరోవైపు సంజూ శాంసన్ చివరి వన్డే మ్యాచ్ రెండేళ్ల క్రితం దక్షిణాఫ్రికాలో ఆడాడు. ఆ మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. అప్పటి నుంచి జట్టులో చోటు కోల్పోయాడు.

## బీసీసీఐ అత్యవసర మీటింగ్




రత క్రికెట్ నియంత్రణ మండలి నిర్ణయం తీసుకున్నట్లు నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇందులో భాగంగానే నవంబర్ 30వ తేదీన బీసీసీఐ పెద్దలు అత్యవసరంగా సమావేశం కాబోతున్నారట. స్వదేశంలో వరుసగా భారత జట్టు, సిరీస్ లు కోల్పోతున్న నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పై వేటు వేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. భారత జట్టు బ్యాటింగ్ లైనప్ మార్చడం, అనవసర ప్రయోగాలు చేయడం, హర్షిత్ రాణా లాంటి ప్లేయర్లకు ఎక్కువగా అవకాశాలు ఇవ్వడంపై బీసీసీఐకి చాలా ఫిర్యాదులు వెళ్లాయట. దీంతో గౌతమ్ గంభీర్ పై వేటు వేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. నవంబర్ 30వ తేదీన గంభీర్ భవిష్యత్తుపై బీసీసీఐ నిర్ణయం తీసుకుంటుందని చెబుతున్నారు. అతని చేత రాజీనామా చేయించి, కొత్త కోచ్ ను నియామకం చేసే యోచనలో బీసీసీఐ పెద్దలు ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ భారత జట్టు హెడ్ కోచ్ పదవికి గౌతమ్ గంభీర్ రాజీనామా చేస్తే, అతని స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్ బాధ్యతలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## భారత్‌దే మహిళల కబడ్డీ ప్రపంచకప్

ప్రపంచ వేదికపై భారత మహిళల కబడ్డీ జట్టు సత్తా చాటింది. స్ఫూర్తిదాయక ప్రదర్శనతో ప్రపంచకప్‌ను గెలుచుకుంది. సోమవారం జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ 35–28తో చైనీస్ తైపీని ఓడించింది. ఈ పోరు ఉత్కంఠభరితంగా సాగినా.. బలమైన డిఫెన్స్, దూకుడైన



ఆటతో భారత్ పైచేయి సాధించింది. ముఖ్యంగా ఆఖర్లో ట్యాక్లింగ్‌లో అదరగొట్టి విజయాన్ని సొంతం చేసుకుంది. సంజు దేవి, పుష్పా రాణా, చాంపా థాకూర్, భావ్నా థాకూర్, సాక్షి శర్మ జట్టు గెలుపులో కీలకపాత్ర పోషించారు. రీతూ నేగి సారథ్యంలోని భారత్.. ఈ టోర్నీలో ఒక్క మ్యాచ్ ఓడిపోకుండా టైటిల్ నిలబెట్టుకోవడం విశేషం. 11 దేశాలు పోటీపడిన ఈ టోర్నీలో గ్రూప్ దశలో థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, జర్మనీ, ఉగాండాపై ఘన విజయాలు అందుకున్న భారత్.. సెమీస్‌లో 33–21తో ఇరాన్‌ను ఓడించింది. ఈ ఏడాది భారత్ సాధించిన రెండో పెద్ద విజయమిది. ఈ మార్చిలో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచింది.

## స్మృతి పెళ్లి వాయిదా.. పలాష్ సోదరి షాకింగ్ పోస్ట్

పలాష్ ముచ్చల్, స్మృతి మందాన వివాహం ... మందాన తండ్రికి గుండెపోటు వచ్చింది.దీంతో అతన్ని ఆస్పత్రికి తరలించారు. ఈ తరుణంలోనే స్మృతి మందాన వివాహం వాయిదా పడింది. ఇక ఇవాళ పలాష్ కూడా అస్వస్థతకు గురై, ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యాడని ప్రచారం సాగుతోంది. దీంతో ఈ న్యూస్ కూడా వైరల్‌గా మారింది. ఈ పరిణామాలు జరుగుతున్న



నేపథ్యంలో స్మృతి తండ్రికి ఈ పెళ్లి ఇష్టం లేదని, అందుకే ఇలా ఆనారోగ్యం డ్రామాలు ఆడుతున్నట్లు కొంత మంది ప్రచా రం చేస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో స్మృతి మందానతో వివాహం వాయిదా పడడంపై పలాష్ ముచ్చల్ సోదరి పాలక్ కీలక ప్రకటన చేశారు. ఇలాంటి విపత్కర సమయంలో తమ కుటుంబాల గోప్యతకు గౌరవం ఇవ్వాలని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఆదివారం ఉదయం స్మృతి మందాన తండ్రి శ్రీనివాస్ కు హార్ట్ ఎటాక్ రావడంతో పెళ్లి వాయిదా వేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఇదే నిజమన్నారు. కానీ కొంతమంది రకరకాల వార్తలు వైరల్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు. పరిస్థితి కుదుటపడే వరకు ఎలాంటి తప్పుడు సమాచారం వైరల్ చేయకండని కోరారు.

# చక్కని ఆరోగ్యం

## పాలిష్ బియ్యం తింటే ఇంత ప్రమాదమా?



ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి బియ్యమే ప్రధాన ఆహారం. ఎన్ని రకాల ఆహారాలు తిన్నప్పటికీ, అన్నం తిన్నట్టుగా ఉండదు ఎక్కువ మందికి అయితే బియ్యం అన్నగానే, అందరికీ తెల్లగా పాలిష్ చేసిన బియ్యమే గుర్తుకు వస్తుంది. బియ్యాన్ని యంత్రాల్లో అనేక మార్లు పాలిష్ చేసి మీద ఉండే పొట్టును పూర్తిగా తొలగించేస్తారు. దీంతో బియ్యం తెల్లగా మారి మెరుస్తుంది. అయితే, వాస్తవానికి ఇలా పాలిష్ చేసిన బియ్యాన్ని తినడం మంచిది కాదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పాలిష్ చేసిన బియ్యం తినడం వల్ల శరీరానికి తగినంత విటమిన్ బి1 (థయామిన్) అందదు. దీంతో బెరి బెరి వ్యాధి వస్తుంది. దీంతో నాడీ వ్యవస్థ, గుండె పనితీరు మందగిస్తుంది. పాలిష్ చేసిన బియ్యంలో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తంలో షుగర్ లెవెల్స్ పెంచుతాయి. తద్వారా ఈ బియ్యం ఎక్కువగా తింటే టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంది. పాలిష్ బియ్యంలో ఫైబర్ చాలా తక్కువగా ఉంటుంది. తద్వారా సరిగా జీర్ణం కాదు. దీంతో అజీర్ణం, కడుపు ఉబ్బరం, యాసిడ్ రిఫ్లెక్స్ వంటి జీర్ణ సమస్యలు వస్తాయి.పాలిష్ బియ్యం తింటే ఆకలి ఎక్కువగా ఉంటుంది. వీటిలో ఫైబర్ లోపించడం వల్ల ఎంత తిన్నా కడుపు నిండినట్లుగా ఉండదు. దీంతో ఆకలి ఎక్కువగా ఉంటుంది. దీంతో జంక్ ఫుడ్ తిని బరువు పెరుగుతారు. పైగా, పాలిష్ చేసిన బియ్యంలో పోషకాలు చాలా తక్కువగా ఉంటాయి. ఇవి కీళ్లకు సరైన పోషణ అందించవు. తద్వారా కీళ్ల నొప్పులు ఎక్కువగా ఉంటాయి. పాలిష్ బియ్యం రెగ్యులర్‌గా తినేవారిలో కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు ఎక్కువగా ఉంటాయి. దీర్ఘకాలం పాటు ఇదే కొనసాగితే చేతులు, కాళ్లు స్పర్శ కోల్పోయే ప్రమాదం ఉంది. పాలిష్ బియ్యం తింటే శరీర బలానికి కావాల్సిన పోషకాలు సరిగా అందవు. దీంతో నడవడంలో ఇబ్బందిగా ఉంటుంది. నాడీ వ్యవస్థ, కండరాల కదలికలు మందగిస్తాయి. పాలిష్ చేసిన బియ్యం ఎక్కువగా తింటే మానసిక ఆరోగ్యంపై నెగిటివ్ ప్రభావం పడుతుంది. సరైన పోషణ అందక ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు వస్తాయి. పాలిష్ చేసిన బియ్యం ఎక్కువగా తింటే శ్వాస సంబంధ సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంది. బాడీలో ఇంఫ్లమేషన్ పెరగడం వల్ల ఇలా జరుగుతుంది.

## గర్భిణులకు ఉప్పు ఎంత తినాలి?

గర్భం దాల్చినప్పటి నుంచి ఆహారం విషయంలో మహిళలు అపారమైన జాగ్రత్తలు తీసుకుంటారు. ముఖ్యంగా ఉప్పు తీసుకోవడం గురించి చాలా మందికి సందేహాలు వస్తాయి. కొందరు 'ఉప్పు ఎక్కువ తింటే బిడ్డకు మంచిది' అని భ్రమ పడితే, మరికొందరు భయంతో దాదాపు ఉప్పు లేకుండానే భోజనం చేస్తారు. నిజానికి రెండూ తప్పు! గర్భిణీ స్త్రీ రోజువారీ ఉప్పు తీసుకోవలసిన ఖచ్చితమైన మోతాదు ఉంది. ప్రముఖ గైనకాలజిస్టులు, పోషకాహార నిపుణుల సూచన ప్రకారం గర్భిణీలు రోజుకు 3.8 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తీసుకోకూడదు. ఇది సుమారు * టీస్పూన్‌కు సమానం. అత్యవసర పరిస్థితుల్లో



(ఉదా: వేసవిలో ఎక్కువ చెమట పట్టినప్పుడు) గరిష్ఠంగా 5.8 గ్రాముల వరకు (సుమారు ఒక టీస్పూన్) మాత్రమే అనుమతించబడుతుంది. ఈ లిమిట్‌ను దాటితే శరీరంలో సోడియం అధికమవుతుంది. ఉప్పు ఎక్కువగా తీసుకుంటే చేతులు, కాళ్లు, ముఖం వాపు (ఎడిమా) ఏర్పడుతుంది. రాత్రిపూట తరచూ మూత్రానికి లేవాల్సి వస్తుంది. అతి ముఖ్యమైన ప్రమాదం ఏమిటంటే రక్తపోటు ఒక్కసారిగా పెరిగి ప్రీ-ఎక్లాంప్సియా వచ్చే అవకాశం ఉంది. ఇది తల్లి, బిడ్డ ఇద్దరి ప్రాణానికే ముప్పు కలిగిస్తుంది. కాబట్టి గర్భిణీ సోదరీమణులారా... ఉప్పు తక్కువ కాదు, ఎక్కువ కాదు – ఖచ్చితంగా 3.8 గ్రాముల లోపే తీసుకోండి. పచ్చళ్లు, ప్రాసెస్డ్ ఫుడ్స్, పొటాటో చిప్స్, అచ్చార్లలో దాచిన సోడియం మోతాదును కూడా లెక్కలో పెట్టుకోండి. మీ డాక్టర్ సలహాతోనే ఉప్పు పరిమాణాన్ని నిర్ణయించుకోండి – ఇదే మీ బిడ్డ ఆరోగ్య రక్షణకు మొదటి అడుగు!

## కాలేయానికి ఇన్ఫెక్షన్ సోకితే శరీరంలో కనిపించే లక్షణాలు

మానవ శరీరంలో ప్రధాన అవయవం కాలేయం. మనిషి ఆరోగ్యం మొత్తం కాలేయంపై ఆధారపడి ఉంటుంది. టాక్సిన్లు తొలగించడం, జీర్ణక్రియకు సాయపడటం, రక్తాన్ని క్లీన్ చేయడం వరకు ఎన్నో విధుల్ని కాలేయం నిర్వహిస్తుంది.కాలేయం సరిగ్గా పనిచేయకపోడవం, దాని సంబంధిత వ్యాధుల కారణంగా ప్రమాదంలో పడే పరిస్థితి ఉంది.ప్రస్తుత జీవనశైలి కారణంగా చాలా మంది కాలేయాలు అనారోగ్యానికి గురవుతున్నాయి. చెడు ఆహారపు అలవాట్లు, మద్యపానం కాలేయ పనితీరును ప్రభావితం చేస్తున్నాయి. దీంతో లివర్ ఇన్ఫెక్షన్, తీవ్రమైమ అనారోగ్యంగా అభివృద్ధి చెందుతుంది. లివర్ పూర్తిగా దెబ్బతినకముందే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. లివర్ ఇన్ఫెక్షన్‌ను చాలా మంది నిర్లక్ష్యం చేస్తారు. శరీరంలో కనిపించే కొన్ని లక్షణాలతో లివర్ ఇన్ఫెక్షన్‌ను గుర్తించవచ్చు. లేదంటే లివర్ సిర్రోసిస్, హెపటైటిస్, లివర్ డ్యామేజ్ వంటి ప్రమాదాల్ని పెంచుతుంది. ఆహారం సరిగ్గా జీర్ణం కావడంలో కాలేయం ప్రధాన పాత్ర పోషిస్తుంది. అలాంటి లివర్‌కి ఇన్ఫెక్షన్ సోకితే.. ఆహారం సరిగ్గా జీర్ణం అవ్వదు. దీంతో ఆకలి లేకపోవడం, సరిగ్గా తినకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మీకు ఎటువంటి కారణంగా ఆకలి లేకపోతే వెంటనే అలర్ట్ అవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. వైద్యుణ్ని సంప్రదించి తగిన సలహా తీసుకోవాలి. కాలేయానికి ఇన్ఫెక్షన్ సోకితే చర్మంపై దురద, దద్దుర్లు, మంట వంటివి కనిపిస్తాయి. మీరు క్రమం తప్పకుండా పరిశుభ్రత పాటించినప్పటికీ దురదను అనుభవిస్తే అలర్ట్ అవ్వండి. ఎటువంటి కారణం లేకుండా చర్మంపై దద్దుర్లు, దురద ఏర్పడితే.. ఇది అనారోగ్యకరమైన కాలేయానికి సంకేతం కావచ్చు. కాలేయంలో ఇన్ఫెక్షన్ ఉంటే జీర్ణక్రియ సరిగ్గా జరగదు. దీంతో వాంతులు, వికారం వంటి సమస్యలు ఏర్పడుతాయి. ఆహారం లేదా ఏదైనా పానీయం సరిగ్గా జీర్ణం కాకపముందే వాంతులు చేసుకోవచ్చు. మీరు కూడా ఈ లక్షణాన్ని గమనిస్తే వెంటనే అలర్ట్ అవ్వండి. వైద్యుణ్ని సంప్రదించి తగిన సలహా తీసుకోండి. కాలేయ ఇన్ఫెక్షన్లు ఎటువంటి స్పష్టమైన కారణం లేకుండానే తరచూ జ్వరానికి కారణమవుతాయి. ఈ ఇన్ఫెక్షన్ శరీరానికి క్రిములతో పోరాడే సామర్థ్యాన్ని బలహీనపరుస్తుంది. దీని వల్ల పదే పదే జ్వరాలు వస్తాయి.లివర్ ఇన్ఫెక్షన్లు తీవ్రమైన అలసటకు కారణమవుతాయి. ఈ ఇన్ఫెక్షన్ శరీర శక్తిని తగ్గిస్తుంది. చిన్న చిన్న పనులు చేసిన తర్వాత కూడా అలసటకు కారణమవుతుంది. వివరించలేని అలసట లివర్ ఇన్ఫెక్షన్‌కు సంకేతం కావచ్చు. కాలేయ ఇన్ఫెక్షన్లు శరీరంలోని బిలిరుబిన్ సమతుల్యతను దెబ్బతీస్తాయి. దీని వల్ల చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారుతాయి. చర్మం, కళ్లు పసుపు రంగులోకి మారితే వెంటనే వైద్యుణ్ని సంప్రదించండి. కాలేయ ఇన్ఫెక్షన్ మూత్రం రంగులో మార్పులకు కారణమవుతుంది. ఇన్ఫెక్షన్ వల్ల మూత్రం ముదురు పసుపు రంగులో వస్తుంది.



## నకిలీ నల్లమిరియాల్ని గుర్తించడం ఎలా?

ఈ రోజుల్లో కల్తీరాయులు రెచ్చిపోతున్నారు. అనేక నకిలీ ఉత్పత్తులు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. వీటిని గుర్తించడం చాలా కష్టంగా మారింది. బియ్యం నుంచి కూరగాయల వరకు ప్రతిదానిలోనూ కల్తీ సర్వసాధారణం అయిపోయింది.మార్కెట్లో జరిగే నకిలీ గురించి మనం రోజూ వార్తల్లోనే చూస్తూనే ఉన్నాం. ఇక వంటలకు, బిర్యానీలకు స్పెషల్ రుచి అందించే సుగంధ ద్రవ్యాల్ని కూడా కల్తీ చేస్తున్నారు. సుగంధ ద్రవ్యాల్లో నల్ల మిరియాలకు ప్రత్యేక స్థానం ఉంది. నల్ల మిరియాలకు వంటలకు రుచిని ఇవ్వడమే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, నకిలీ మిరియాలు తింటే ఆరోగ్యం కాస్తా పాడవుతుంది. నల్ల మిరియాల కల్తీని గుర్తించడం చాలా కష్టం. నకిలీ, నిజమైన నల్ల మిరియాల మధ్య వ్యత్యాసం ఖచ్చితంగా తెలుసుకోవాలి. లేదంటే ఆ తర్వాత చింతించాల్సి ఉంటుంది. మిరియాల్లో ఎండిన బొప్పాయి గింజలతో పాటు ఇంకొన్ని గింజల్ని కలుపుతున్నారు. వీటిని గుర్తించకపోతే ఆరోగ్యం దెబ్బతింటుంది.

ఇంట్లోనే కొన్ని చిట్కాల ద్వారా నకిలీ నల్ల మిరియాల్ని గుర్తించవచ్చు. నల్ల మిరియాల్ని లాభం కోసం కల్తీ చేస్తున్నారు. చౌకగా దొరికే ఎండిన బొప్పాయి గింజలతో నల్ల మిరియాల్ని కల్తీ చేస్తున్నారు. ఇందుకోసం పండిన బొప్పాయిల్ని కోసి.. అందులోని గింజల్ని కడిగి ఎండబెడతారు. పూర్తిగా ఎండినప్పుడు అవి నల్లగా మారి నల్ల మిరియాల మాదిరిగా కనిపిస్తాయి. ఈ ఎండిన బొప్పాయి గింజలు చాలా చవకైనవి. ఇక, లేత గోధుమ రంగు లేదా నిస్తేజమైన బొప్పాయి గింజల్ని నిజమైన నల్ల మిరియాల్లా కనిపించడానికి రంగులు వేస్తారు. వీటిని తింటే ఆరోగ్యం పాడవుతుంది. కొన్ని చిట్కాలతో నకిలీ నల్ల మిరియాల్ని గుర్తించవచ్చు. నల్ల మిరియాల స్వచ్ఛతను పరీక్షించడానికి ఇది సులభమైన మార్గం. ఇందుకోసం ఒక గ్లాసు నీరు తీసుకొని ఒక టీస్పూన్ నల్ల మిరియాల గింజల్ని అందులో వేయండి. నిజమైన నల్ల మిరియాల బరువు తక్కువగా ఉంటుంది, కాబట్టి అవి ఉపరితలంపై తేలుతాయి. అయితే, నకిలీ లేదా కల్తీ నల్ల మిరియాల గింజలు నీటిలో మునిగిపోతాయి. ఎందుకంటే బొప్పాయి గింజలు నల్ల మిరియాల గింజల కంటే ఎక్కువ సాంద్రత కలిగి ఉంటాయి. ఇందుకోసం మీ అరచేతిలోకి కొన్ని నల్ల మిరియాల్ని తీసుకోండి. ఆ తర్వాత వాటిని సున్నితంగా రుద్దండి. రుద్దిన తర్వాత నల్ల మిరియాలు నిజమైనవి అయితే.. వాటి నుంచి బలమైన, ఘాటైన వాసన వస్తుంది. ఇది నల్ల మిరియాల లక్షణం. మిరియాల గింజలు వాసన లేకుండా ఉంటే.. లేదా మట్టి వాసన వస్తుంటే.. అవి పాతవి లేదా కల్తీ అయి ఉండొచ్చు. నల్ల మిరియాల్ని తరచుగా మినరల్ ఆయిల్ లేదా గ్రీజుతో కల్తీ చేస్తారు. దీంతో అవి మెరుస్తూ, తాజాగా కనిపిస్తాయి.





## షుగర్ ఉన్నవాళ్లు ఊరగాయ పచ్చళ్లు తినొచ్చా!

దయాబెటిస్ అనేది రక్తంలో గ్లూకోజ్ లేదా బ్లడ్ షుగర్ చాలా ఎక్కువగా ఉన్నప్పుడు వచ్చే వ్యాధి. ఈ రోజుల్లో జీవనశైలి కారణంగా ఈ వ్యాధి వస్తుంది. దేశంలో కోట్లాది మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు.తల్లిదండ్రులకు దయాబెటిస్ ఉంటే.. పిల్లలకు కూడా అది వచ్చే ప్రమాదం ఉంది. ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమకు దూరంగా ఉండటం, ఊబకాయం మొదలైనవి దయాబెటిస్‌కి కారణాలు. ఇక, షుగర్ ఉన్నవారు తినే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏది పడితే అది తింటే కుదరదు. ఏదైనా తినకూడనది తింటే రక్తంలో షుగర్ లెవల్స్ అమాంతంగా పెరుగుతాయి. ఇంకా, దయాబెటిస్ రోగులకు ఓ డౌట్ ఉంటుంది. అందరు ఎంతో ఇష్టపడే ఊరగాయ పచ్చళ్లు మేం తినొచ్చా అని. ఈ విషయంలో డాక్టర్ కిరణ్ గంగా క్లారిటీ ఇచ్చారు. ఆయన ఓ యూట్యూబ్ ఛానెల్‌కి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో దయాబెటిస్ రోగులు పచ్చళ్లు తినొచ్చా, తింటే ఏమవుతుంది? రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయా అన్న విషయాలపై క్లారిటీ ఇచ్చారు. షుగర్ రోగులు ఊరగాయలు తినాలనుకుంటే ఎలా తినాలో కూడా ఆయన చెప్పారు. ఆహారం రుచిగా అనిపించకపోతే.. మనలో చాలా మంది ఊరగాయను వేసుకుని తింటుంటాం. ఇది ఆహారం రుచిని పెంచుతుంది. ఊరగాయ అంటేనే చాలా మంది నోళ్లల్లో నీళ్లు ఊరతాయి. మామిడి, ఉసిరి, టమాటా, అల్లం, పండు మిర్చి, కాకర కాయ ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో పచ్చళ్లు మన ఇళ్లల్లో తయారు చేసుకుంటారు.


ఊరగాయల్లో పేగులకు మేలు చేసే మంచి బ్యాక్టీరియా ఉంటుందని డాక్టర్ చెబుతున్నారు. అంతేకాకుండా కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. అయితే, దయాబెటిస్ రోగుసు ఊరగాయలు తింటే రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయని నమ్ముతారు. ఇందులో నిజమెంత? ఊరగాయలు మంచి పులియబెట్టిన ఆహారం అని డాక్టర్ అంటున్నారు. కానీ వాటిలో చాలా ఉప్పు అంటే సోడియం, నూనె ఉంటాయి. సాధారణంగా ఊరగాయలు తినేటప్పుడు.. ఇతర ఆహార పదార్థాల్లో ఉప్పు తినడం ఆపరు. దీంతో.. ఊరగాయతో పాటు ఇతర ఆహారాలు తినడం వల్ల ఎక్కువ ఉప్పును తీసుకుంటాం. పాత రోజుల్లో అన్నం లేదా చపాతీలో ఊరగాయ తినేవాళ్లు. అయితే, ఈ రోజుల్లో చిప్స్ , పాపడ్, కూరలు, వేయించిన ఆహారాలతో పాటు ఊరగాయలు తీసుకుంటున్నారు. దీంతో, గతంలో కంటే ఎక్కువగా ఉప్పును తీసుకుంటున్నారు. దీంతో శరీరంలో ఉప్పు శాతం చాలా ఎక్కువైపోతుంది. ఎక్కువ ఉప్పు తినడం వల్ల అధిక రక్తపోటు వస్తుంది. కానీ, చాలా మంది దీని లైట్ తీసుకుంటారు.



## ఈ ఆయుర్వేద నీరు తాగండి డైజెషన్ ప్రాబ్లమ్స్ అన్నీ సాల్వ్

తిన్న ఆహారం జీర్ణమవ్వకపోవడం, అజీర్ణంగా అనిపించడం, కడుపునొప్పి, మలబద్ధకం ఇతర సమస్యలన్నీ నేడు కామన్ అయిపోయాయి. వీటిని దూరం చేసుకోవడానికి మెడిసిన్ వాడుతుంటారు. అలా కాకుండా కొన్ని ఇంటి చిట్కాలు, ఆయుర్వేద చిట్కాలు పనిచేస్తాయి. అలాంటి ఓ చిట్కా గురించి షేర్ చేసుకుంటున్నారు లైఫ్‌స్టైల్ కోచ్ అను త్రిపాఠి. ఇంట్లోని పదార్థాలతోనే తయారు చేసే ఓ ఆయుర్వేద వాటర్ జీర్ణ సమస్య కుండా, దీనిని లైన ప్రతీ ఒక్క సమస్యని దూరం చేస్తాయి. మరి అలాంటి ఆయుర్వేద డ్రింక్‌ని ఎలా తయారుచేయాలో తెలుసుకోండి. కావాల్సిన పదార్థాలు: 2 రెమ్మల కుంకుమపువ్వు/ నల్లమిరియాలు ఒకటి చొప్పున/ గ్లాసు గోరువెచ్చని నీరు ఏం చేయాలి. గోరువెచ్చని నీటిలో కుంకుమపువ్వు, ఓ నల్ల మిరియాల్ని నలగ్గొట్టి గోరువెచ్చని నీటిలో వేసి రాత్రంతా అలానే ఉంచండి. ఈ నీటిని ఉదయాన్నే పరగడపున తీసుకోవాలి. టీ, బ్రేక్‌ఫాస్ట్ కంటే ముందుగా తీసుకోవాలి. ఇది హెర్బల్ డ్రింక్‌లా తీసుకోవచ్చు. దీని వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్టస్ ఉండవు. అయితే, కుంకుమపువ్వు, నల్ల మిరియాలు రెండు కూడా వేడిని పెంచే గుణాలని కలిగి ఉంటుంది. కాబట్టి, మోతాదులోనే తీసుకోవాలి. ఈ కాంబినేషన్ డ్రింక్ చాలా సమస్యల్ని దూరం చేస్తుంది. *, హార్మోనల్ సమస్యలు తగ్గుతాయి.అలానే అగ్నిని ప్రేరేపిస్తుంది. దీంతో బ్లోటింగ్ వంటి సమస్యలు తగ్గుతుంది.మెటబాలిజం పెరుగుతుంది.స్కిన్‌కి ఎలా హెల్ప్ చేస్తుంది.ఈ డ్రింక్ తాగడం వల్ల బ్లడ్ సర్క్యులేషన్ పెరుగుతుంది. ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది.కుంకుమపువ్వులోని యాంటీ ఆక్సిడెంట్స్ కారణంగా పిగ్మెంటేషన్, యాక్నే వంటి సమస్యల్ని దూరం చేస్తుంది.ఎలాంటి క్రీమ్స్, లోషన్స్ లేకుండా స్కిన్ నేచురల్‌గానే గ్లోగా మారాలంటే ఈ డ్రింక్ బాగా హెల్ప్ చేస్తుంది. నల్ల మిరియాల్లోని గుణాలు బాడీకి కుంకుమపువ్వు అబ్జార్బ్ అయ్యేలా చేస్తుంది. అతేకా తీసుకోవడం వల్ల మూడ్ మారుతుంది. మానసిక సమస్యలు చాలా వరకూ దూరమవుతాయి. డిప్రెషన్, యాంగ్జైటీ వంటి సమస్యలు చాలా వరకూ తగ్గుతాయి. కాఫీ, టీలు తాగే బదులు ఇలాంటి నీరు తాగడం చాలా మంచిది.





# సినిమా



## నేను మోసగత్తెని కాదు..



ఒకప్పటి హీరోయిన్ సోనాలి బింద్రే అందరికీ సుపరిచితమే. టాలీవుడ్ స్టార్ హీరోలు మెగాస్టార్ చిరంజీవి, నాగార్జున, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో నటించి మెప్పించిన ఈ అందాల తార..ఇండ స్ట్రీకి దూరం అయింది. 2018లో క్యాన్సర్ రావడంతో చికిత్స తీసు కునేందుకు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. చివరగా.. బాలీవుడ్ చిత్రంలో కనిపించింది. ఇక అప్పటినుంచి క్యాన్సర్‌కు చికిత్స తీసుకుం టున్న ఆమె సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ పలు విషయాలను అభిమానులతో పంచు కుంటుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనాలి క్యాన్సర్‌కు ప్రకృతి వైద్యం ఉపయోగపడుతుందని చెప్పి ట్రోల్స్‌కు గురవుతోంది. ఈ కామెంట్లను కొందరు వైద్యులు తప్పుపడుతున్నారు. అవి కాస్త వివాదానికి దారితీశాయి. తాజాగా, ఈ విషయంపై సోనాలి ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ ఓ పోస్ట్ ద్వారా వివరణ ఇచ్చింది. ఓనేను ఎప్పుడూ డాక్టర్‌ని అని చెప్పలేదు. అలాగే మోసగత్తెని కూడా కాదు.. కానీ క్యాన్సర్ వస్తే నరకం అను భవించాను. దాని వల్ల కలిగే భయం, నొప్పి బాధ అన్నీ తెలుసు కాబట్టి మీ అందరికీ చెప్పాను. క్యాన్సర్లు అన్నింటికి ఒకే లాంటి లక్షణాలు కనిపించవు. చికిత్స కూడా వేరుగానే ఉంటుంది. నా అనుభవాలను పంచుకుంటూ నేను తీసుకున్న వైద్యం గురించి చెబితే ట్రోల్ చేస్తున్నారు. నా వాటిని అంగీకరించమని పాటించమని మీకు చెప్పలేదు. ప్రతి వ్యక్తి తమకు సరైన సురక్షి తమైన విధానాలనే పంచుకోవాలని కోరుకుం టున్నా. నేను నా ప్రయాణాన్ని నిజాయితీగా మీతో చెప్పాను కానీ మిమ్మల్ని తప్పుదోవ పట్టించే ఉద్దేశం నాకు లేదు. నా వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకో కండి. నా బాధను చెప్పాను కానీ మీరు కూడా ప్రకృతి వైద్యం తీసుకోమని అనలేదు'' అని రాసుకొచ్చింది. దీంతో ఈ వివాదా నికి కాస్త చెక్ పడినట్టు అయింది.

## నేను తప్పు చేయలేదు



యంగ్ బ్యూటీ కీర్తి సురేష్ 'మహానటి'సినిమాతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులను మంత్ర ముగ్ధులను చేసింది. అంతేకాకుండా నేషనల్ అవార్డు కూడా దక్కించుకున్న ఆమె తన నటనతో ఎంతో మంది ప్రశంసలు పొందింది. ఈ సినిమాతో కెరీర్‌లో ఎక్కడికో వెళ్తాను అనుకున్న కీర్తి సురేష్ ఊహించని అనుభవం ఎదురైంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి ఈ విషయాలు పంచుకుంది. ఓమహానటి తర్వాత ఇండస్ట్రీలో నా మీద అంచనాలు చాలా పెరిగిపో యాయి. దీంతో నాకు అవకాశాలు వస్తాయని అనుకున్నాను. కానీ ఒక ప్రత్యేక మైన పాత్రలోనూ నన్ను ఊహించడం ప్రారంభించారు. అందుకే కమర్షియల్ సినిమాల్లో తీసుకోలేదు. మహానటి తరహా పాత్రలో పరిమితం చేసి చూడటం మొదలెట్టారు. 'మహా నటి' విడుదల తర్వాత దాదాపు 6 నెలల పాటు నాకు అవకా శాలు రాలేదు. ఎవరైె కథ చెప్పలేదు. అయినా నేను నిరాశ చెందలేదు. ఎందుకంటే నేను తప్పు చేయలేదు కాబట్టి అవకా శాలు రాకపోయినా బాధపడలేదు. సానుకూలంగా తీసుకుని ఆ గ్యాప్‌ను మేకోవర్ కోసం ఉపయోగించాను. అవకాశాలు రాలేదని ఎక్కడ వెనుకడుగు వేయకుండా ప్రయత్నించి స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకుని నా రేంజ్‌ను పెంచుకున్నా'' అని చెప్పుకొచ్చింది. కాగా.. ప్రస్తుతం కీర్తి సురేష్ రివాల్వర్ రీటా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ లేడీ ఓరియెంటెడ్ చిత్రం నవంబర్ 28న థియేటర్స్‌లోకి రానుంది.

## ప్రేక్షకులకు మనసైతే కనక వర్షమే

రాజు వెడ్స్ రాంబాయిలో ఒక పాటుంది. నీ మీద నాకు మనసాయెనే అంటూ హీరోయిన్ ని ఉద్దేశించి హీరో పాడతాడు. ఇది ఇప్పుడీ సినిమా ఫలితా నికి కూడా సరిగ్గా అన్వ యించుకోవచ్చు. పెద్దగా అంచనాలు లేకుండా తక్కువ హైప్ తో రిలీజైన ఈ మూవీ కేవలం మూడు రోజులకే ఏడు కోట్ల గ్రాస్ దాటేయడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. మొదటి రోజు కన్నా శని ఆదివారాల కలెక్షన్లు ఎక్కువగా ఉండటం ఊహించని పరిణామం. తొమ్మిదికి పైగా సినిమాలతో పోటీ ఉన్నప్పటికీ రాంబాయి రాజుల ప్రేమకథ ఇంతగా ఆడియన్స్ కి కనెక్ట్ కావడం చూస్తే ప్రేక్షకులకు మనసైతే కనకవర్షం ఖాయమే అని అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా నైజామ్ లో రాజు వెడ్స్ రాంబాయి దూకుడు మాములుగా లేదు. హైదరా బాద్ ఒకటే కాదు కరీంనగర్, ఆదిలాబాద్ లాంటి చోట్ల కూడా వసూళ్లు పెద్ద ఎత్తున ఉన్నాయని ట్రేడ్ రిపోర్ట్స్. ఆంధ్రప్రదేశ్ లో ఇంత స్పీడ్ లేనప్పటికీ మెయిన్ సెంటర్లలో చెప్పుకోదగ్గ నెంబర్లు నమోదవుతున్నాయి. గతంలో బలగంకు ఏపీలో ఎదురైన నేటివిటీ సమస్య ఇప్పుడీ రాంబాయికు కూడా వచ్చినట్టు కనిపిస్తోంది. బ్రేక్ ఈవెన్ రెండో రోజే దాటేయడంతో నిర్మాతలు లాభాల్లోకి వెళ్లిపోయారు. రేపు విజయ్ దేవరకొండ గెస్టుగా సక్సెస్ మీట్ చేసే ప్లాన్ లో ఉన్నారు. లిటిల్ హార్ట్స్ కి ఇదే స్ట్రాటజీ వాడిన సంగతి ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. ట్రాజెడీ క్లైమాక్స్, హెవీ ఎమోషన్స్ ఉన్నప్పటికి రాజు వెడ్స్ రాంబాయి ఇంత స్పందన దక్కించుకోవడం విశేషమే.



సినిమా హీరోగా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న తమిళ స్టార్ అజిత్ కుమార్, రియల్ లైఫ్‌లో కూడా తన ప్రతిభను నిరూపిస్తున్నారు. నటనతో పాటు ప్రొఫెషనల్ కార్ రేసర్‌గా కొనసాగుతున్న

## హీరో అజిత్‌కు మరో గౌరవం..




అజిత్‌కి అంతర్జాతీయ స్థాయిలో మరో గౌరవం లభించింది. కార్ రేసింగ్ రంగంలో ఆయన చూపిన ప్రతిభ, క్రీడాస్ఫూర్తి, అలాగే భారతదేశ ప్రతిష్టను ప్రపంచ స్థాయి ట్రాక్స్‌లో పెంచినం దుకు 'జెంటిల్మెన్ డ్రైవర్ ఆఫ్ ది ఇయర్ 2025' అవార్డుతో ఫిలిప్ చారియోల్ మోటార్స్పో ర్ట్స్ గ్రూప్ సత్కరించింది. ఇటలీలో నిర్వహించిన ప్రత్యేక వేడుకలో అజిత్ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఒ. మోటార్స్పోర్ట్స్ గ్రూప్ సీఈఓ. స్టెఫాన్ రాటెల్ అవార్డును అందజేశారు. అజిత్ మోటార్‌స్పోర్ట్స్ పట్ల పుట్టుకతో ఉన్న ఆసక్తిని కొనసాగిస్తూ, అనేక అంతర్జాతీయ రేసింగ్ ఈవెంట్లలో పాల్గొన్న విషయం తెలిసిందే. సినిమా షూటింగ్స్‌కి మధ్యలో కూడా ట్రైనింగ్‌కి సమయాన్ని కేటాయిస్తూ, ఆయన తన రేసింగ్‌పై ఉన్న అంకితభావాన్ని నిరూపిస్తున్నారు. ఈ అవార్డు అజిత్ ప్రతిభకు, ఆయన క్రీడాస్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది. అభిమానులు సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువె త్తిస్తున్నారు.

## ఆంధ్రకింగ్ కథకి రియల్ లైఫ్ స్ఫూర్తి?

గురువారం విడుదల కాబోతున్న ఆంధ్రకింగ్ తాలూకా మీద రామ్ తో పాటు బయ్యర్లు, థియేటర్ వర్గాలు అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత రెండు మూడు వారాలుగా సాలిడ్ గా చెప్పుకునే బ్లాక్ బస్టర్ ఏదీ లేకపోవడంతో సరైన హిట్ ఇస్తాడని రామ్ మీద నమ్మకం పెట్టుకు న్నారు. ది గర్ల్ ఫ్రెండ్, రాజు వెడ్స్ రాంబాయి లాంటివి వసూళ్లు తెచ్చినప్పటికీ అన్ని ఏరియాల నుంచి యునానిమస్ గా ఒకే రిపోర్ట్స్ తెచ్చుకోలేదు. కాకపోతే నిర్మాతలకు బ్రేక్ ఈవెన్ దాటించడంతో పాటు లాభాలు వచ్చేలా చేయడంలో సక్సెస్ అయ్యాయి. ఇప్పుడు ఆంధ్రకింగ్ కనక క్లిక్ అయితే ఏపీ తెలంగాణ సంబంధం లేకుండా హాళ్లు ఫుల్ అవుతాయి. ఇక అసలు విషయానికి వస్తే ఆంధ్రకింగ్ తాలూకా ఒక నిజ జీవిత సంఘటన ఆధారంగా దర్శకుడు మహేష్ బాబు రాసుకున్నట్టు ఇన్ సైడ్ టాక్. తమిళనాడు స్టార్ హీరోకు ఒక అభిమాని గొప్ప సహాయం చేసిన సంఘటనను దృష్టిలో ఉంచుకుని స్టోరీ అల్లుకున్నట్టు వినికిడి. ఆ హీరో ఎవరు, ఆ ఇన్సి డెంట్ ఏంటనే వివరాలు ఇప్పుడు చెప్పడం భావ్యం కాదు కానీ ఈ థ్రెడ్ ఏదైతే ఉందో ఇది అందరి అభిమానులకు కనెక్ట్ కావడం ఖాయమంటున్నారు. సినిమా విజయంలో ఇదే కీలకం కానుందట. రామ్ – ఉపేంద్ర మధ్య జరిగే సన్నివేశాలు ఎక్కడో టచ్ కావడం ఖాయమంటు న్నారు. అందుకే రామ్ లో ఇంత కాన్ఫిడెన్స్ కాబోలు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటించిన ఆంధ్రకింగ్ తాలూకాకు వివేక్ మెర్విన్ ఇచ్చిన పాటలు ఆల్రెడీ వర్కౌట్ అయ్యాయి.



ముఖ్యంగా మెలోడీ సాంగ్స్ గురించి సంగీత ప్రియులు ఎక్కువగా మాట్లాడుకుంటున్నారు. ఆపై వారం అఖండ 2 వస్తున్న నేపథ్యంలో ఆంధ్రకింగ్ తాలూకాకు పాజిటివ్ టాక్ రావడం చాలా అవసరం. తెచ్చుకుంటే కనక రామ్ ఈజీగా ఫ్యామిలీ ఆడియన్స్ ని థియేటర్లకు లాగుతాడు.

టాలీవుడ్ స్టార్ నటి మంచు లక్ష్మి గురించి ప్రత్యే కంగా చెప్పాల్సిన పనిలేదు. మోహన్ బాబు కూతురుగా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన మంచు లక్ష్మి, ఆ తర్వాత తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. సినిమాలు చేయడమే కాకుండా నిత్యం సోషల్ మీడియా లో ఏదో ఒక అంశంపై హాట్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. అయితే లేటెస్ట్ గా పిల్లలను కనడంపై మంచు లక్ష్మి బాంబు పేల్చారు. పిల్లలను కనాలని అనుకుంటే కనేయండి, కానీ ఎవరో బలవంతం చేశారని అస్సలు కనకూడదని సూచనలు చేసింది. పిల్లల విషయంలో పక్క వాళ్ళ మాటలు అస్సలు వినకూడదని తెలిపింది. ఓపిక, ఆర్థికంగా బలంగా లేకపోతే పిల్లలను అస్సలు

## పిల్లలను కనొద్దు, తిప్పలు పడొద్దు..



కనకూడదని పేర్కొన్నారు కొద్దీ, ఒక్కరి దని వివరిం కష్టపడితేనే ఉంటార పిల్లలను ఐపాడ్స్ తో కాలంలో చాలా రు ఆమె మంచు లక్ష్మి. పిల్లలు పెరిగే ఆదాయం అస్సలు సరిపో చారు. భార్యా భర్తలిద్దరూ పిల్లలు సంతోషంగా న్నారు. ఈ కాలం చూస్తే భయమేస్తోందని, పిల్లలు పెరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ పిల్లలను పెంచడం కష్టమేనని తేల్చి చెప్పా మంచు లక్ష్మి. దీంతో చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారా యి.

## రాజుగారు సౌండ్ చేయడం లేదెందుకు?

ఎంత పోటీ ఉన్నా సరే సంక్రాంతికి వచ్చే తీరతాం అని శపథం చేసిన సినిమాల్లో అనగనగా ఒక రాజు ఉంది. నవీన్ పోలిశెట్టి హీరోగా మారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఎంటర్ టైనర్ జనవరి 14 డేట్ ఎప్పుడో వేసుకుంది. దానికి తగ్గట్టే పండగలకు పబ్బాలకు నవీన్ వీడియో కంటెంట్ రూపంలో ఏదో ఒక హడావిడి చేస్తూనే వచ్చాడు. అవి రీచ్ అయ్యాయి కూడా.

కానీ ఉన్నట్టుండి దీపావళి తర్వాత హఠాత్తుగా సైలెంట్ అయిపోవడం పలు అనుమానాలు రేకెత్తిస్తోంది. ఎందుకంటే అనగనగా ఒక రాజు నుంచి ఇప్పటిదాకా ఒక్క లిరికల్ సాంగ్ రిలీజ్ కాలేదు. మిక్కీ జె మేయర్ పాటలైతే ఇచ్చాడు కానీ ఎందుకో ఆలస్యం చేస్తున్నారు. ఇన్ సైడ్ టాక్ అయితే మరోలా ఉంది. షూటింగ్ ఇంకో ముప్పై రోజుల దాకా ఉంద ట. ఇది నిజమైతే వర్క్ చాలా టైట్ అయిపో తుంది. లేనిపోని ఒత్తిడితో సతమతమవ్వాల్సి ఉంటుంది. కానీ నిర్మాత నాగవంశీ ఈ మధ్య అందుబాటులోకి రావడం లేదు. విజయ్ జన నాయకుడు హక్కులు కొంటారని వార్తలు వస్తు న్న నేపథ్యంలో ఏదైనా అడుగుదామంటే దొరికే ఛాన్స్ లేదు. మాస్ జాతర రిజల్ట్ తర్వాత బొత్తిగా దర్శనం లేదు. అఖండ 2 ప్రాధాన్య

రతో ఇంటర్వ్యూ చేయడం ద్వారా వీడియోలో కని పించారు కానీ డైరెక్ట్ కాంటాక్ట్ నో. సో రాజుగారు గురించి క్లారిటీ రావాలంటే ఇంకొద్ది రోజులు ఆగాల్సి వచ్చేలా ఉంది. అనుమానం లేకుండా రాజా సాబ్ జనవరి 9 రావడం ఫిక్స్ అయిపోయింది. మన శంకరవరప్రసాద్ గారుని ఎట్టి పరిస్థి

తుల్లో అనిల్ రావి పూడి పండగకు దించడం ఖాయం. భర్త మహాశయులకు విజ్ఞప్తి సైతం కాంపిటీషన్‌కు సై అంటోంది. డబ్బింగ్ బొమ్మలు జన నాయకుడు, పరాశ క్తికి సంబంధించిన తెలుగు బయ్యర్లు త్వరలో ఫైనల్ కాబోతున్నారు.



## వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, జాతీయ రహదారులు, క్రిష్ సిటీ, శ్రీసిటీ, భూసేకరణ మరియు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

➤ జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి, నవంబర్ 25, (వుదయంప్రతినిధి):వైజాగ్ – చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, జాతీయ రహదారులు, క్రిష్ సిటీ, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి అంశాలపై పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, క్రిష్ సిటీ, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో, తిరుపతి, శ్రీ కాళహస్తి, సూళ్ళూరుపేట, ఆర్డిఓలు రాంమోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, ఏపిఐఐసి డిసిసిఈ, నాగబూషణం, క్రిస్ సిటీ పి డి ఆంజనేయులు, ఏపిఐఐసి నెల్లూరు జడ్ఎం ఎల్. శివకుమార్, జాతీయ రహదారుల పిడిలు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, జాతీయ రహదారులు, క్రిష్ సిటీ కి సంబంధించి భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి శ్రీ సిటీ లోని పేస్ –1, పేస్ –2 సంబంధించి అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ లను ఆదేశించారు. అలాగే అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, నేషనల్ హై వే ప్యాకేజ్ 2,3,4 ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, కృష్ణపట్నం పవర్ కార్పోరేషన్ అధికారి హర్షవర్ధన్ రెడ్డి, క్రిస్ సిటీ అధికారి చెన్నకేశవులు, భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు జన్మదిన వేడుకలు



నాయుడుపేట, నవంబర్ 25, వుదయంప్రతినిధి): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు మరియు తిరపతి జిల్లా ఉపాధ్యక్షులు చిట్టేటి మనోజ్ కుమార్ జన్మదిన వేడుకలను మంగళవారం తిరుపతి జిల్లా నాయుడుపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యుల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ రెవెన్యూ అధికారిగా చిట్టేటి మనోజ్ కుమార్ ప్రజల సమస్యల పరిష్కరించడంలో చొరవ చూపుచొరవ చూపిస్తుండడం సంతోషకరమని అన్నారు. రాష్ట్రంలో గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యల పరిష్కారం కొరకు చిట్టేటి మనోజ్ కుమార్ కీలక పోరాటం చేయడం శుభ సూచికమని అన్నారు. ఇటు ప్రజల సమస్యల పరిష్కరించడంలోనూ అటు సహ ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేయడంలోనూ చిట్టేటి మనోజ్ కుమార్ వ్యవహరిస్తున్న తీరు సంతోషకరమని అన్నారు. అలాంటి అధికారి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని శు భ సూచికమన్నారు. నిరంతరం వివిధ సమస్యలను పరిష్కరిస్తూ వాటి సాధనకై పోరాటం చేస్తున్న చిట్టేటి మనోజ్ కుమార్ భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మన ప్రాంతం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి హరిబాబు, ఉపాధ్యక్షులు కేఉ పాధ్యక్షులు కెసి శేఖర్ లు మనోజ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మాముడూరు లో స్మశాన స్థలం ఆక్రమణకు గురైందని

♦ చేజర్ల ఎమ్మార్వో ఆఫీస్ ముందు బహుజన సమాజ్ పార్టీ గిరిజనులు ధర్నా



ఆత్మకూరు రూరల్ చేజర్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిది):, చేజర్ల మండలం మాముడూరు గ్రామ గిరిజనుల స్మశాన వాటిక సంబంధించి బహుజన సమాజ్ పార్టీ 15 రోజుల క్రితం ఆర్డీవో గారిని కలవడం జరిగినది ఆర్డీవో ఆదేశించిన చేజర్ల మండల ఎమ్మార్వో స్పందించడం లేదు కనుక ఈరోజు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మాముడూరు గ్రామ గిరిజనులు బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు చేజర్ల మండల రెవెన్యూ ఆఫీసు ముందు నిరసన తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు టి కృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది ఈ సందర్భంగా టి కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు కావస్తున్నా ఈనాటికి దళిత గిరిజనుల పరిస్థితి మరణిస్తే పూడ్చి పెట్టుకొని స్థలం లేని పరిస్థితిలో ఉన్నారు అని అగ్రవర్ణ పార్టీలన్నీ బహుజనులను ఓటుకు మాత్రమే ఉపయోగించుకుంటున్నాయి వారి యోగక్షేమాలు విస్మరిస్తున్నాయి దళిత గిరిజనులు బ్రతికున్నప్పుడు వారికి ఎలాగో సరైన వసతులు లేకుండా జీవిస్తున్నారు. కనీసం చనిపోయినప్పుడు పూడ్చి పెట్టుకొని స్థలం కూడా లేకుండా ఈ భారతదేశంలో జీవిస్తున్నారు స్మశానం కోసం పోరాటాలు చేయాల్సిన పరిస్థితిలో బహుజనులు జీవిస్తున్నారు అని మాట్లాడారు. ఇకనైనా బహుజనులు కళ్ళు తెరిచి బహుజన సమాజ్ పార్టీని ఆదరించవలసినదిగా కోరారు బహుజనులు అధికారం కైవసం చేసుకుంటేనే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు.

## గొల్లపల్లిలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ప్రారంభం



ఆత్మకూర్ రూరల్ చేజర్ల నవంబర్ 25 వుదయం ప్రతినిధి చేజర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం స్పెషల్ క్యాంప్ కార్యక్రమాన్ని చేజర్ల మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం గొల్లపల్లి గ్రామంలో వారం రోజులు 25వ తేదీ నుండి డిసెంబర్ ఒకటవ తేదీ వరకు జరుగుతుందని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కామర్స్ లెక్చరర్ ప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్. లక్ష్మీ జ్ఞానేశ్వరి. విద్యార్థులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం విద్యార్థుల్లో సేవ దృక్పథం పెంపొందించడమే ప్రధాన లక్ష్మణ్ ఇలాంటి కార్యక్రమాలు ద్వారా విద్యార్థి దశ నుంచే విద్యార్థుల్లో విద్యార్థుల్లో శ్రమ సేవ గుణాలు కష్టపడే తత్వం అలవాడతాయని దీని ద్వారా ప్రజాసేవ దేశభక్తి మొదల గుణాలు అభివృద్ధి చెందతాయని తెలిపారు అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యకలాపాల ద్వారా విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన భావి భారత పౌరులుగా ఎదుగుతారని తెలియజేశారు అనంతరం విద్యార్థుల చేత ఎన్ఎస్ఎస్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఉడత హాజరత్తయ్య . అంగనవాడి కార్యకర్త పి పద్మ. కళాశాల అధ్యాపకులు . విద్యార్థి విద్యార్థులు. స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జెండర్ సమానత్వం పై అవగాహన కార్యక్రమం



జమ్మలమడుగు, నవంబర్ 25, (వుదయం ప్రతినిధి): జెండర్ సమానత్వం అంటే స్త్రీలు, పురుషులు మరియు అందరి వ్యక్తులు సమాన గౌరవం, హక్కులు, అవకాశాలను కలిగి ఉండటం అని వెలుగు శాఖ మైలవరం మండలం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం మైలవరం మండలం లోని వెలుగు కార్యాలయంలో మైలవరం మండలం మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెండర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించేందుకు నవంబర్ 25వ తేదీ నుండి డిసెంబర్ 23 వరకు కార్యక్రమం చేపట్టామన్నార.ఈ సమానత్వాన్ని సాధించడానికి అడ్డంకులుగా మారే లింగ వివక్ష మరియు అసమానతలను గుర్తించడం మరియు పరిష్కరించడ ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు.ఈ అవగాహన విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వాతంత్ర్యం మరియు సమాజంలో అన్ని రంగాలలో సమాన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి సహాయపడుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మైలవరం మండలం మహిళా సమైక్య సభ్యులు, వెలుగు సీసీలు రెహనా,బాల కంబయ్య, అయ్యన్న మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతును రాజుగా చేయటమే ప్రభుత్వం లక్ష్యం

➤ దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి



అవనిగడ్డ నవంబర్25 (వుదయం ప్రతినిధి): కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు పేర్కొ న్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమాన్ని మంగళవారం అవనిగడ్డ మండలం అశ్వరావుపాలెం గ్రామంలో ప్రారంభించారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను రైతులకు వివరించారు. అనంతరం ప్రచార కరపత్రాలను అన్నదాతలకు అందించారు. ఈ కార్యక్రమంలో దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ ఏఓ శుభ హారిక,అశ్వారావుపాలెం నీటి సంఘాల అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు,గ్రామ మాజీ సర్పంచ్ కొండవీటి మధు పార్టీ నేతలు దాసినేని సాంబయ్య,రేపల్లె నాగబాబు,కొండవీటి రవి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పురపాలక సంఘం మేనేజర్ జన్మదిన వేడుకలు



నాయుడుపేట, నవంబర్ 25, వుదయం ప్రతినిధి): తిరుపతి జిల్లా నాయుడుపేట పురపాలక సంఘం మేనేజర్ ఎం ఉరుకుందమ్మ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సచివాలయాల సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది కేకును కట్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. నాయుడుపేట పురపాలక సంఘంలో ప్రజా సమస్యల పట్ల స్పందించే మేనేజర్ ఉరుకుందమ్మ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. సిబ్బందిని సమన్వయపరుస్తూ పురపాలక సంఘంలోని సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తున్న ఉరుకుందమ్మ భవిష్యత్తులో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని సిబ్బంది ఆకాంక్షించారు.

## ప్రొద్దుటూరు కోర్టులో అర్ధరాత్రి కొనసాగిన వాదనలు

**ప్రొద్దుటూరు బంగారు వ్యాపారుల కేసులో పోలీసులకు చుక్కెదురు**



ప్రొద్దుటూరు, నవంబర్ 25, (వుదయం ప్రతినిధి): కడప జిల్లా ప్రొద్దుటూరు బంగారు వ్యాపారుల కేసులో పోలీసులకు చుక్కెదురు. బంగారం కొనుగోలు చేసి, తిరిగి చెల్లించకుండా హైద్రాబాద్ వ్యాపారిని అక్రమంగా కిడ్నాప్ చేసి, దాడి చేసిన కేసులో అరెస్టు చేసిన పోలీసులు. తమను అక్రమంగా నిర్బంధించి, కొట్టారని రిమాండ్ సందర్భంలో జడ్జి కి నిందితుల ఫిర్యాదు. గాయాలైన వెంకటస్వామికి ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు. మెడికల్ రిపోర్టు ఆధారంగా సాగిన విచారణ. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు సాహిదా సుల్తానా తప్పుడు రిపోర్టు ఇచ్చారంటూ ఆగ్రహం. పోలీస్ వ్యవహార శైలిపై మెజిస్ట్రేట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021లో ఘటన జరిగితే ఇప్పుడు ఎందుకు చర్యలు ఎందుకు తీసుకున్నారని పోలీసులను ప్రశ్నించిన జడ్జి మంగళవారం అర్థ రాత్రి 1.30 వరకు విచారణ చేసి, తీర్పు వెల్లడి. తనకంటి శ్రీనివాసులు , ఆయన తమ్ముడు తనకంటి వెంకటస్వామికి 20 వేల సొంత పూచీకత్తు పై బైలు మంజూరు కేసు నమోదులో పోలీసుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన కోర్టు. శ్రీనివాసులు, వెంకటస్వామికి ఏ చిన్న హాని జరిగిన పోలీసులదే బాధ్యత అని హెచ్చరించిన కోర్టు.

## ఆరోహి జన్మదినం సందర్భంగా నిత్య వసరాల సరుకులు పంపిణీ



ప్రొద్దుటూరు, నవంబర్ 25, (వుదయం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఆరోహి జన్మదిన సందర్భంగా మంగళవారం 30 మంది దివ్యాంగులకు వృద్ధులకు కుటుంబాలకు నిత్యావసరాల సరుకులు స్థానిక మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్లో పంపిణీ చేశారు. ఆరోహి జన్మదిన సందర్భంగా వారి అమ్మ లక్ష్మీ పావని, కుటుంబ సభ్యులు సహకారంతో దివ్యాంగులకు వృద్ధులకు నిత్య వసరాల సరుకులు అందించారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిసా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడుషాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ఆరోహి పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగులకు వృద్ధులకు మధ్యలో జరుపుకోవడం చాలా ఆనందగరం ఉందని జి లక్ష్మీ పావని మంచి మనసుతో ఆలోచించి నిత్యావసరా సరుకులను దివ్యాంగులకు అందించడం జరిగిందని, ఇటువంటి కార్యక్రమం ప్రతి ఒక్కరూ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రుడు వెంకటసుబ్బయ్య హనుమంత ఆసిఫ్ సావిత్రి కృష్ణవేణి అంజలి నారాయణ హనుమంతు అల్తాఫ్ దివ్యాంగులు పాల్గొన్నారు.

## రోహిత్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ నల్లకదిరిగాళ్ల శాంతయ్య



కడప, నవంబర్ 25, (వుదయం ప్రతినిధి): కడప డివిజన్ అశోక్ నగర్ నివాసి వాటర్ గండి పెన్నా నదిలో గెంటం రోహిత్ కుమార్, ఇంటర్ ఫస్టియర్ చనిపోవడం బాధాకరం రోహిత్ పార్టీ దేహానికి పూలమాలవేసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య కుమారుడు ఎన్ సాగర్ పూలమాలవేసి నివాళులర్పించారు వారి తల్లికి తండ్రికి మరియు బంధుమిత్రులకు మనోధైర్యం కనిపించాలని ఆ దేవుని ప్రార్థించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్ఎస్ఎల్ కన్వీనర్ ఇన్ శాంతయ్య మాట్లాడుతూ, నిత్యం వాటర్ గండి పెన్నా నదిలో చావు కబుర్లు రావడం అత్యంత విషాదకరం దీనిపై సమగ్ర చర్చ జరిగి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ఇసుక అక్రమ తవ్వకాలతో ఏర్పడిన భారీ లోతైన గుంతల వలన, సరైన పోలీస్ పరిహార గోడ లేకపోవడం వలన, వినోదం కొరకు ఎటువంటి ఏర్పాట్లు లేకపోవడం వలన తగు కారణాలతో ఇలాంటి ప్రమాదాలు సంభవించడం దురదృష్టకరం, జిల్లా అధికార యంత్రం దీనిపై దృష్టి సారించాలని కోరుకుంటున్నాము, భవిష్యత్తులో ఇటువంటి నివారకరక సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి అని కదిరిగల శాంతయ్య డిమాండ్ చేశారు.

## పోలవరం జిల్లా ఏర్పాటు పై హర్షం వ్యక్తం



చింతూరు ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): చింతూరు టీడీపీ కార్యాలయం లో అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధిక గిరిజన జనాభా కలిగి కోయ , కొండరెడ్ల తో కూడిన జిల్లాను దానిలో కోయ భాష ఎక్కువగా మాట్లాడే గిరిజనం ఉన్న జిల్లా ఏర్పాటు చేయడం హర్షదాయకమని అన్నారు.

2022 వరదలా సమయం లో అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు వరద బాధితులు పరామర్శించడం కోసం చింతూరు డివిజన్ కూనవరం మండలం విచ్చేసినప్పుడు పోలవరం ప్రాజెక్టు ముంపు గురి అవుతున్న మండలాల ప్రజల బాధను చూసి.. అల్లూరి సీతారామ జిల్లా కేంద్రం పాడేరు సుదీర్ఘంగా దూరంగా ఉండటం పరిపాలన సౌలభ్యం దూరంగా జిల్లా కేంద్రం ఉండటం తో ముంపు గురవుతున్న మండలాలతో పాటు రంపచోడవరం నియోజకవర్గం లో 12 మండలాలతో పోలవరం జిల్లా చేస్తానని హామీ ఇవ్వడం ఆ హామీని నేడు కార్యరూపం దాల్చడం పోలవరం ముంపు మండలలా ప్రజలకు ఇచ్చిన హామీ నేరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి చింతూరు డివిజన్ ప్రజల తరపున కృతజ్ఞతతో కూడిన ధన్యవాదాలు తెలుపుతున్నాం. కూటమి నాయకత్వం జిల్లా ఏర్పాటు సహకారం చేసిన జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ కి, పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే బాలరాజు కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం, పోలవరం జిల్లాకు ఏర్పాటు సహకరించిన నాయకులకు,అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. జిల్లా ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ప్రకటన చేయడం పై వర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్ ఓబిళ్ళ నేని నరసింహారావు, కో క్లస్టర్ పొదిలి రామారావు బిసి సెల్ అధ్యక్షులు ఆకోజు నూకచారి,యూనిట్ ఇంచార్జి లు శీలం తమ్మయ్య, ముత్యాల శ్రీరామ్ మూర్తి, తెలుగు యూత్ అధ్యక్షులు గేడ్డం సురేష్ కుమార్ చౌదరి, సీనియర్ నాయకులు సయ్యద్ ఆసిఫ్, వాసా శ్రీ రామ్ రెడ్డి కట్ట శంకర్ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ నెంబర్ కారం సత్యవతి, తెల్లం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ ఇంటింట ప్రచారం చేసిన ఆత్మకూర్ టిడిపి నాయకులు



ఆత్మకూరు నవంబర్ 25 వుదయం ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ఆదేశాల,మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి సూచనలు,మేరకు 08 వార్డు మరియు 09 వార్డు నందు అన్నదాత సుఖీభవ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన ఆత్మకూరు పట్టణ నాయకులు. ఈ కార్యక్రమంలో ప్రతి రైతును అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రతిగడపకు చేరుకుని రైతులకు కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ మరియు అన్నదాత సుఖీభవ రెండో విడత ప్రయోజనాల గురించి తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులకు వివరించి, రైతులు యొక్క నీటి పారుదల విషయం పై, ఎరువుల వాడకం పై, వ్యవసాయ పరికరాలపై అలాగే రెండో విడత అన్నదత సుఖీభవ రైతులకు బ్యాంక్ అకౌంట్లో నగదు పడిందో లేదో మరియు రైతుల యొక్క యోగ క్షేమాలు తెలుసుకున్నారు.

## మోపిదేవి ఆశ్రమ పాఠశాలలో నిధుల గోల్ మాల్ పై విచారణ



మోపిదేవి నవంబర్25 (వుదయం ప్రతినిధి): మోపిదేవి మత్స్యకారుల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నిధుల దుర్వినియోగం పై మచిలీపట్నం డివైఈవో శేఖర్ సింగ్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు..విడుదలైన 30 లక్షలకు సంబంధించి జరిగిన పనులు, చెక్కులు రాయటం పై లోతైన విచారణ నిర్వహిస్తామన్నారు.. పేరెంట్స్ కమిటీ తీర్మానాలు లేకుండా, వ్యక్తుల పేర్ల మీద చెక్కులు రాయటంపై పలువురు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు విచారణ అధికారులకు ఫిర్యాదు చేశారు. నాడు నేడు నిధులు దుర్వినియోగంపై మచిలీపట్నం డివైఓ శేఖర్ సింగ్ సమగ్ర శిక్ష అభియాన్ ఇంజనీర్ అధికారులు శ్రీనివాసరావు, రాజేష్ లతో కూడిన అధికారులు విచారణ.. అవసరమైన పక్షంలో మరో రెండు రోజులైనా సమగ్రమైన విచారణ నిర్వహిస్తామన్నారు.. ఇంజనీరింగ్ అధికారుల అనుమతులు, పర్యవేక్షణ లేకుండా పనులు చేపట్టడంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు.. నాడు నేడు లో భాగంగా పాఠశాలకు మంజూరైన 50.99 లక్షల నిధులలో ఎంత మేరకు పనులు జరిగాయి అన్నది పూర్తిస్థాయిలో విచారణ నిర్వహిస్తాం అని అధికారులు చెప్పారు.

వుదయం



# త్వరలో రాష్ట్ర పండుగగా జగ్గన్నతోట ప్రభల తీర్థ మహోత్సవం

## రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



రాజోలు ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా నిర్వహించే "జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని" రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం చంద్రబాబునాయుడు సమ్మతించారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం రాజోలు పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి కోనసీమ వాసులు ఈ అంశాన్ని తీసుకువచ్చి వినతి పత్రం అందించగా మంత్రి దుర్గేష్ స్పష్టతనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగగా జరుపుకునే సంక్రాంతిని పురస్కరించుకొని ఏటా లక్షలాది మంది భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగే జగ్గన్న తోట ప్రభల తీర్థ మహోత్సవానికి ప్రత్యేకత ఉందన్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పర్యాటక మంత్రిగా తాను, సృజనాత్మక, సాంస్కృతిక సమితి ఛైర్ పర్సన్ తేజస్విని పొడపాటి వేర్వేరు సందర్భాల్లో 450 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభల ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లామని గుర్తుచేశారు. ఈ క్రమంలో ప్రభల తీర్థాన్ని త్వరలోనే పూర్తిస్థాయిలో రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం వెంటనే సమ్మతించారని స్పష్టం చేశారు. ప్రతి ఏటా కన్నుల పండువగా జరిగే ఈ ఉత్సవానికి రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి భక్తి పారవశ్యంలో మునిగి తేలుతారన్నారు. ఎన్నో తరాల నుండి సంప్రదాయంగా వస్తోన్న ఈ ప్రభల తీర్థం జరిగే సమయంలో పండుగ వాతావరణం నెలకొని అధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందన్నారు. వీటన్నింటితో పాటు కోనసీమ వాసుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఏకాదశ రుద్రులతో పాటు వివిధ రూపాలతో తీసుకువచ్చే జగ్గన్నతోట ప్రభల తీర్థ అద్భుత ఘట్టాన్ని అందరం కలిసి ఘనంగా నిర్వహించుకుందామని, అదే విధంగా ప్రపంచానికి చాటి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

# ఎస్సీ రిజర్వేషన్లు 15 నుంచి 30 పెంచాలని ఎస్సీ ఎస్టి కేసుల్లోని ముద్దాయిలకు 41 సిఆర్పిని రద్దు చేయాలని దండు వీరయ్య మాదిగ డిమాండ్.



కర్నూలు ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయాలు ముందు జరిగే ధర్నా లో భాగంగా మంగళవారం కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బైరాపురం రాజు ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ హాజరయ్యారు ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి దండు వీరయ్య మాదిగ మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 79 సం,రాల కాలంగా రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు 15% మాత్రమే షెడ్యూల్ కులాల జాబితాలోని 59 ఉపకులాల వారికి అమలు జరుగుతున్నది. ఆనాటి నుండి నేటి వరకు ఎస్ సి జనాభా పదింతలు పెరిగిన రిజర్వేషన్లు మాత్రం ఒక్క శాతం కూడా పెరగలేదు. కేంద్ర ప్రభుత్వాలు 10 సం,రాలకు ఒకసారి రిజర్వేషన్లు పెంచుకున్నట్లు దళితులను భ్రమలో పెడుతున్నారు. రాజ్యాంగం ఉన్నంతవరకు రిజర్వేషన్లు ఉండాల్సిందే తప్ప తొలిగిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. భారతదేశంలోని అత్యున్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి కి సుప్రీంకోర్టు దుర్మాసనంలో జరిగిన అవమానం ఆయన ఒక్కరికే కాదు భారతదేశంలో 140 కోట్ల ప్రజలు జరిగిన అవమానంగా ముక్తకంఠంతో సమాజం ఖండిస్తూ న్యాయవాది రాకేష్ కిషోర్ పై ఢిల్లీ పోలీసుల సుమోటో కేసు నమోదు చేయాలని ఆయన అన్నారు. నేరస్తులపైన శిక్షలు విధించకపోతే న్యాయస్థానాల పైన ప్రజలకు ఉన్న నమ్మకం కోల్పోతారని ఏపీ ఎంఆర్పిఎస్ గుర్తుచేస్తుంది. ఆంధ్రప్రదేశ్లో పేదరికంలో ఉన్న దళిత గిరిజనులకు భూసంస్కరణ చట్టంతోనే పేదరికం తొలగిపోతుందని,దళితులకు పంపిణీ చేసిన భూముల సంరక్షణకు 9/77 పి ఓ టీ యాక్ట్ ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. 1977లో ప్రభుత్వం తెచ్చిన భూ సంస్కరణ చట్టం నిబంధనల ప్రకారం ప్రతి రైతుకు 25 ఎకరాలకు మించరాదని,చట్టం చెబుతున్న ధనవంతులు అక్రమంగా 100 నుండి వేల ఎకరాలు కొనుగోలు చేస్తున్నారు. దళిత గిరిజన ప్రజలకు అసైన్డ్, ల్యాండ్ సీలింగ్, జెడ్ హెచ్ డి సి, బోధన బోర్డు, భూములను గత నాలుగు దశాబ్దాల క్రితం ప్రభుత్వం పంపిణీ చేశారు. దళిత గిరిజన చేతులలో పట్టాలు అగ్రవర్ణాల చేతుల్లో భూములు ఉన్నాయి. ప్రభుత్వ భూములపై కోర్టుకు వెళ్లకుండా సర్వాధికారాలు జిల్లా కలెక్టర్ పరిధిలో ఉండే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఆయన అన్నారు. భారతదేశంలో దళిత గిరిజనులపై దాడులు దౌర్జన్యాలు హత్యలు, హత్యాచారాలు కొనసాగుతున్న కాలంలో చుండూరు, కారంచేడు, నీరుకొండ, కదిరి కుప్పం, లాంటి ఘోరమైన సంఘటనలు పెరిగిపోతున్న నేపథ్యంలో దళిత గిరిజనులకు ప్రాణ రక్షణ కల్పించాలని దేశవ్యాప్తంగా దళితులు ఆందోళన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం 11. 9. 1989లో ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని పార్లమెంటులో ఆమోదింపజేసింది. దేశవ్యాప్తంగా దళిత గిరిజనులకు ఈ చట్టం రక్షణగా ఉండేది. కొందరు అగ్రవర్ణాలు దళితుల చట్టాల పైన అసత్య ప్రచారాలు చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లడంతో ఎస్సీ ఎస్ టీ కేసుల్లోని ముద్దాయిలకు న్యాయస్థానాల ముందుకు తీసుకొని పోకుండానే పోలీస్ స్టేషన్లో 41 సిఆర్పి నోటీసులు ఇచ్చే సౌలభ్యం నేరస్తులకు కల్పించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం న్యాయం కోసం రోడ్లమీద ఆందోళన చేసి అధికారులపై ఒత్తిడి చేసిన చోటనే కేసులు నమోదు అవుతున్నాయి ఒకవేళ ముద్దాయిలు అరెస్టు చేసిన 7 సంవత్సరాల లోపు శిక్షలు పడే కేసులలో ఇచ్చే 41 సి ఆర్ పి నోటీసును ఎస్సీ ఎస్టీ కేసుల్లోని ముద్దాయి లకు పోలీస్ స్టేషన్లో బెయిల్ ఇస్తున్నందున దళిత గిరిజనులు తమ ప్రాణాలకు రక్షణ లేదని మనస్థాపన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులకు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఎస్సీ ఎస్టీ కేసుల్లోని ముద్దాయిలకు 41 సిఆర్పి నోటీసు ను రద్దు చేయాలని 1989లో తెచ్చిన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం నిష్పక్షపాతంగా అమలు చేసేందుకు పోలీసు ఉన్నతాధికారులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ డిమాండ్ చేశారు. అనంతరం కర్నూలు జిల్లా డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏపీ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా నాయకులు బైరాపురం రాజు, ఆంజనేయులు, రెడ్డి పోగు రాజశేఖర్, దస్తగిరి, విహార్,ఎస్ రత్నం, ఇసాక్, దాస్ రావు, మహిళా నాయకురాలు సుజాతమ్మ, రాధమ్మ, అయ్యమ్మ, సుంకులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో వినూత్నంగా అవగాహన కల్పిస్తున్న కర్నూలు పోలీసులు.



కర్నూలు ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసులు ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడానికి వినూత్నంగా వలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సంధర్భంగా మంగళవారం కర్నూలు నాల్గవ పట్టణ పిఎస్ పరిధిలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కర్నూలు నాలుగవ పట్టణ సిఐ విక్రమసింహా వినూత్నంగా ఆటో లో మైకు పెట్టించి , ఆటో కు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సైబర్ నేరాల వల్ల మోసపోయిన వారిలో ఎక్కువగా యువత ఉంటున్నారని, ఖచ్చితంగా యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు తెలియజేస్తున్నారు. బ్యాంకు ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటిపి వివరాలు తెలియని వ్యక్తులకు చెప్పకూడదన్నారు. వాట్సప్, ఫేస్బుక్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, వంటి సోషల్ మీడియా లలో ఆన్లైన్ పార్ట్ టైం ఉద్యోగాలు ఇప్పిస్తామని, ఓటిపి ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఫేక్ లోన్ యాప్స్ , డిజిటల్ అరెస్ట్ పలు రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసాలు చేస్తున్నారన్నారు. ఈ విధంగా ఎవరైనా సైబర్ నేరానికి పాల్పడుతున్నట్లు తెలిసినా, సైబర్ నేరం జరిగినా వెంటనే సైబర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్కు ఫిర్యాదు చేయాలన్నారు. అదేవిధంగా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని, ఈ తరహా మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలని కర్నూలు పోలీసులు తెలియజేస్తున్నారు.

# "రాజీ" చిత్రానికి క్లాప్ కొట్టిన మంత్రి కందుల దుర్గేష్

**సినిమా సక్సెస్ అవ్వాలని హీరో మరియు నిర్మాత రాంకీకి, చిత్ర యూనిట్ కు అభినందనలు తెలిపిన మంత్రి దుర్గేష్**
**చిత్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ తదితరులు**
**త్వరలోనే నూతన ఫిల్మ్ పాలసీ తెస్తున్నామని పేర్కొన్న మంత్రి కందుల దుర్గేష్**





రాజోలు ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): కూటమి ప్రభుత్వం త్వరలోనే నూతన ఫిల్మ్ పాలసీ తెస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంగళవారం డా.బి.ఆర్ అంబేద్కర్ జిల్లా రాజోలు పర్యటనకు వచ్చిన మంత్రి కందుల దుర్గేష్ .. సత్య వెంకట ప్రసాద్ గెద్దాడ దర్శకత్వంలో నిర్మాత మరియు హీరో రాంకీ సారథ్యంలో రాంకీ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రొడక్షన్ నంబర్ 1 బ్యానర్ పై తెరకెక్కుతున్న "రాజీ" చిత్రానికి క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా సినిమా సక్సెస్ అవ్వాలని మలికీపురం లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం చిత్ర నిర్మాత రాంకీకి, చిత్ర యూనిట్ కు మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తొలి చిత్రం "గంగపుత్రులు" తో నంది అవార్డు అందుకున్న హీరో మరియు నిర్మాత రాంకీ నటిస్తున్న రాజీ – నో కాంప్రమైజ్ క్యాప్షన్ తో వస్తున్న ఈ చిత్రం ఘన విజయంతో పాటు అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ప్రధాన పాత్రలో రాంకీ నటిస్తున్న ఈ చిత్రం ద్వారా సందీప్ మరో హీరోగా పరిచయం అవుతున్నారని, హీరోయిన్ గా జయశ్రీ బర్మన్ నటిస్తున్నారని వారికి ఈ చిత్రం హిట్ అయి మంచి అవకాశాలను ఇస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్ర దర్శకులు సత్య వెంకట ప్రసాద్ గతంలో మానస, రారా పెనిమిటి వంటి ప్రయోగాత్మక చిత్రాలను అద్భుతంగా తెరకెక్కించారని, ఆయన ఖాతాలో మంచి హిట్ పడాలని కోరుకుంటున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, సినీనటులు రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

# రైతన్నల కళ్లల్లో ఆనందమే మా ప్రభుత్వ లక్ష్యం

## – రైతన్న మీకోసంలో ప్రతి ఇంటికి ఎమ్మెల్యే పర్యటన



కావలి, ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): రైతన్నల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వ లక్ష్యం అని, రైతుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తోందని కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో విస్తారంగా వర్షాలు కురవడంతో అన్నదాతలు పంట సాగు పనులకు ఉత్సాహంగా సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. మంగళవారం కావలి మండలం ఆముదాలదిన్నె గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని ప్రతి రైతు ఇంటిని సందర్శించి, పంచసూత్రాల కరపత్రాలను పంపిణీ చేశారు. రైతు భరోసా పథకం కింద అందిన నగదు సాయం రైతులకు చేరిందా లేదా అని నేరుగా విచారించారు. వ్యవసాయ శాఖ ఏడీ నాగరాజు, ఏవో లలిత సమక్షంలో ముఖ్యమంత్రి రూపొందించిన పంచసూత్రాల కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో కురుస్తున్న సమృద్ధి వర్షాలు రైతుల హృదయాల్లో కొత్త ఆశలు నింపుతున్నాయని అన్నారు. ఇటీవల తుఫాను ధాటికి భారీ వర్షాలు కురిసినప్పటికీ కావలి నియోజకవర్గంలో ఎక్కడా చెరువుల కట్టలు తెగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. "కావలిలో 23.6 సెంటీమీటర్ల అధిక వర్షపాతం నమోదైనా చెరువులకు ఎలాంటి నష్టం జరగలేదు. ఇది ముందస్తు చర్యల విజయఫలం" అని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం, అన్నదాత సుఖీభవ కింద అర్హులైన ప్రతి రైతుకు సంవత్సరానికి రూ. 20,000 మూడువిడతలుగా అందజేస్తున్నామని, ఇప్పటికే రెండు విడతల నగదు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఉచిత పగలు విద్యుత్, రాయితీ విత్తనాలు, ఎరువులు అందించడంలో ప్రభుత్వం ఎటువంటి రాజీ పడడం లేదని స్పష్టంచేశారు. నియోజకవర్గంలో ఎక్కడా యూరియా కొరత లేకుండా పర్యవేక్షణ చేపట్టామని పేర్కొన్నారు.

రైతుల పంటలను భద్రపరిచేందుకు కావలిలో కోల్డ్ స్టోరేజ్ గిడ్డంగి ఏర్పాటు కోసం ఇప్పటికే చర్యలు వేగవంతం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, కార్యదర్శి ఉప్పల వెంకట్రావు, నాయకులు బుర్ల శ్రీధర్ రెడ్డి, పంచాయతీ అధ్యక్షుడు దినేష్ గౌడ్, టిడిపి నాయకుడు ప్రసాద్ గౌడ్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు సంస్థలతో రుణాల మంజూరుకు కృషి

## టిడ్కో గృహాలను త్వరితగతిన కేటాయించేందుకు చర్యలు

## లబ్ధిదారులతో మెప్మా పీడి శ్రీనివాసులు



కర్నూలు ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): టిడ్కో గృహాల లబ్ధిదారులతో ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలతో రుణాలు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నామని మెప్మా పీడి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మెప్మా సిఓలు ,ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. మెప్మా పీడి మాట్లాడుతూ.. టిడ్కో ఇళ్ళుల పనులు త్వరితగతిన పూర్తి అవుతున్నాయని, లబ్ధిదారులకు గృహాల అప్పగింత వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. టిడ్కో నుండి రుణాలు మంజూరు కానీ లబ్ధిదారులకు ఈజీ ఫైనాన్స్, ఐఎఫ్ఎఫ్ఎల్ ద్వారా రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే లబ్ధిదారులు, ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వడ్డీ ఇన్స్యూరెన్స్ తదితర అంశాలను వెల్లడించారు. యస్హెచ్జి సభ్యులు టిడ్కో గృహాల కోసం బుధవారం నుంచి సమావేశం జరుగుతుందని, లబ్ధిదారులు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.

కార్యక్రమంలో టిడ్కో అధికారి డాక్టర్ పెంచలయ్య, సిఎంఎం భాస్కర్ రెడ్డి,సి వో ఎస్ , డిసిఓ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రూ.14.6 కోట్లతో విశ్రామ్ సదన్' త్వరలో నిర్మాణం ప్రారంభానికి సన్నాహాలు



కర్నూలు ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): పవర్ గ్రిడ్ సి ఎస్ ఆర్ నిధులతో ఎన్ బి సి సి ఆధ్వర్యంలో 150 పడకల విశ్రాంతి సదన్ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలో రోగుల అటెండెంట్ల కోసం నిర్మించబోయే 'విశ్రాంతి సదన్' పనులపై ఈ రోజు సమీక్ష సమావేశం నిర్వహించారు రూ. 14.6 కోట్ల వ్యయంతో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సి ఎస్ ఆర్ నిధుల సహకారంతో స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సమీపంలో ఎన్ బి సి సి (నేషనల్ బిల్డింగ్స్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో నిర్మించబడుతున్న ఈ ఆధునిక 'విశ్రాంతి సదన్' మాస్టర్ ప్లాన్ నమూనా, డిజైన్లను పవర్ గ్రిడ్ అధికారులతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. ప్రాజెక్ట్ ప్రధాన విశేషాలు: జి౦3 అంతస్తుల ఆధునిక వసతి భవనం ఆర్కిటెక్ట్ రూపకల్పన మొత్తం 150 పడకల సామర్థ్యం సింగిల్ రూములు, ట్విన్ రూములు, డార్మిటరీలు, మహిళా వసతి గదులు దూర ప్రాంతాల నుండి వచ్చే రోగుల బంధువులకు సురక్షితమైన మరియు పరిశుభ్రమైన వసతి, ప్రతి అంతస్తులో సౌకర్యవంతమైన గదుల విభజన, సదుపాయాలు ఉంటుంది అని అన్నారు. ఈ ప్రాజెక్టు 18 నెలలలో పూర్తవుతుందని అన్నారు. జి జి హెచ్ పరిసరాల్లో వసతి సమస్యను పరిష్కరించే ప్రధాన ప్రాజెక్టుగా ఈ విశ్రాంతి సదన్ నిలుస్తుందని, పవర్ గ్రిడ్ సి ఎస్ ఆర్ చొరవతో కర్నూలుకు మరో ప్రాధాన్యత గల వసతి సేవ అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్, శ్రీనివాస్ మూర్తి, అబ్దుల్ రహీమ్ (డ్యూటీ. జనరల్ మేనేజర్ ఇంజనీరింగ్, నేషనల్ బిల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ బి సి సి) , బిల్డింగ్ ఆర్కిటెక్ట్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కడపలో భారీ మొబైల్ రికవరీ మేళా



కడప ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): కడప జిల్లాలో భారీ మొబైల్ రికవరీ మేళాను పోలీసులు ఏర్పాటు చేశారు. రూ. 1.86 కోట్ల విలువ చేసే 702 మొబైళ్లను సైబర్ క్రైమ్ పోలీసులు రికవరీ చేశారు. వీటిని బాధితులకు ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ స్వయంగా అందజేశారు. ఇప్పటివరకు జిల్లాలో 7 విడతల్లో 5372 మొబైళ్లను రికవరీ చేసినట్లు చెప్పారు. మొబైల్స్ పోగొట్టుకున్న వారు వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.